

వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శుక్రవారం 19, సెప్టెంబర్ 2025 | 16 పేజీలు


# కలెక్టర్‌పై కక్ష

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త : కర్షకుల కన్నీళ్లు తుడిచిన ములుగు జిల్లా కలెక్టర్‌పై కక్ష పెంచుకుని తెలంగాణ రాష్ట్రం దాటించడమే తన జీవిత లక్ష్యం అంటూ అహంకారపు మాటలు మాట్లాడిన బహుళజాతి మొక్కజొన్న విత్తనోత్పత్తి ఆర్గనైజర్, బిఆర్ఎస్ పార్టీ నాయకుడు నరసింహమూర్తికి గురువారం వెంకటాపురం వాజేడు మండలాల్లో గట్టి నిరసన సెగ తగిలింది.



అహం కారపు మాటలు... బిఆర్ఎస్ ఓటమికి బాటలు...

2లో

- నరసింహమూర్తి వ్యాఖ్యలపై అన్నదాతల ఆగ్రహం
- మొక్కజొన్న విత్తనోత్పత్తి సాగులో నష్టపోయిన రైతుల్ని పరామర్శించే తీరిక కెటిఆర్‌కి లేదా...
- కలెక్టర్‌కి పాలాభిషేకం చేసిన మహిళ రైతులు..

## కలెక్టర్‌కు అండగా కదంతొక్కిన అన్నదాతలు

ములుగు జిల్లా కలెక్టర్ దివాకరా టి ఎస్ పై చేసిన వ్యాఖ్యలను రైతులు, ప్రజలు తీవ్రంగా ఖండించారు. ఆదివాసీ నవనిర్మాణ సేన ఆధ్వర్యంలో వాజేడు, వెంకటాపురం రైతులు, ప్రజలు సహకార సంఘాలు కలిసి వెంకటాపురం మండల కేంద్రంలో భారీ ర్యాలీ, రాస్తారోకో నిర్వహించారు. ఆదివాసీ నవనిర్మాణ సేన ఆధ్వర్యంలో జరిగిన రాస్తారోకో తో తీవ్ర ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. వందల కొద్దీ వాహనాలు ట్రాఫిక్ జామ్ ఏర్పడింది.కేటీఆర్ సాక్షిగా కలెక్టర్ ను ఉద్దేశించి మాట్లాడిన మాటల పై పెద్ద రాజకీయ దుమారమే చెలరేగింది.



2లో

## రామప్ప ట్రస్ట్ బోర్డు నోటిఫికేషన్ జారీ

ములుగు, ప్రభాతవార్త

ప్రపంచ ప్రసిద్ధిగాంచి యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయానికి ఎట్టకేలకు ట్రస్టు బోర్డుకు నోటిఫికేషన్ జారీ అయింది. దేవాదాయ శాఖ కమిషనర్ ఈ నోటిఫికేషన్‌ను పత్రికాముఖంగా విడుదల చేశారు.



2లో

## విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి : కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్



# ఔషద గుణాలు కలిగిన వృక్షం దిరిసెన

## దిరిసెన వృక్షంతో అనేక లాభాలు.. పలు రకాల వ్యాదులను దూరం చేసేది దిరిసెన వృక్షం.. ఈ వృక్షం నుండి వచ్చే ఔషదాలపై ఆధారపడ్డ కూలీలు

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త: మనం ప్రతిరోజు అనేక రకాల వృక్షాలను చూస్తు ఉంటాం. ప్రతి చెట్టులో ఏదో ఒక ఔషద గుణం ఉంటుంది. వాటి వల్ల కలిగే ప్రయోజనాలను తెలిసినప్పుడు ఆశ్చర్యపో తుంటాం అందులో ఒకటి దిరిసెన వృక్షం. మన చుట్టుప్రక్కలే రోడ్డుకు ఇరువైపులా ఉండే ఈ చెట్టు పలు రకాల వ్యాదులను నయం చేస్తుంది. ఈ చెట్టు బెరడు నుండి పువ్వు వరకు అనేక వ్యాదుల నివారణకు ఎంతగానో ఉపయోగ పడుతుంది.

2లో

# కలెక్టర్‌పై కక్ష

అహంకారపు మాటలు...బిఆర్ఎస్ ఓటమికి బాటలు...

కలెక్టర్‌కు అండగా కదంతొక్కిన అన్నదాతలు..

నరసింహమూర్తి వ్యాఖ్యల పై అన్నదాతల ఆగ్రహం

మొక్కజొన్న విత్తనోత్పత్తి సాగులో నష్టపోయిన రైతుల్ని పరామర్శించే తీరిక కెటిఆర్‌కి లేదా...

కలెక్టర్ కి పాలాభిషేకం చేసిన మహిళ రైతులు..

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త :** కర్షకుల కన్నీళ్లు తుడిచిన ములుగు జిల్లా కలెక్టర్‌పై కక్ష పెంచుకుని తెలంగాణ రాష్ట్రం దాటించడమే తన జీవిత లక్ష్యం అంటూ అహంకారపు మాటలు మాట్లాడిన బహుళజాతి మొక్కజొన్న విత్తనోత్పత్తి ఆర్గనైజర్,బిఆర్ఎస్ పార్టీ నాయకుడు నరసింహమూర్తికి గురువారం వెంకటాపురం వాజేడు మండలాల్లో గట్టి నిరసన సెగ తగిలింది. ములుగు జిల్లా కలెక్టర్ దివాకరా టి ఎస్ పై చేసిన వ్యాఖ్యలను రైతులు, ప్రజలు తీవ్రంగా ఖండించారు. ఆదివాసీ నవనిర్మాణ సేన ఆధ్వర్యంలో వాజేడు, వెంకటాపురం రైతులు, ప్రజలు సహకార సంఘాలు కలిసి వెంకటాపురం మండల కేంద్రంలో భారీ ర్యాలీ, రాస్తారోకో నిర్వహించారు. ఆదివాసీ నవనిర్మాణ సేన ఆధ్వర్యంలో జరిగిన రాస్తారోకో తో తీవ్ర ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. వందల కొద్దీ వాహనాలు ట్రాఫిక్ జామ్ ఏర్పడింది.కేటీఆర్ సాక్షిగా కలెక్టర్ ను ఉద్దేశించి మాట్లాడిన మాటల పై పెద్ద రాజకీయ దుమారమే చెలరేగింది. ఈ సందర్భంగా ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహ మూర్తి బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కె టి రామారావు పైన ఘాటైనా విమర్శలు చేసారు. వేలమంది ఏజెన్సీ రైతులు మొక్కజొన్న సాగు చేసి నిండా మునిగి దిక్కుతోచని స్థితిలో బల్వన్మరణాలకు పాల్పడితే కెటిఆర్ కు కన్నీళ్లు ఎందుకు రాలేదని నిలదీశారు. ఇద్దరు రైతులు చనిపోయి, ముగ్గురు పక్షవాతానికి గురైతే ప్రతి పక్ష బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ఒక్కసారి కూడా ఆ కుటుంబాలను పరామర్శించ లేదని అన్నారు. తమ పార్టీకి చెందిన నాయకుడు కావడం తోనే రైతుల పక్షాన నిలబడ లేదని విమర్శించారు. ఏజెన్సీ రైతులకు న్యాయం చేసినందుకు కలెక్టర్ ని పింక్ బుక్ లో పెడతారా అని మండిపడ్డారు. అధికారం కోల్పోయి రెండేళ్ళు అయినప్పటికీ తాము ఇంకా అధికారం లోనే ఉన్నామనే భ్రమలో కె టి ఆర్ ఉన్నారని విమర్శించారు. కోట్ల రూపాయలు దోచుకున్న మోసగాడి మాటలకు కె టి ఆర్ శిరస్సు వంచి నమస్కరించడం సిగ్గు చేటన్నారు. పదేళ్లుగా అవినీతికి అలవాటు పడ్డ బిఆర్ ఎస్ పార్టీ నాయకులకు అవినీతి పరుల మీద ఉన్న మమకారం అన్నదాతల పై లేకుండా పోయిందని దుయ్యాబట్టారు. అధికారం లో ఉన్నప్పుడు ఆదివాసీల పైన అణచి వేతలు, హింసాకాండలు కొనసాగించిన బి ఆర్ ఎస్ ప్రభుత్వం అధికారం కోల్పోయినా అదే విధానాన్ని కొనసాగిస్తోందని మండిపడ్డారు. షెడ్యూల్ చట్టాల ప్రకారం కలెక్టర్ అంటే ఏజెంట్ టూ ఏజెన్సీ అని వివరించారు. ములుగు జిల్లా సర్వతో ముఖభివృద్ధిగా పాటుపడుతున్న కలెక్టర్ పైన ఈ విధమైన వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు.. గిరిజన ప్రాంతాల్లో వలస గిరిజనేతరులకు ఆస్తి



హక్కులు రద్దు అయ్యాయని అన్నారు. వందల ఎకరాల ప్రభుత్వ భూములను కబ్జా చేసి బి ఆర్ ఎస్ పార్టీకి ఎలా దారదత్తం చేస్తావా అని నిలదీసారు. గిరిజనుల భూములను దారదత్తం చేసే అధికారం ఎవరిచ్చారని అన్నారు. ఆదివాసీల కోసం పని చేస్తే పింక్ బుక్ లో పెట్టె నైతికత బి ఆర్ ఎస్ నాయకుడు కే టి ఆర్ కు ఉందేమో కానీ ఆదివాసీలకు లేదని అన్నారు. ఆదివాసీల పక్షాన పని చేసిన బి డి శర్మ, ఎస్ ఆర్ శంకరన్, గిరిదర్, ప్రవీణ్ ప్రకాష్, యోగితరానా, దివ్య దేవరాజన్, కృష్ణ ఆదిత్య లాంటి కలెక్టర్ లను ఆదివాసీలు గుండెల్లో పెట్టుకున్నారని తెలిపారు. యోగితరానా వల్ల సహాయం పొందిన ఆదివాసీలు ఆమె పేరుతో యోగితనగర్ అని పేరు పెట్టుకున్నట్లు తెలియజేసారు. అధికార ప్రతి పక్ష పార్టీలు ఒకరి పైన ఒకరు విమర్శలు చేసుకుంటే మాకేమి ఇబ్బంది లేదని ప్రజల పక్షాన పని చేసే దివాకరా టి ఎస్ లాంటి అధికారుల పైన కుట్రలు చేస్తే ప్రజలు మరోసారి బొంద పెడతారని హెచ్చరించారు. కె టి ఆర్ డౌన్ డౌన్ అని రైతులు పెద్ద ఎత్తున నినాదాలు చేసారు. గుడవర్తిని పార్టీ నుండి బహిస్కరించాలని రైతులు, ప్రజలు, ఇసుక సొసైటీ మహిళలు డిమాండ్ చేసారు. బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ఇప్పటికైనా తమ వైఖరి మార్చుకోక పోతే ఆదివాసీలు అంత బి ఆర్ ఎస్ పార్టీ ని వీడాల్సి వస్తుందని ప్రజలు హెచ్చరించారు. రైతులకు న్యాయం జరగడానికి కలెక్టర్ దివాకరా టి ఎస్ తో పాటు వ్యవసాయ మంత్రి తుమ్ముల, జాతీయ ఎస్టీ కమిషన్ జాటోత్ హుస్సేన్, రాష్ట్ర వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి, జిల్లా మంత్రి సీతక్క అని రైతులు తెలిపారు. కలెక్టర్ చిత్ర పటానికి రైతులు మహిళలు పాలాభిషేకం చేసారు. కేటీఆర్ దిష్టి బొమ్మ దహనం చేసారు. కే టి ఆర్, గుడవర్తి నర్సింహ మూర్తి రైతులకు, కలెక్టర్ కు బహిరంగ క్షమాపణలు చెప్పాలని, గుడవర్తిని తక్షణమే పార్టీ నుండి బహిస్కరించాలని డిమాండ్ చేసారు. గుడవర్తి యావదస్తీ పైన సమగ్ర విచారణ చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరినారు. జిల్లా అధ్యక్షులు కుంజ మహేష్, మండల అధ్యక్షులు ముర్రం రాజేష్, వాజేడు మండల అధ్యక్షులు మోడెం నాగరాజు, వాసం నారాయణ, ఇసుక సహకార సంఘాల జిల్లా అధ్యక్షులు ముర్రం రామలక్ష్మి, నాయకులు పద్మ, చిలకమ్మా, సుశీల, అవర్ణ, కాక రాజు, ఇర్ప బాబు రైతులు, ఆదివాసీ ఇసుక సహకార సంఘాల మహిళలు, ప్రజలు యువత పాల్గొన్నారు..



## ఔషద గుణాలు కలిగిన వృక్షం దిరిసెన

దిరిసెన వృక్షంతో అనేక లాభాలు

పలు రకాల వ్యాదులను దూరం చేసేది దిరిసెన వృక్షం

ఈ వృక్షం నుండి వచ్చే ఔషదాలపై ఆధారపడ్డ కూలీలు


**మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:** మనం ప్రతిరోజు అనేక రకాల వృక్షాలను చూస్తు ఉంటాం. ప్రతి చెట్టులో ఏదో ఒక ఔషద గుణం ఉంటుంది. వాటి వల్ల కలిగే ప్రయోజనాలను తెలిసినప్పుడు ఆశ్చర్యపో తుంటాం అందులో ఒకటి దిరిసెన వృక్షం. మన చుట్టుప్రక్కలే రోడ్డుకు ఇరువైపులా ఉండే ఈ చెట్టు పలు రకాల వ్యాదులను నయం చేస్తుంది. ఈ చెట్టు బెరడు నుండి పువ్వు వరకు అనేక వ్యాదుల నివారణకు ఎంతగానో ఉపయోగ పడుతుంది.

### దిరిసెన పువ్వు లాభాలు

ఈ దిరిసెన చెట్టు ఆకులను రసంగా తీసుకొని అనేక విష రోగాలకు, చర్మ వ్యాదులకు సంబందించి మందులలో వాడుతారు. దిరిసెన చెట్టు పువ్వులను ఎండబెట్టి పొడిగా చేసి నిల్వ ఉంచుకొని రోజు పరిగడుపున రెండు గ్రాములు ఒక కప్పు మంచినీటితో కలిపి తాగితే మొలల వ్యాది నుండి బయటపడవచ్చు. ఈ పువ్వుకు శ్వాస సంబందిత వ్యాదుల నుండి రక్షించే శక్తి ఉంది. చర్మ సంబందిత వ్యాదుల నుండి రక్షణ కల్పిస్తుందని దీనిని వాడడం ద్వారా ఫంగస్ కారణంగా వచ్చే చర్మ వ్యాదులకు చెక్‌పెట్టవచ్చని, దీని పువ్వులను లేపనంగా రాసుకుంటే అనేక చర్మ వ్యాదులు తగ్గుతాయి.

### లాభాలు

ఈ చెట్టు మండలకు వచ్చే ఫంగస్ అనేక రకాల ముడిసరుకుల తయారికి ఉపయోగపడుతుంది. దీని ద్వారా షూ పాలిస్, నెయిల్‌పాలిష్, తెల్ల వెంట్రుకలకు తదితర వాటికి ఎంతగానో ఉపయోగపడుతాయి. ముడి సరుకు తయారుచేసే ఫ్యాక్టరీ దేశంలోని నాగపూర్, కలకత్తాలో ఉంది. ఇతర



రాష్ట్రాలకు చెందిన కూలీలు బ్రతుకు దెరువు కొసం వచ్చి ఈ ఫంగస్ మండలను సమకూర్చుకొని వాటిని ఫ్యాక్టరీలలో విక్రయించి తమ జీవనాన్ని కొనసాగిస్తున్నట్లు కూలీలు తెలుపుతున్నారు.

### దిరిసెన చెట్టు లాభాలు

ఈ చెట్టు బెరడు తీసుకొని రసాన్ని వేడిచేసి తీసుకోవడం ద్వారా ముక్కు సమస్యలు తగ్గుతాయని, ఆకుల రసాన్ని రెండు చుక్కలు చెవిలో వేస్తే చెవి సమస్యలు తగ్గుతాయి. బెరడను నీటిలో ఉడకబెట్టి కొన్ని రోజుల పాటు పుక్కిలించడం ద్వారా దంతాలు, చిగుర్ల సమస్యలు తగ్గిపోతాయి.

### దిరిసెన చెట్టు వేర్లతో జీర్ణకోశ వ్యాదులు తగ్గుతాయి

ఈ చెట్టు గింజలను పొడిగా చేసుకొని తీసుకోవడం ద్వారా రక్తమొలలు తగ్గిపోతాయి. ఈ చెట్టు కాయల పొడి ఉబసాన్ని తగ్గిస్తుంది. ఈ చెట్టు వేరును కశాయంగా తీయారుచేసుకొని ప్రతిరోజు సేవించడం ద్వారా జీర్ణకోశ సమస్యలు తగ్గుతాయి. మానవుని శరీరంలో ఉండే ప్రతి ఒక్క అవయవానికి ఈ దిరిసెన వృక్షం ఔషదంగా పనిచేస్తుందని పలువురు శాస్త్రవేత్తలు సైతం చెబుతున్నారు. ఇప్పటికైనా ప్రజలు తమ సమీపంలో ఉండే ఈ వృక్షం యొక్క ఔషద గుణాలను సద్వినియోగం చేసుకోవాలి పలువురు నిపుణులు సూచిస్తున్నారు.



## రామప్ప ట్రస్ట్ బోర్డు నోటిఫికేషన్ జారీ

**ములుగు, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త :**

ప్రపంచ ప్రసిద్ధిగాంచి యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయానికి ఎట్టకేలకు ట్రస్టు బోర్డు కు నోటిఫికేషన్ జారీ అయింది. దేవాదాయ శాఖ కమిషనర్ ఈ నోటిఫికేషన్ను పత్రికాముఖంగా విడుదల చేశారు. నోటిఫికేషన్ కు సంబంధించిన వివరాలను రామప్ప దేవాలయ ఈవో బిల్లా శ్రీనివాస్ వెంకటాపూర్ తాసిల్దార్ కార్యాలయం నోటీసు బోర్డుపై పబ్లిష్ చేయడం జరిగింది. నోటిఫికేషన్ విడుదలైన తేదీ నుండి 20 రోజుల లోపు డైరెక్టర్లు దరఖాస్తులు చేసుకోవాల్సిందిగా అధికారులు పేర్కొన్నారు. సుమారు ఏడేళ్ల నుండి రామప్ప దేవాలయానికి ట్రస్టుబోర్డు కమిటీ నియామకం జరగలేదు. రేవంత్ రెడ్డి సర్కారు అధికారంలోకి వచ్చిన తర్వాత రెండేళ్లకు రామప్ప దేవాలయానికి ట్రస్ట్ బోర్డు నియామకం జరగనుంది. ఈ కమిటీలో 12 నుంచి 15 మంది ధర్మకర్తలు ఉండే అవకాశం ఉంది. ధర్మకర్తలకు కనీసం 30 సంవత్సరాల వయసు కలిగి ఉండాలని నిబంధన సైతం ఉంది. ట్రస్ట్ బోర్డ్ ఏర్పాటుతో రామప్ప దేవాలయం సంబంధించి అభివృద్ధి పనులు కమిటీ ఆధ్వర్యంలో జరగనున్నట్లుగా తెలుస్తుంది. డైరెక్టర్ల నియామకం జరిగిన తర్వాత డైరెక్టర్లు అంతా కలిసి చైర్మన్ ను ఎన్నుకోవడం జరుగుతుంది.

## విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి

–జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

**మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ ఉపాధ్యాయులకు సూచించారు. గురువారం జిల్లాలోని సీరోలు మండలంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్, జిల్లా, మండల పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల పరిసరాలను పరిశీలించి పరిశుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. విద్యార్థులతో మాట్లాడి అభ్యసన సామర్థ్యాలను అడిగి తెలుసుకున్నారు. కిచెన్‌షెడ్, డైనింగ్‌హాల్ పరిశీలించి మెనూ ప్రకారం రుచికరమైన భోజనం అందించాలన్నారు. అనంతరం జిల్లాపరిషత్, మండల పరిషత్ పాఠశాలలను తనిఖీ చేసి విద్యార్థుల సంఖ్య, హాజరును పరిశీలించారు. పాఠశాలస్థాయిలోనే విద్యార్థులకు కంప్యూటర్ పరిజ్ఞానాన్ని అందించాల్సిన అవసరం ఉందన్నారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. విద్యార్థుల ఉన్నత లక్ష్యం పెట్టుకొని లక్ష్యసాధనకు శ్రమించాలన్నారు. విద్యాతోనే సమాజంలో గౌరవమని, విద్యాతోనే ఉన్నత స్థానం లభిస్తుందన్నారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట తహశీల్దారు పున్నంచందర్, ఈఎంఆర్ఎస్ ప్రిన్సిపల్ సంతోష్‌సోని, ప్రధానోపా ధ్యాయులు బంగారి, ఆర్.ఐలు సుమతి, శ్రావణి, గ్రామపాలన అధికారి వీరస్వామి, ఉపాధ్యాయులు ఉన్నారు.

## ఎన్పీడీసీఎల్ ఆధ్వర్యంలో కొండూరు గ్రామంలో పొలంబాట కార్యక్రమం.. ..

రాయపర్తి సెక్షన్ లోని కొండూర్ గ్రామంలో పొలం బాట కార్యక్రమంలో ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డి ఈ టి ఇంచార్జి దీని గారు ఆనందం వర్ధన్నపేట ఏడీఈ నటరాజ్ ఎఈ రవళి ఈ యొక్క కార్యక్రమంలో వ్యవసాయ రైతులతో భద్రత గురించి వివరించారు 34 యొక్క డీటీఆర్ లో ప్రమాదకరంగా ఉన్న ప్రాంతాల్లో సరి చేయడం జరిగింది ఏది చేయడానికైనా మా యొక్క సిబ్బందికి తెలియపరచి ప్రమాదాల నుండి కాపాడుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో విద్యుత్ వినియోగదారులు, బి రాజయ్య, రవీందర్ ప్రభాకర్ రవి సారయ్యఇతర సిబ్బంది ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.



## సేంద్రీయ ఎరువులతో అధిక లాభాలు..
## - శాస్త్రవేత్త శ్రవణ్‌కుమార్

*నర్మెట, సెప్టెంబరు 18 ప్రభాతవార్త :*

సేంద్రీయ ఎరువులతో పంటలో నాణ్యమైన దిగుబడులతోపాటు అధిక లాభాలు పొందవచ్చని శాస్త్రవేత్త శ్రవణ్ కుమార్ అన్నారు. గత నెలలో



క్యూఎస్ఇవిలో భాగంగా రైతులకు పంపిణీ చేసిన ఎఫ్1 విత్తన క్షేత్రాలను గురువారం పరిశీలించిన ఆయన వారికి పలు సూచనలు చేశారు. రసాయన ఎరువులతో భూసారం తగ్గిపోవడంతోపాటు కాలుష్యం పెరిగిపోతుందన్నారు. సాగులో రైతులు సస్యరక్షణ చర్యలు చేపడితే సాగుఖర్చును సైతం తగ్గించుకోవచ్చని తెలిపారు. వరి, పత్తి సాగులో చీడపీడలకు తీసుకోవలసిన జాగ్రత్తలను ఈ సందర్భంగా రైతులకు వివరించారు. క్షేత్ర పరిశీలనలో ఏవో కరుణాకర్ రెడ్డి ఏఈవోలు కన్నయ్య, సుంకర జగదీష్, రైతులు తిరుపతి రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వచ్ఛతాహీ సేవా

*నర్మెట, సెప్టెంబరు 18 ప్రభాతవార్త :*

నర్మెట మండలంలోని బొమ్మకూరు పాఠశాలలో గురువారం ఘనంగా స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా



గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు, ఉపాధ్యాయులు, పిల్లలతో కలిసి గ్రామంలోని వాడవాడలా ర్యాలీ నిర్వహించిన అనంతరం పాఠశాలలో శ్రమదానం చేశారు. అనంతరం విద్యార్థులకు చిత్రలేఖనం, ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య సిబ్బంది మంజనాయక్, యాదయ్య, వెంకటయ్య, సిద్దయ్య, చిలుకమ్మలను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఎదునూరి సుజాత, ప్రధానోపాధ్యాయుడు మెరుగు రామరాజు, ఉపాధ్యాయులు కృష్ణవేణి, అంకం రాజకీయం, ఆరోగ్య, మేరీ పాల్గొన్నారు.

## ఆరోగ్య పరిరక్షణలో వైద్యుని సలహాలు పాటించాలి

*ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 18 ప్రభాతవార్త :*

సాధారణంగా జ్వరం, ఇతరత్రా జబ్బులకు గురైనప్పుడు సొంతవైద్య విధానాన్ని పాటించకుండా వైద్యుల సూచనలు సలహాలు తప్పనిసరి అవసరమని ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి అన్నారు.



ఆర్ట్స్ కళాశాలలోని ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ఆరోగ్య పరిరక్షణలో తీసుకోవలసిన జాగ్రత్తలు అనే అంశంపై నిర్వహించిన అవగాహన సదస్సు కార్యక్రమానికి ప్రిన్సిపాల్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ దాదాపుగా చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు ఉన్నప్పుడు సొంతంగా మెడికల్‌షాప్‌కు పోయి గోలీలు కొనుక్కొని వాడడం మంచిది కాదని, డాక్టర్ సూచనల మేరకే వాడాలని ఆమె సూచించారు. కేఎంసీ ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మీపతి మాట్లాడుతూ మారిన కాలపరిస్థితుల కారణంగా మనం తీసుకునే ఆహారం వల్ల, పర్యావరణం వల్ల అనేక జబ్బులకు లోన్ అవుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దయాకర్, డాక్టర్ శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపల్ రెహమాన్, ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ శ్రీదేవి, శ్రీలత, డాక్టర్ రమేష్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## హలో లంబాడి ఛలో హైదరాబాద్

*ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 18 ప్రభాతవార్త :*

హైదరాబాదులో తలపెట్టిన లంబాడీల ఆత్మగౌరవ సభకి కాకతీయ యూనివర్సిటీ లంబాడి విద్యార్థులు వరంగల్, హనుమకొండ జిల్లాల లంబాడీలు వెళ్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర లంబాడీ రిజర్వేషన్ ప్రొటెక్షన్ జాయింట్ యాక్షన్ కమిటీ, స్టేట్ కన్వీనర్లు డా.రాజునాయక్, వినోద్, లోక్‌నాయక్‌లు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో లంబాడీలంతా ఐక్యత చాటాలని కొంతమంది స్వార్థపూరిత నాయకులు చేస్తున్న కుట్రాలను తిప్పికొట్టి రాష్ట్రంలో గిరిజనుల మధ్య చిచ్చురేపడానికి ప్రయత్నం చేస్తున్న కుహన నాయకులకు తగిన బుద్ధి లంబాడీలు చెప్పాలని అన్నారు. ఆత్మగౌరవం కోసం జరుగుతున్న పోరాటంలో విద్యార్థులు లంబాడీలు ఏకతాటిపై వచ్చి సభను విజయవంతం చేయాలని కేయూ ఎల్ఆర్‌పీ, జేఏసీ కన్వీనర్లు మాలోత్ వెంకట్‌నాయక్, రమేష్ నాయక్ లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి నాయకులు డా.వెంకటేశ్వర్లు, అశోక్, సందీప్, కళ్యాణ్ , సుధీర్, తిరుపతి, నరేష్, వీరేందర్, అనిల్, యాకూబ్, ఆలోజి, చరణ్, అఖిల్, సూర్య, కళ్యాణ్, సుమన్ నాయక్, స్నేహ, నవ్య, భరత్, శ్రీనివాస్, సుధాకర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.






## 4 ఇసుక ట్రాక్టర్ల పట్టివేత..

*కాటారం, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త*

కాటారం మండలంలోని విలాసాగర్ మానేరు నుండి ఎటువంటి అనుమతి లేకుండా సరైన వాహన ధ్రువీకరణ పత్రాలు లేకుండా, డ్రైవర్లకు లైసెన్స్ లేకున్నను అక్రమంగా భూపాలపల్లికి తరలించి అధిక డబ్బులు సంపాదించాలనే ఉద్దేశ్యంతో ఇసుకను తరిలిస్తున్న 4 ట్రాక్టర్లను బయ్యారం క్రాస్ వద్ద పట్టుకున్నట్లు కాటారం ఎస్సై ఏకుల శ్రీనివాస్ తెలిపారు. వారికి సహకరించిన 8 ట్రాక్టర్ డ్రోజర్లను పట్టుకొని కేసు నామోదు చేసినట్లు తెలిపారు.

## సెల్ఫ్ ఫైనాన్స్‌కోర్స్ విద్యార్థులకు హాస్టల్ వసతి కల్పించాలి

*ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 18 ప్రభాతవార్త :*

కాకతీయ యూనివర్సిటీ అభివృద్ధికోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 500కోట్ల నిధులు కేటాయించాలని ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర సహాయ



కార్యదర్శి ఎం.మమత అన్నారు. గురువారం యూనివర్సిటీలోని గెస్ట్‌హౌస్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అధ్యక్షతన ఎస్ఎఫ్ఐ యూనివర్సిటీ అధ్యక్ష కార్యదర్శులు చెన్నూరి సాయికుమార్, బిరెడ్డి జస్వంత్ వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం.మమత, జిల్లా కార్యదర్శి మంద శ్రీకాంత్ హాజరై మాట్లాడుతూ యూనివర్సిటీలో చదువుకునే విద్యార్థులకు అందరికీ హాస్టల్ వసతి కల్పించాలన్నారు ఎస్ఎఫ్‌సి కోర్సుల పేరుతో కొంతమంది విద్యార్థులకు యూనివర్సిటీ అధికారులు హాస్టల్‌వసతి కల్పించడం లేదన్నారు. విద్యార్థులు బయట ఉండి చదువుకుంటూ తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారన్నారు. వెంటనే యూనివర్సిటీ అధికారులు ఎస్ఎఫ్‌సి కోర్సులలో చదువుకునే విద్యార్థులకు హాస్టల్ కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ ఉపాధ్యక్షురాలు ఎం,పరిమళ, కమిటీ సభ్యులు మల్లేష్, రాహుల్, సూరజ్, ప్రవళిక అనూష, రవళి, వైష్ణవి, అనూష, భాను తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణా ప్రజల గుర్తింపు బతుకమ్మ

*ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 18 ప్రభాతవార్త :*

తెలంగాణా ప్రజల గుర్తింపు బతుకమ్మ" అని కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం అన్నారు. విశ్వవిద్యాలయంలోని వివిధ విభాగాలలో నిర్వహిస్తున్న ముందస్తు బతుకమ్మ సంబరాలలో పాల్గొని, బోధనా, బోధనేతర ఉద్యోగుల, విద్యార్థిని, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. పూల పండుగ, ప్రకృతిని ఆరాధించే పండుగ, గ్రామా, పట్టణ, ధనిక, బీదా అనే తేడా లేకుండా చేసుకునే పండుగ అని, మన సంస్కృతికి అద్దంపట్టే పండుగ, చోళులకాలం నుంచి ఉన్నట్టుగా అభివర్ణించారు. ప్రతీఒక్కరు ఎంతో ఉత్సాహంగా పాల్గొనే పండుగ అని, ఒక్కొక్క పువ్వుని విశిష్టించారు, కంప్యూటర్ సైన్సు విభాగంలో డాక్టర్ రమ, ఇంగ్లీష్ విభాగం లో డాక్టర్ ఆర్.మేఘనా రావు, స్టాటిస్టిక్స్ విభాగంలో డాక్టర్ జే శ్రీనివాస్, కామర్స్ కళాశాలలో ఆచార్య పి.అమరావేణి ఆధ్వర్యంలో బతుకమ్మ పండుగలను ఎంతో ఉత్సహంగా, పాటలతో లయబద్ధమైన నృత్యాలతో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆచార్య వరలక్ష్మి, ఆచార్య ఎస్.జ్యోతి, ఆచార్య ఎన్.సవితా జ్యోత్స్న, డాక్టర్ మమత, డాక్టర్ బి.దీపాజ్యోతి, డాక్టర్ సౌజన్య, ఆచార్య రాజేందర్ కట్ల, ఆచార్య ఎస్.నరసింహచారి, డాక్టర్ రమేష్, డాక్టర్ ఫణి, డాక్టర్ ప్రగతి, డాక్టర్ నీలిమా, డాక్టర్ సలోని తదితరులు పాల్గొన్నారు, రంగోలి, మంచి అలంకరణ బతుకమ్మ బహుమతులు ప్రకటించి ప్రసాద వితారణ చేశారు.





## నేషనల్ సేవా రత్న అవార్డు అందుకున్న డాక్టర్ వనం బాలరాజు

*సెప్టెంబర్ 18, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

మదర్ థెరిస్సా సోషల్ సర్వీస్ వారు జాతీయ సేవ రత్న అవార్డు 2025 వివిధ రాష్ట్రాలకు చెందిన ఎన్జీవో లకు వారి సేవలు గుర్తించి పై అవార్డులు అందించారు. అందులో ముఖ్యంగా గత 32 సంవత్సరాలుగా సేవలందిస్తున్న ఇండియన్ సోషల్ సర్వీస్ ఎన్జీవో అద్యక్షుడు డాక్టర్ వనం బాలరాజు కి వరంగల్ నుండి, నేషనల్ సేవ రత్న అవార్డు దక్కింది ఈ సందర్భంగా తన సేవలను గుర్తించి అవార్డు అందించిన మదర్ థెరిస్సా వారికి డాక్టర్ వనం బాలరాజు కృతజ్ఞతలు తెలియజేసారు.



కాటారం వార్త

# ప్రధాని మోడీ దేశాభివృద్ధిలో మరింతగా ముందుకు సాగాలి

-చంద్రుపట్ల సునీల్ రెడ్డి, చల్ల నారాయణ రెడ్డి

-కాటారంలో మెగా రక్తదాన శిబిరం

కాటారం, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త

ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ జన్మదిన పురస్కరించుకొని కాటారం సబ్ డివిజన్ పరిధిలో బిజెపి రాష్ట్ర నాయకులు చల్ల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో గారెపల్లిలో వారి స్వగృహంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి పెద్దపల్లి జిల్లా మాజీ అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి హాజరయ్యారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ 75వ జన్మదినాన్ని పురస్కరించుకొని సేవా పక్వాడ అభియాన్‌లో భాగంగా గారెపల్లిలో కాటారం సబ్ డివిజన్ పరిధిలో చల్ల నారాయణరెడ్డి స్వగృహంలో ఇండియన్ రెడ్ క్రాస్ ద్వారా ఉదయం 10గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ శిబిరాన్ని సేవ పక్వాడ మంథని అసెంబ్లీ కన్వీనర్ బొమ్మన భాస్కర్ రెడ్డి పర్యవేక్షి ంచారు. ముఖ్య అతిథిగా వచ్చిన మాజీ అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి రాష్ట్ర నాయకులు చల్ల నారాయణ రెడ్డిలు మాట్లాడుతూ..ప్రధాని నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా బిజెపి దేశవ్యాప్తంగా సేవా పక్వాడ్ కార్యక్రమాన్ని తీసుకొని 15రోజులు పాటు వివిధ రూపాల్లో కార్యక్రమాలు నిర్వహిస్తుందని అన్నారు. రక్తదానం వంటి శ్రేష్ఠమైన సేవా కార్యక్రమాల ద్వారా మోడీ పుట్టినరోజు అర్థవంతంగా ప్రజలకు ఉపయోగకరంగా మారుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దీర్ఘాయుష్షో ఆరోగ్యంగా ఉండి దేశాభివృద్ధి ప్రజాసేవలో మరింతగా ముందుకు సాగాలని



కోరారు వారి జన్మదిన సందర్భంగా ఈ శిబిరంలో 101 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేయడం చాలా సంతోషంగా భావిస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా వారిని అభినందిస్తున్నామని అన్నారు అనంతరం దాతలకు టిఆర్ఎస్ ఆపిల్స్ బిస్కెట్లు ఫ్రూట్స్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సేవ పక్వాడ మంథని అసెంబ్లీ కన్వీనర్ బొమ్మన భాస్కర్ రెడ్డి, నాలుగు మండలాల అధ్యక్షులు కాటారం పాగె రంజిత్, మలహర్ బండ శ్రీకాంత్, మహాముత్తారం పూర్ణచందర్, మహాదేవపూర్ రాంశెట్టి మనోజ్, బిజెపి నాయకులు డాక్టర్ రఫీ, సేవ పక్వాడ్ 4 మండలాల కన్వీనర్లు కో-కన్వీనర్లు పిల్లమరి సంపత్, గీట్ల శ్రీనివాస్ రెడ్డి, బండం మల్లారెడ్డి కలవచర్ల రాజు, బండ మల్లారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు గోగుల రాజేష్, మంత్రి సునీల్, బొంతల రవీందర్ ముదిరాజ్, గాలి సారయ్య, బొడ్డు శివ, నాలుగు మండలాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, యువకులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండాలి

-పిహెచ్‌సీ వైద్యాధికారిణీ డాక్టర్ మంతెన మౌనిక

-జాదరావ్‌పేటలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం

కాటారం, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త



కాటారం మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల గూడూరు జాదరావ్‌పేట గ్రామంలో స్థానిక వైద్యాధికారిణీ డాక్టర్ ఎం.మౌనిక ఆదేశాల ప్రకారంగా గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ వైద్య శిబిరంలో గ్రామస్తులకు వైద్య ఆరోగ్య పరీక్ష నిర్వహించి మందులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. గ్రామంలోని ప్రజలకు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించడమైనది. డ్రైడే ప్రాముఖ్యత తెలియజేయడమైనదని, ప్రతి శుక్రవారం, మంగళవారము ప్రతి ఒక్కరూ విధిగా డ్రైడే నిర్వహించుకోవాలని తెలియజేశారు. డ్రై డే నిర్వహించుకోనట్లయితే మురికి గుంటలో మీరు నిల్వ ఉన్నట్లయితే అందులో దోమలు పుట్టి పెరుగుతాయని, ఇంటిలో డ్రమ్ములు, వాటర్ ట్యాంకులు, కూలర్లు, నీళ్ల పూలకుండీలలోని నీరు నీటిని మార్చుకున్నట్లయితే ఇందులో దోమలు కుట్టి పుష్కలంగా పెరుగుతాయన్నారు. దోమ కాటు వలన డెంగ్యూ టైఫాయిడ్ చికెన్ గునియా మలేరియా జ్వరాలు ప్రబలుతాయని, కాబట్టి తప్పకుండా అందరూ డ్రై డే నిర్వహించుకోవాలని, మురికి నీటి గుంటలు పూడ్చి వేయాలని, మరి ఇంట్లో ఉన్న పాత టైర్లను, కొబ్బరి బొండాలను, పాత సామాన్, సీసాలను తీసివేయాలన్నారు. మన ఇంటి చుట్టూ ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలి పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దోమలు కుట్టకుండా, పుట్టకుండా చూసుకోవాలని, దోమతెరలు వాడాలని తెలియజేశారు. వైద్య శిబిరంలో ఎంఎల్‌హెచ్‌పి డాక్టర్ తిరుపతి రెడ్డి, హెల్త్ అసిస్టెంట్ సమ్మయ్య, మహిళా హెల్త్ అసిస్టెంట్ శ్యామల, ఆశా కార్యకర్తలు స్వరూప, వెంకటమ్మ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## తక్షణమే పిఆర్సీ అమలు చేయాలి

-ఉద్యోగుల సంక్షేమానికి ప్రభుత్వం పాటుపడాలి

-జిల్లా అధ్యక్షులు కర్రె ప్రవీణ్ డిమాండ్

మహదేవపూర్, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త



మహదేవపూర్ మండలంలోని పలు పాఠశాలలో ఎస్‌టియూ టిఎస్, జిల్లా అధ్యక్షులు కర్రె ప్రవీణ్, ప్రధాన కార్యదర్శి ఎల్.రమేష్ నాయక్‌లు గురువారం సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కర్రె ప్రవీణ్ మాట్లాడుతూ..తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగులకు తక్షణమే పిఆర్సీ అమలు చేయాలని బకాయిలను వెంటనే విడుదల చేసి చిత్తశుద్ధి, చాటుకోవాలని వారన్నారు. ఉద్యోగుల కుటుంబాలలో వెలుగులు నింపుతూ, ఉద్యోగుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పాటుపడాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం మహదేవపూర్ మండల కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా ప్రకాష్, ప్రధాన కార్యదర్శిగా ఎల్.రఘునాయక్‌లు నియమితులయ్యారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు రంగారావు, నాగరాజు, భాస్కర్, పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొని సంఘ సేవలను కొనియాడారు.

# మేదరి కులస్థులకు సంక్షేమ పథకాల్లో ప్రాధాన్యతను ఇవ్వాలి

-మేదరి కులస్థులను ఎస్టీ జాబితాలో చేర్చాలి

-సబ్సిడీపై వెదురు బొంగులను అందించాలి

-మేదరి సంఘం జిల్లా అధ్యక్షులు గైని రమేష్

-జిల్లా కేంద్రంలో ఘనంగా వెదురు దినోత్సవ వేడుకలు

భూపాలపల్లి, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త



ప్రపంచ వెదురు దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో మేదరి సంఘం జిల్లా, అనుబంధ కమిటీల ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మేదరి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జిల్లా ఇంచార్జ్ రేపాల నరసింహ రాములు హాజరయ్యారు. ఈసందర్భంగా మహిళా సంఘం ఆధ్వర్యంలో ముందస్తు బతుకమ్మ సంబరాలు, సర్వసభ్య సమావేశం తదితర పలు అంశాలపై తీర్మానాలు చేశారు. భూపాలపల్లి, కాటారంలలో నూతనంగా వెదురు డిపోలు ఏర్పాటు అయ్యేలా కృషి చేయాలని అధికారులను వినతి పత్రం ద్వారా కోరారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా అధ్యక్షులు గైని రమేష్, ప్రధాన కార్యదర్శి పెద్ది పృథ్వీలు మాట్లాడుతూ..ప్రభుత్వం కల్పిస్తున్న సంక్షేమ పథకాలల్లో మేదరి కులస్థులకు అత్యంత ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు. జిల్లాలో గూడు లేని నిరుపేదలను గుర్తించి వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యేలా కృషి చేయాలన్నారు. బీసీ వేల్ఫేర్ నుండి సబ్సిడీ రుణాలు అందించాలని, జిల్లా కేంద్రంలో మేదరి కులస్థులకు స్థలాన్ని మంజూరు చేసి కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలన్నారు. జిల్లాలోని అటవీ ప్రాంతాల్లో వెదురు మొక్కలను ఎక్కువగా పెంచి మేదరి కులస్థులకు సబ్సిడీపై అందించాలని అన్నారు. వెదురు సౌలభ్యం లేక మేదరి కులస్థులు వృత్తిని నమ్ముకొని ఉన్నవారు అధిక ధరలకు అస్సాం, ఒరిస్సా రాష్ట్రాల నుండి వెదురు బొంగులను రూ.150/- చొప్పున కొనుగోలు చేయడం జరుగుతుందని, దీంతో వెదురు సరఫరా చేస్తున్న వారికి బాగానే ఉన్న వృత్తిని నమ్ముకొని అధిక ధరలకు వెదురును కొనుగోలు చేయడం మూలంగా లాభం తక్కువ వస్తుందని అన్నారు. కావున ప్రభుత్వం మేదరి కులస్థులను గుర్తించి సబ్సిడీ ద్వారా వెదురు అందించేలా చర్యలు చేపట్టాలని కోరారు. ప్లాస్టిక్ వాడకం రోజురోజుకు పెరుగుతున్న సందర్భంగా వెదురు ఉత్పత్తులను కొనుగోలు చేసేలా ప్రభుత్వం ప్రోత్సహించాలని, అందుకుగాను వెదురు వస్తువుల తయారీకి గాను జిల్లా కేంద్రంలో శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేసి సహకరించాలని అన్నారు. రానున్న స్థానిక ఎన్నికల్లో మేదరి కులస్తులకు ప్రాధాన్యత కల్పించాలని కోరారు. అటవీ జాతి గడ్డి మొక్క అయిన వెదురు బొంగులతో జీవనం సాగిస్తున్న మేదరి కులస్థులను ఎస్టీ జాబితాలో చేర్చేలా కృషి చేయాలన్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాల్లో మేదరి కులస్థులు ఎస్సీ, ఎస్టీ జాబితాలో ఉన్నారని అన్నారు. కేవలం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో బీసీ-ఏ జాబితాలో కొనసాగుతున్నారని తెలిపారు. దీంతో అన్ని రంగాలలో చాలా ఇబ్బందులు ఎదురుకొంటున్నారని అన్నారు. కావున తెలంగాణకు సమీపంలో ఉన్న మహారాష్ట్ర, ఛత్తీస్‌ఘడ్‌లలో ఎస్టీ జాబితాలో మేదరి కులస్థులు కొనసాగుతున్నారని, అక్కడి వారితో తెలంగాణ ప్రాంతంలో ఉన్న వారికి రక్తసంబంధాలు ఉన్నాయని అన్నారు. కావున పక్క రాష్ట్రాలలో ఉన్న విధంగా బీసీ-ఏ నుండి మార్చి ఎస్సీ లేదా ఎస్టీ జాబితాలోకి మార్చాలని డిమాండ్ చేశారు. అనంతరం ఇటీవల అనుబంధ సంఘాలైన యువజన సంఘం రాష్ట్ర కోశాధికారిగా ఎన్నికైన చిలువేరు శ్రీధర్, మహిళా సంఘం రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శిగా ఎన్నికైన వలిపిరెడ్డి అరుణలను మేదరి సంఘం ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించజేశారు. కార్యక్రమంలో వారితో పాటు మేదరి సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పిల్లి రాయలింగు, ప్రచార కార్యదర్శి రేపాల శంకర్, జిల్లా గౌర అధ్యక్షులు పాడి రాజయ్య, మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు బూర పద్మ, ప్రధాన క్యాదర్శి రేపాల వెంకటమ్మ, ఉద్యోగ సంఘం



జిల్లా ప్రధాన కార్యదర్శి చింత రాజు, భూపాలపల్లి, మల్హర్‌రావు(తాడిచర్ల) మండలాల అధ్యక్షులు గైని చంద్రశేఖర్, రేపాల రమేష్, భూపాలపల్లి, కాటారం, మల్హర్‌రావు, గణపురం మండలాల ప్రధాన కార్యదర్శులు మసున సంపత్, మధిర రమేష్, రేపాల రాజశేఖర్, కూచనపల్లి శ్రీధర్, కాటారం మండల కోశాధికారి రేపాల రాజేశ్వర్, రేపాల లస్మయ్య, పాడి రాజేందర్, మధిర వెంకటేశ్వర్లు, చంద రాజు, కొంటు లింగయ్యతో పాటు జిల్లాలోని అన్ని మండలాల మేదరి కుల సంఘ నాయకులు, కుల బంధువులు పాల్గొన్నారు.

# కేటికే 5వ గనిలో ప్రమాదం

**కార్మికులకు తప్పిన ముప్పు**

**సహాయక చర్యలు చేపట్టిన సింగరేణి అధికారులు**

**ఇద్దరు కార్మికులు అస్వస్థత**

భూపాలపల్లి, సెప్టెంబర్18, ప్రభాతవార్త

భూపాలపల్లి ఏరియాలోని కేటికే 5వ గనిలో గురువారం తెల్లవారుజామున ప్రమాదం సంబవించింది. భూగర్భ గనిలో పనిచేస్తున్న కార్మికులకు పెను ప్రమాదం తప్పింది. ఈ సంఘటనలో ఇద్దరు కార్మికులు అస్వస్థతకు గురయ్యారు. వారిని వెంటనే వైద్య పరీక్షల నిమిత్తం మంజూర్‌నగర్ సింగరేణి ప్రాంతీయ వైద్యశాలకు తరలించగా చికిత్స పొందుతున్నారు. కాగా వారి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉంది. గనిలో ప్రమాదం జరిగిన విషయం తెలుసుకున్న సింగరేణి అధికారులు సహాయక చర్యలను ముమ్మరం చేశారు.

వివరాలు ఇలా ఉన్నాయి :భూపాలపల్లి ఏరియాలోని కేటికే 5వ గనిలోని 5 సీం 2వ, 3వ లెవల్ మధ్య పాత గాడర్‌లను తొలగించటం కోసం ఫ్రీ షిఫ్టులో కార్మికులు విధులకు హాజరయ్యారు. పాత గాడర్‌లను తొలగించి వాటి స్థానంలో కొత్త వాటిని అమర్చటం కోసం గ్యాస్ కట్టింగ్‌తో పనులు చేశారు. ఫ్రీ షిఫ్టు ఎండింగ్ సమయంలో గాడర్‌ల వద్ద మంటలు చెలరేగి గులాయిలోకి ఒక్క సారిగా మంటలు ప్రసరించటంతో అక్కడ పనిచేస్తున్న కార్మికులు ఉక్కిరిబిక్కిరయ్యారు. వెంటనే తేరుకొని మ్యాన్‌రైడింగ్ సహాయంతో బయటకు వచ్చారు. కాగా అక్కడ పనిచేస్తున్న అన్వేష్, ప్రదీప్ అనే కార్మికులు అస్వస్థతకు గురయ్యారు. దీంతో వారిని సింగరేణి ఆసుపత్రికి తరలించారు. ఈ విషయం తెలుసుకున్న అధికారులు రెండు రెస్క్యూ బృందాలు, అగ్నిమాపక యంత్రం, అంబులెన్స్‌లను సిద్ధంగా ఉంచారు. సంఘటన విషయం తెలుసుకున్న జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్‌రెడ్డి, ఎస్ఓటుజిఎం కవీంద్రలు సహాయ చర్యలను ముమ్మరం చేశారు. కార్మికులకు





ఎటువంటి ప్రాణాపాయం లేదని వెల్లడించారు. వెల్డింగ్ చేసిన అనంతరం ఒక్కసారిగా మంటలు వచ్చినట్లు సమాచారం. మంటలు గులాయిలలో చేరటం వలన పొగ వ్యాపించాయని, వెంటనే ఆర్పించిన అనంతరం ఇసుకను నింపటం జరిగిందని అన్నారు. కేటికే 5వ గనిలో జరిగిన ప్రమాదం తెలుసుకున్న గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలకు చెందిన నాయకులు మోటపలుకుల రమేష్, బేతెల్లి మధుకర్‌రెడ్డి గని వద్దకు పోయి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఇదిలా ఉండగా గ్యాస్ కట్టింగ్‌తో గాడర్‌లను తొలగించే సమయంలో సూపర్‌వైజర్‌ను నియమించాల్సి ఉండగా అందుకు విరుద్ధంగా పనులు చేయటం వలన జాగ్రత్త చర్యలు తీసుకోనందున మంటలు వ్యాపించి గుళాయిలలో చెలరేగాయని కార్మికులు ఆరోపిస్తున్నారు.

## బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా యువజన జిల్లా అధ్యక్షుడిగా కడారి సురేష్

దుగ్గొండి, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త



బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా యువజన సంఘం జిల్లా అధ్యక్షునిగా కడారి సురేష్ యాదవ్‌ను కమిటీ సభ్యులు ఎన్నుకున్నారు. మండలంలోని గిర్నిబావి జీఆర్‌బి కన్వేన్షన్ హాల్‌లో గురువారం సమావేశం జరిగింది. జిల్లా ఉపాధ్యక్షుడిగా ముద్రబోయిన రమేష్‌ముదిరాజ్, జిల్లా కార్యదర్శిగా కానుగుల కుమారస్వామి, జిల్లా సహాయ కార్యదర్శి మట్ట రమేష్‌యాదవ్‌లను ఎన్నుకున్నారు. దుగ్గొండి బీసీ మండల అధ్యక్షునిగా పొన్నాల మైపాల్‌ను ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా చొప్పరి భాస్కర్‌ముదిరాజ్, కొత్తపెల్లి శివ, కార్యదర్శిగా ముకిడె శ్రీకాంత్, దుగ్గొండి మండల యూత్ కమిటీ అధ్యక్షునిగా బోల్ల శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి బండారి ఉదయ్‌కుమార్‌లను ఎన్నుకున్నారు. ఈ ఎన్నిక జిల్లా అధ్యక్షులు ద్యాగల శ్రీనివాస్‌ముదిరాజ్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పెండ్యాల రాజు, ద్యాగం శివాజీ, ముకిడె దేవరాజు, ల్యాగల ప్రవీణ్, నవీన్, అనిల్, నర్సింహ, పెంతల రమేష్, పొన్నం రాజులు పాల్గొన్నారు.

## శ్రీనివాస్ మెమోరియల్ అవార్డుల దరఖాస్తులకు ఆహ్వానం

నల్లబెల్లి, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త



మండలంలోని నారక్కపేట గ్రామానికి చెందిన కీర్తిశేషులు ఎస్సై శ్రీరామన శ్రీనివాస్ మెమోరియల్ అవార్డు ల కు తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఆ సంఘం జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళా సాంస్కృతిక సాహిత్య పర్యావరణం జానపద తదితర రంగాలలో సమాజానికి విశిష్ట సేవలు అందించిన వారికి శ్రీరాముల శ్రీనివాస్ మెమోరియల్ అవార్డుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని ఉమ్మడి జిల్లా నుండి ఈ అవార్డుల కోసం దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ అవార్డు ఎంపికైన వారికి పదివేల రూపాయల నగదు పారితోషికం తో పాటు జ్ఞాపకం గురించి సన్మానించడం జరుగుతుందన్నారు. గుమ్మడి జిల్లాలో వివిధ రంగాలలో సేవలు అందించిన వారు పేపర్ క్లిప్పింగ్స్. రెండు ఫోటోలు జతపరుస్తూ 26 అక్టోబర్ 2025 లోపు రిజిస్టర్ పోస్టు ద్వారా పంపించాల్సి ఉంటుందన్నారు. పంపించవలసిన చిరునామా బట్టు.సాంబయ్య ఇంటి నెంబర్183 గ్రామం. రంగాపురం నల్లబెల్లి మండలం వరంగల్ జిల్లా 506349 అను చిరునామాకు పంపించాలని ఆయన కోరారు.

## జిల్లా స్థాయి పోటీలకు మోడల్ స్కూల్ విద్యార్థులు

చెన్నారావుపేట, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త



జిల్లా స్థాయి క్రీడా పోటీలకు మండలంలోని మోడల్ స్కూల్ విద్యార్థులు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ జ్యోతి తెలిపారు. ఇటీవలే చెన్నారావుపేటలో రెండు మండలాల జోనల్ స్థాయి క్రీడా పోటీలు నిర్వహించారు. ఇందులో అండర్ 14 విభాగంలో మొదటి స్థానం అండర్ 17 బాలికల విభాగంలో తృతీయ స్థానంలో నిలువడం జరిగిందన్నారు. ఇందులో భాగంగానే కబడ్డీ విభాగంలో వైశాలి, రాజేశ్వరి, అశ్రిత కోకోలో చరణ్, గణేష్‌లు ఉన్నారన్నారు. అలాగే అండర్ 14 బాలుర కోకోలో సిద్ధు, విష్ణువర్ధన్, బాలికల విభాగంలో రవితేజయని, కబడ్డీలో మేఘన, బాలుర కబడ్డీ విభాగంలో సిద్ధు, విష్ణులు ఎంపికయ్యారన్నారు. కాగా ఎంపికైన విద్యార్థులను గురువారం పాఠశాల ఆవరణంలో అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఇలానే జిల్లా స్థాయిలో కూడా సత్తావాటి పాఠశాల ఖ్యాతిని చాటాలన్నారు. ప్రతిభావంతులైన క్రీడాకారులను ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యుత్ ప్రమాదంలో భవన నిర్మాణ కార్మికుడి మృతి

చెన్నారావుపేట, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త



విద్యుత్ ప్రమాదంలో భవన నిర్మాణ కార్మికుడు మృతిచెందిన సంఘటన మండలంలో గురువారం నెలకొంది. చెన్నారావుపేట గ్రామానికి చెందిన సిరబోయిన రాజు(35) అనే యువకుడు నూతన ఇండ్ల నిర్మాణానికి సెంట్రింగ్ కొట్టె పనులు చేయిస్తున్నాడన్నారు. ఇందులో భాగంగానే 17న ఖాదర్‌పేటకు వెళ్లాడన్నారు. అక్కడే ఓ నూతన ఇంటి నిర్మాణ పనుల వద్ద సెంట్రింగ్ కొడుతున్నారన్నారు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి తీవ్రంగా గాయపడ్డాడన్నారు. కాగా వెంటనే చికిత్స నిమిత్తం వరంగల్‌లోని ఎంజిఎంకు తరలించాడన్నారు. చిత్స పొందుతూనే ఆరోగ్యం విషమించి గురువారం మృతిచెందాడన్నారు. మృతుడికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నారన్నారు. కార్మికుడి అకాల మరణంతో కుటుంబం, బంధువులు కన్నీరు మున్నీరుగా విలపించారు. కాగా బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని కార్మిక సంఘం నాయకులు పేర్కొన్నారు.

## నర్సంపేట స్వచ్ఛతాహి సేవ కార్యక్రమం

నర్సంపేట, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త



గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ప్రవేశపెట్టిన స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నర్సంపేట బ్రాంచ్ ఆధ్వర్యంలో ద్వారక పేట రోడ్డులో స్వచ్ఛతాహి సేవ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ హవేలీ రాజు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఈ స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో పాల్గొనాలని తమ చుట్టూ ఉన్న పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని సూచించారు. ఈ కార్యక్రమానికి వరంగల్ జిల్లా లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ హవేలీ రాజు, వరంగల్ రీజనల్ ఆఫీస్ ఆర్ ఎ బి డి అధికారి జీవన్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నర్సంపేట బ్రాంచ్ మేనేజర్ బాలాజీ, వరంగల్ జిల్లా ఎల్ సి కౌన్సిలర్ భాస్కర చారి, సి ఎఫ్ ఎల్ కౌన్సిలర్ నరేష్, వెంకన్న, హారిక, బ్యాంకు మిత్ర అడ్డగట్ల శంకర్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సబ్ స్టాఫ్ రమేష్, బ్యాంకుకు సంబంధించిన బ్యాంకు మిత్రాలు, బ్యాంక్ అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సమార్థ్యాన్ని పెంపొందించాలి

దుగ్గొండి, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త



విద్యార్థుల సామార్థ్యాన్ని పెంపొందించాలని స్కూల్ కాంప్లెక్స్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎలుగొండ రామస్వామి అన్నారు. మండలంలోని దేశాయిపల్లి, బందంపల్లి, లక్ష్మీపురం ప్రాథమిక పాఠశాలలను గురువారం రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందుగా విద్యార్థులతో పఠనం చేయించారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. విద్యార్థులకు ఆటపాటలతో బోధించాలన్నారు. విద్యార్థుల స్థాయికి వెళ్లి ఉపాధ్యాయులు బోధిస్తే మంచి ఫలితాలు ఉంటాయన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటే ఉచిత విద్య, మధ్యాహ్న భోజనం, ఉపకార వేతనం, రవాణా సౌకర్యం ప్రభుత్వం అందిస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేసే విధంగా ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. ప్రధానోపాధ్యాయులు అమంచ రవి, చామంత, వెంకట్రామ్‌రెడ్డి, ఉపాధ్యాయులు, ఇంద్రసేనారెడ్డి, ఊకంటి అనంతయ్య, ఫర్మిన్, ఫాతిమ, నాగిరెడ్డి, శ్యామ్‌ప్రసాద్, మురళి, పాల్గొన్నారు.

## సఖి సెంటర్ సేవలపై అవగాహన

దుగ్గొండి, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త



మండలంలోని దేశాయిపల్లి గ్రామంలో సఖి సెంటర్ సేవలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో సఖి కేస్ వర్కర్ స్వప్న మాట్లాడుతూ స ఖి సెంటర్ మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో పనిచేస్తుందని చెప్పడం జరిగింది. సఖి సెంటర్ ద్వారా మహిళలకు పిల్లలకు అందించే సేవలు వివరిస్తూ మహిళల, బాలికల రక్షణ, భద్రత కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సఖి సెంటర్లను నడిపిస్తున్నాయని తద్వారా బాధిత మహిళలకు కౌన్సిలింగ్, పోలీస్, సహాయము, న్యాయ సహాయము, వైద్య సహాయము, తాత్కాలిక వసతి వంటి సేవలను 24 గంటలు అందుబాటులో ఉంటూ ఉచితంగా అందిస్తామని, అత్యవసర పరిస్థితుల్లో బయటకు రాలేని మహిళలు మహిళ హెల్ప్ లైన్ 181 కాల్ చేసినట్లయితే రెస్క్యూ చేయడం జరుగుతుందన్నారు. అలాగే ప్రస్తుత సమాజంలో మహిళలు బాలికలు ఎదుర్కొంటున్న హింస వాటికి కారణాలు మహిళల బాలికల హక్కులు చట్టాల గురించి ముఖ్యంగా గృహహింస చట్టం, బాల్యవివాహాల నిరోధక చట్టం, పోక్సో చట్టం, సీనియర్ సిటిజన్స్ యాక్ట్, అత్యవసర సమయాల్లో ఉపయోగించాల్సిన టోల్ ఫ్రీ నెంబర్స్ 100,181,1098,14567 వంటి వాటిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉమెన్ హబ్ జెండర్ స్పెషలిస్ట్ హర్షిత, సీసీ కవిత, వీవోఏలు రజిత, మమత, గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### మండల వైద్యాధికారి చీర్ల శ్రీకాంత్

ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):



మహిళల ఆరోగ్యమే ప్రధాన లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "స్వస్థనారి స్వశక్తి పరివార్ అభియాన్" కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేక వైద్య నిపుణులచే వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు వైద్యాధికారి డాక్టర్ శ్రీకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. నేడు మరియు ఈ నెల 23వ తేదీ మంగళవారం రోజున ఈ రెండు రోజులలో స్త్రీల వైద్య నిపుణులచే మహిళల సంబంధిత సమస్యలపై, 24వ తేదీ బుధవారం రోజున పిల్లల వైద్య నిపుణులచే పిల్లలకు సంబంధించిన సమస్యలపై, 27వ తేదీ శనివారం రోజున చర్మ సంబంధిత వ్యాధులపై, 29వ తేదీ సోమవారం రోజున చెవి, ముక్కు, గొంతు సమస్యలపై నిపుణులచే వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ వైద్య శిబిరాలను సందర్శించే మహిళలందరూ తమ వెంట ఆధార్ కార్డు తప్పనిసరిగా తీసుకొని రావాలని కోరారు. కుటుంబంలో స్త్రీలు ఆరోగ్యంగా ఉన్నట్లయితే కుటుంబం బలంగా ఉంటుందనే ఉద్దేశంతో ఏర్పాటు చేసే ఈ వైద్య శిబిరాలను మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

## కాంబోజ చెరువుకు కట్టుదిట్టంగ పనులు

### తూమునుంచి నీరులీకేజి కాకుండా ఎండిగడ్డితొపూడ్చె

### అధికారులు పట్టుదలతొ పనులుచేస్తుండె

### కాకతీయులు నిర్మించిన వాటి లొ ఇది మూడవ చెరువు



మేడారం ప్రభాతవార్త

సాగునీటి చెరువులపై అధికారులు దృష్టిపెట్టారు ఇందులో భాగంగానే మండలంలోని నర్సింగాపురం కాంబోజచెరువు కు అధికారులు కట్టుదిట్టంగా పనులు చేపిస్తున్నారు తూముద్వార నీరుబయటకు పోకుండా ఉండెందుకు తుముకు మరమ్మత్తు పనులు చేపడుతున్నారు తూముద్వార నీరులీకై బయటకు పోతున్న దృష్టా నీళ్లలో రౌతులను దింపి ఎండిగడ్డిపంజలను వేసిపూడ్చారు. ఎమాత్రం నీళ్లుపోయిన ఎండలతీవ్రత పెరిగితే, పంటపొట్టకు వచ్చేదశలో ఉన్నట్లయితె పంటలు ఎండిపోయె అవకాశాలు ఉంటాయి అట్లాంటి ఇబ్బందులు రాకుండా అధికారులు ముందుజాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఎం ఐ డి ఈ సదయ్య ,ఏ ఈ ప్రశాంత్ వర్క్ ఇన్స్ పెక్టర్ రవి సాయిరిశ్రీనివాస్ పకడ్బందిగా పనులు చేయించారు. రైతులు అధైర్యపడకుండా ఉండెందుకు కట్టుదిట్టమైన పనులు చేపట్టారు. రైతులు కూడావచ్చిచూసి సంతోషం వ్యక్తం చేశారు. కాకతీయరాజులు నిర్మించిన చెరువుల్లో ఇదిమూడవది. అధికారులు కూడ ప్రాదాన్యంగా పనులుచేపిస్తున్నారు.చెరువులోని నీరంతా ఆయకట్టు కిందగల పోలాలకు పారకం అయ్యెవిధంగా పనులు పటిష్టంగా చేయించారు. అప్పుడె రైతులకు చెరువునీళ్లు వృదాగా పోవని నమ్మకం కలిగేది. తప్పకుండా భూముల్లో సాగుచేసిన పంటలు వరి,పత్తి, మిరప నీటికొరత తీరును. నర్సింగాపురం రైతులు కూడ ధైర్యంతొ ఉన్నారు.



## ఇసుక లారీలకు పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేయాలి

### సిపిఎం ఆధ్వర్యంలో రాస్తారోకో

వెంకటాపురం,ప్రభాతవార్త

ఇసుక లారీల కు పార్కింగ్ స్థలాలు లేకపోవడంతో వాహన దారులు తీవ్ర ఇబ్బందులు ఎదురుకొంటున్నారు.ఇసుక లారీలు నిత్యం రోడ్ల మీదే ఉండడంతో ప్రయాణీకుల కష్టాలు నిత్య కృత్యంగా మారాయి.రోడ్ల సమస్యలపై సి పి ఎం నిత్యం ప్రజల సమస్యల పై పోరాడుతూనే వుంది.రోడ్ల సమస్యల్లో భాగంగా గురువారం మండల కేంద్రంలోని కంకలవాగు సమీపంలో ఇసుక లారీలకు ఇసుక రీచు ల వద్ద పార్కింగ్ లు ఏర్పాటు చేసుకోవాల ని కోరుతూ సీపీఎం ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి గ్యానం వాసు మాట్లాడుతూ ఇసుక లారీలు రోడ్డుకు ఇరువైపు పార్కింగ్ చేయటం వల్ల వాహన దారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. ఇసుక లారీల పార్కింగ్ కు స్థలాలు ఏర్పాటు చేసుకోక పోతే సీపీఎం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు ఉదృతం చేస్తామని హెచ్చరించారు. విషయం తెలుసుకున్న వెంకటాపురం సీఐ ముత్యం రమేష్ సంఘటన ప్రాంతానికి చేరుకోని ఆందోళన కారుల తో మాట్లాడి ఆందోళన విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుమ్మరి శ్రీను, కట్ల నర్సింహాచారి, మాణిక్యం సమ్మయ్య తదితరులు ఉన్నారు.

## ప్రజా పాలన..? లేక ప్రజల ప్రాణాలతో ఆటలాడటమా...?

### ఆరోగ్యశ్రీ సేవలను వెంటనే పునరుద్ధరించాలి

### - బి ఆర్ ఎస్ ములుగు నియోజకవర్గ జిల్లా నాయకులు భూక్య జంపన్న

ములుగు, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త :

ప్రజా పాలన పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రాణాలపై నిర్లక్ష్యం వహిస్తోందని బి ఆర్ఎస్ జిల్లా నాయకుడు భూక్య జంపన్న తీవ్రస్థాయిలో విమర్శించారు. ఈ సందర్భంగా భూక్య జంపన్నమాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఆసుపత్రుల్లో ఆరోగ్యశ్రీ సేవలు నిలిపివేయడంతో పేదలు, మధ్యతరగతి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.అత్యవసర శస్త్రచికిత్సలు వాయిదా పడుతున్నాయి.. ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగులు డబ్బుల కోసం తల్లడిల్లుతున్నారు. ఇది ప్రజా పాల? లేక ప్రజల ప్రాణాలతో ఆటలాడటమా?" అని జంపన్న మండిపడ్డారు.ఆరోగ్యశ్రీ పథకం తెలంగాణ పేదలకు ఆపన్నహస్తమని, దాన్ని నిలిపివేయడం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని ఆయన వ్యాఖ్యానించారు. సాంకేతిక కారణాలు, బకాయిల పేరుతో నిరపరాధుల ప్రాణాలు బలిగాకూడదని జంపన్న హెచ్చరించారు.ప్రభుత్వం తక్షణమే నిధులు విడుదల చేసి అన్ని ఆసుపత్రుల్లో ఆరోగ్యశ్రీ సేవలను పునరుద్ధరించాలి. లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు తప్పవు" అని జంపన్న హెచ్చరించారు.

## మల్లూరు దేవస్థానంలో లిఫ్ట్ ఏర్పాటు చేయాలి

### ములుగు కలెక్టర్ వినతి పత్రం

### బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు

ములుగు, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త :



మంగపేట మండలం మల్లూరు గ్రామంలో ఉన్నటువంటి ప్రఖ్యాత మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం ఎత్తైన ప్రాంతంలో ఉన్నందున ఈ యొక్క గుడి ప్రాంగణంలోకి వెళ్లేందుకు ఎత్తైన మెట్లు గుట్ట గా ఉండటంవల్ల భక్తులు ముఖ్యంగా వికలాంగులు, వృద్ధులు ఎక్కకుండా ఇబ్బందులకు గురవుతున్నారు. కావున ఈ యొక్క దేవస్థానమునకు లిఫ్ట్(వంతెన) ను ఏర్పరచవలసిందిగా కలెక్టర్. దివాకర టి ఎస్ ని వారికి వినతి పత్రం అందించి కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెంకటాపూర్ మండల అధ్యక్షులు లింగాల రమణారెడ్డి, పి ఎస్ సి ఎస్ సొసైటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి గోపాలరావు, మాజీ పీఏసీ చైర్మన్ వేల్పూరు సత్యనారాయణరావు, ఎమ్మార్పీఎస్ టీఎస్ అధ్యక్షులు గడ్డం భద్రయ్య, బిఆర్ఎస్ జిల్లా నాయకులు ముడుతన పెళ్లి మోహన్, తదితరులు పాల్గొనడం జరిగింది.

## రామప్పలో పిల్లల పార్కు ఏర్పాటు చేయాలి

ములుగు, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త :



ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని ప్రపంచ ప్రఖ్యాతి గాంచి యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయం వద్ద పిల్లల పార్కు లేక పర్యాటకులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సెలవు దినాల్లో నిత్యం వేలాది సంఖ్యలో పర్యాటకులు రామప్ప దేవాలయం, ప్రకృతి అందాలను తిలకించేందుకు ఇక్కడికి వస్తారు. ప్రధానంగా పిల్లలు పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు రామప్ప దేవాలయానికి విహారయాత్రగా వచ్చి దేవాలయం తో పాటు ప్రకృతి అందాలను తిలకిస్తారు. అయితే దేవాలయం కు వచ్చిన పిల్లలు రామప్ప గార్డెన్లో ఆడుకుంటారు. పిల్లల పార్క్ గనుక ఉన్నట్లయితే పిల్లలు మరింత మానసిక ఉల్లాసంతో ఆడుకోగలుగుతారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రామప్ప లో పిల్లల పార్కు ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.

## పలు వాహనాలపై కేసు

ప్రభాతవార్త, ములుగు జిల్లా బ్యూరో;

తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఎన్నికైన అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ లకు శిక్షణలో భాగంగా ములుగు జిల్లా రవాణా శాఖ కార్యాలయానికి ఇద్దరు అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు శిక్షణ కొరకు రాగా.. శిక్షణ నిమిత్తం ములుగు జిల్లా రవాణా శాఖ అధికారి బారగాడి శ్రీనివాస్ ఆధ్వర్యంలో వాహనాలు తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా పలు వాహనాలకు రోడ్ టాక్స్ మరియు సరియైన పేపర్లు లేనందున వాహనాలపై కేసులు నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా రవాణా శాఖ అధికారి బారగాడి శ్రీనివాస్, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఫర్హాన్ అనీఫ్, సవారి గౌతమ్, కానిస్టేబుల్ ప్రభాకర్ పాల్గొన్నారు.

# విద్యార్థులు సురక్షితమైన నీటిని సేవించాలి

### రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ రీజనల్ డైరెక్టర్ సరస్వతి

### పాఠశాలలో వాటర్ ప్లాంట్ ప్రారంభం

ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):

విద్యార్థులు పరిశుభ్రమైన, సురక్షితమైన మంచినీటిని సేవించాలని రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ రీజనల్ డైరెక్టర్ సరస్వతి అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్



ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ను గురువారం ఆర్డిటి రీజినల్ డైరెక్టర్ సరస్వతి, జిల్లా విద్యాశాఖాధికారి సిద్ధార్థ రెడ్డి లు కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులు సురక్షితమైన మంచినీటిని సేవించడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవడంతో పాటు, క్రమశిక్షణతో చదువుకుని సమాజ అభివృద్ధికి దోహదపడాలని ఆకాంక్షించారు. పాఠశాలల్లో ఇటువంటి కార్యక్రమాలను చేపడుతున్నందుకు రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ సంస్థను విద్యాశాఖాధికారి సిద్ధార్థ రెడ్డి అభినందించారు. పాఠశాలలో వాటర్ ప్లాంట్ రావడంపై ఉపాధ్యాయులు బాబురావు, ఫిరోజ్, అంబేద్కర్, మహేష్, కిషోర్, రాజయ్య, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్లానింగ్ కోఆర్డినేటర్ హర్షం రాజు, ప్రధానోపాధ్యాయులు రాధిక, ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సింగరావు, ఏరియా టీమ్ లీడర్ సంజీవ్ కుమార్, డాక్టర్

## దశదిన కర్మలకు హాజరై నివాళులర్పించిన బీఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జ్ బడే నాగజ్యోతి.

మంగపేట సెప్టెంబర్18, ప్రభాతవార్త.



మంగపేట మండలంలోని కమలాపురం గ్రామానికి చెందిన చిలకపాటి బలరాం తండ్రి శ్రీమన్నారాయణ ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందగా గురువారం వారి స్వగృహంలో జరిగిన దశదినకర్మలకు ములుగు బీ ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జి బడే నాగజ్యోతి పార్టీ నాయకులతో కలిసి హాజరై చిత్రపటానికి పూలువేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అదే విధంగా ఇదే గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కమలాపురం గ్రామ యూత్ అధ్యక్షులు డీజే రాజేష్ భార్య ఇటీవలే మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను బడే నాగజ్యోతి ఓదార్చి ధైర్యాన్ని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని ఆమె తెలిపారు. ఆమె వెంట మంగపేట మండల పార్టీ అధ్యక్షులు కుడుముల లక్ష్మి నారాయణ ,మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజు యాదవ్, గోవిందారావుపేట మాజీ జడ్పీటీసీ తుమ్మల హరిబాబు, ఏటూరునాగారం మాజీ ఎంపీపీ నాగేష్ ,జిల్లా సీనియర్ నాయకులు జగదీష్, పీఏసీఎస్ డైరెక్టర్ సిద్ధంశెట్టి లక్ష్మణ్ రావు ,మండల మహిళ అధ్యక్షురాలు, గోస్కుల లక్ష్మి ,మండల సీనియర్ నాయకులు, చిలకమర్రి రాజేందర్, చీకుర్తి సుధాకర్ ,చల్లగురుగుల తిరుపతి, బుట్టో ,మండల రవీందర్,గ్రామ కమిటీ అధ్యక్షులు తుక్కనీ శ్రీనివాస్, ఉడుగుల శ్రీనివాస్ యాదవ్, మహిళా నాయకురాలు, పార్వతి, జెట్టి లక్ష్మి ,పార్టీ నాయకులు పగడాల వెంకట్ రెడ్డి, ఎల్లారెడ్డి, పంజాల సత్యం, శోభన్, గోపాల్,గ్రామ యూత్ అధ్యక్షులు డీజే రాజేష్,,యూత్ నాయకులు పిల్లలమర్రి వేణు, గౌని రమేష్ ,మండల సోషల్ మీడియా ఇంచార్జ్ గుడివాడ శ్రీహరి, కమలాపురం గ్రామ సోషల్ మీడియా ఇంచార్జ్ సాంబయ్య, హరీష్ తదితరులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కమలాపురం లో గ్రామ సభ సమస్య లను కార్యదర్శి దృష్టికి, నీటి సరఫరాలో ఇబ్బందులు

మంగపేట సెప్టెంబర్18, ప్రభాతవార్త.

కమలాపురం గ్రామ పంచాయతి కార్యాలయ ఆవరణలో ప్రత్యేక అధికారి అధ్యక్షతన సాదరణ గ్రామ సభను గురువారం నిర్వహించారు. ఈ గ్రామసభలో భాగముగా గ్రామములోని పారిశుధ్య నిర్వాహణ,మంచినీటి సరఫరా,వీధి దీపములపై చర్చిండం జరిగింది. అయితే ఎప్పుడో నిర్మించిన వాటర్ ట్యాంక్ శిథిలావస్థకు చేరిందని, నీళ్ల కారడం వల్ల నీటిసరఫరా సక్రమంగా జరగడం లేదని గ్రామం లో నీటికి ఇబ్బందులు పడుతున్నారని, నీటి సమస్యను వెంటనే పరిష్కారం చూపాలని గ్రామస్తులు గ్రామ పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లారు. అదే విధముగా గ్రామములోని కంపనీ, చికెన్ సెంటర్స్ పన్ను బకాయలు వసూలు చేయాలనీ, బతుకమ్మ,దసరా పండుగలను పురస్కరించుకొని గ్రామంలో తగిన ఏర్పాట్లు చేయుటకు గాను, గ్రామములోని అంతర్గత రోడ్లు శిథిలావస్థకు చేరాయని వాటికి మరమ్మత్తులు చేయాలని అదే విధంగా ,సైడ్ కాలువలు అసంపూర్తిగా ఉండటంతో డ్రైనేజీ నీళ్ళ రోడ్ల మీదనుండి పడుతున్నాయని, కల్వర్టులు కూలి పోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వాటిని పక్కగా నిర్మించాలని కోరారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఉన్న శిథిలమైన వాటర్ ట్యాంక్ ని తొలగించి నూతన ట్యాంక్ నిర్మాణం చేయుటకు గాను తగిన నిధులతో అభివృద్ధి చేయుటకు గాను గ్రామ సభ ద్వారా ఏకగ్రీవముగా తీర్మానించి ఆమోదించనైనది. ఇట్టి గ్రామసభకు వివిధ పార్టీల నాయకులు,మహిళలు,ప్రజలు పాల్గొన్నారు.



## మొండ్యాలతోగు వద్ద గుర్తుతెలి యని మృతదేహం

**కొండపర్తి గ్రామస్తుల ద్వార పోలీసులకు సమాచారం**

**వారంరోజులుగ మండలకేంద్రంలో రోడ్డు వెంబడి కనపడేది**

**మతిస్థిమితం లేకుండ ఉండే వాడని ప్రజలు తెలిపె**

**ఇసుకలారీలపై కనిపించెదని మరికొందరు**

మేడారం ప్రభాతవార్త



మండలకేంద్రమైన తాడ్వాయికి సమీపంలోని మొండ్యాలతోగు రోడ్డుపక్కన ఓమృతదేహం కనిపించినట్లు ప్రయణికులు తెలిపారు. అంతెకాకుండా కొండపర్తి గ్రామస్తులు అడవి ఉత్పత్తుల సేకరణ కోసం అడవిలో తిరిగి రోడ్డుకు రాగా రోడ్డువెంబడి ఓవ్యక్తి పడి ఉండటాన్ని గమనించి నట్లు, తాడ్వాయికి నిత్యవసర సరుకుల కోసంవచ్చిన వాల్లు ఇక్కడివాల్లతో అనడంతో ఈవిషయం మండల కేంద్రంలో వైరల్ అయింది. మృతిచెంది పిచ్చిమొక్కల్లో పడి ఉన్నట్లు తెలిపారు. కొద్దరోజుల కిందట కొండపర్తిరోడ్డు వెంబడి తిరుగుతు కనిపించినట్లు తెలిపారు. అంతకు ముందురోజుల్లో తాడ్వాయిలో కూడరోడ్డువెంబడి తిరుగుతు కనిపించినట్లు అనుకుంటున్నారు. ఇసుకలారీలలో పనిచేసి ఉంటాడనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. ఏది ఏమైనప్పటికి ఏ తల్లికన్న బిడ్డొ అడవి తల్లి ఒడిలో ప్రాణాలు వదిలెను అని తెలిసిన వారంతా నోచ్చుకుంటున్నారు. ఆహారం నీల్లులేక ఎండతీవ్రత వలన ప్రాణాలు వదిలినట్లున్నాడు. అనిపలువురు అంటున్నారు. ఏరాష్టానికి చెందిన వ్యక్తినో అయె పాపం అని అంటున్నారు. ఎవరికైన తెలిస్తె 8712670088 కు తెలపాలని సూచించారు

## రాష్టస్థాయి ప్రతిభ పోటీల్లో కాటా పురం హైస్కూల్

**అన్నిపోటీల్లో విద్యార్థులు ముందంజలో**

**విద్యార్థులను సన్మానించిన జిల్లావిద్యాశాఖ అధికారి**

**ఎందులోనూ తీసిపోకుండా విద్యారథులు ప్రభంజనమె**

మేడారం ప్రభాతవార్త



మండల స్థాయినుంచి రాష్టస్థాయిలో నిర్వహించే ఏ ఆటల్లో తీసిపోకుండా గెలుపెలక్షంగ వస్తున్నారు మండలం లోని కాటాపురం హైస్కూల్ విద్యార్థులు ఇటీవాల నిర్వహించిన ప్రతిభపోటీల్లో పోల్గొని ప్రథమస్థానంలో నిలుస్తున్నారు. ఎనిమిది మంది విద్యార్థులు రాష్టస్థాయిలో నిర్వహించిన పోటీలో హజరయ్యారు 18 హైస్కూల్స్ కుచెందిన విద్యార్థులు ఈపోటీల్లో పాల్గొని విజయం సాదించారు. రాష్టస్థాయిలో గెలుపొంది పైస్తాయికి వెల్లినట్లు తెలిపారు జిల్లా అధికారులంతా ఈవిద్యార్థులను చూసి అబ్బురపోయారు. రాష్టస్తాయిపోటీల్లో కాటాపురం హైస్కూల్ విద్యార్థుల ప్రభంజనం జిల్లోనె కాకుండా రాష్టంలో కీర్థి,ప్రతిష్టలు వస్తున్నాయి. జిల్లాకలెక్టర్ ఈవిద్యార్థులు పై ఉన్నతమైన పోటీలకు వెల్లెందుకు ప్రోత్సాహం చేయాలని కోరుతున్నారు. హైస్కూల్ హెడ్మాస్టర్ బాణాహసుధాకర్, సక్రునాయక్, వ్యాయమ ఉపాద్యాయులు, ప్రతిభశిక్షణ ఇచ్చిన మిగతా ఉపాద్యాయులకు పలుగ్రామాల ప్రజలు అభినందనలు తెలుపుతున్నారు. చదువులోనె కాకుండా ఆట,పాటలు, ప్రతిభపోటీల్లో కాటాపురం హైస్కూల్ కుపేరు,కీర్థులు వస్తున్నాయి. ఈహౌస్కూల్ లో అమెరికా రవి విద్యార్థులను ప్రతీభవంతులుగా ఎదిగేందుకు విజ్ఞానం వచ్చేందుకు ల్యాబ్ ట్యూబ్ లు సాయం చేశారు. ఆయన మేలు ఎన్నటికి మరచిపోలేమని హైస్కూల్ విద్యార్థులు, ఉపాద్యాయులు అంటున్నారు.




## పీర్ల కృష్ణ బాబు కి సన్మానం

వెంకటాపురం ప్రభాత వార్త,



వెంకటాపురం మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో గురువారంఆదివాసి ఉపాధ్యాయ సంఘాలైన టిఎస్ఏటిఎఫ్, ఏటిప ఆధ్వర్యంలో జిల్లా టాస్,ఉల్లాస్ జిల్లా కోఆర్డినేటర్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన పీర్ల కృష్ణ బాబు దంపతులను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రాష్ట్ర ఏటీఎఫ్ నాయకులు కోరం సంతోష్ కుమార్ మాట్లాడుతూ కృష్ణ బాబు చిన్ననాటి నుంచి సేవా దృక్పథంతో ఉండేవారని, ఉన్నత చదువులు చదివి, ఎంతో కష్టపడి ఉద్యోగం సాధించి ఈరోజు జిల్లా స్థాయి పదవికి ఎంపికైనందుకు సంతోషం వ్యక్తం చేశారు. అలాగే ఏజెన్సీ ప్రాంతంలోని వయోజన విద్యను బలోపేతం చేసి సంపూర్ణ అక్షరాస్యత జిల్లాగా తీర్చుదిద్దాలని ఈ సందర్భంగా కోరడం జరిగింది. ఏటిప రాష్ట్ర నాయకులు పసుల సూర్యనారాయణ మాట్లాడుతూ మారుమూల ప్రాంతమైన వాజేడు మండలం నుంచి ఉపాధ్యాయ వృత్తిలోకి వచ్చి, అంచలంచలుగా ఎదుగుతూ ఈరోజు జిల్లా స్థాయి పదవి స్వీకరించినందుకు హర్షం వ్యక్తం చేశారు. అలాగే తాను ఎలా కష్టపడి పైకి ఎదిగారో, అదేవిధంగా ఏజెన్సీ ప్రాంత అభివృద్ధికి అంతే సహకరించాలని కోరడం జరిగింది. పదవి స్వీకరణ గ్రహీత అయిన పీర్ల కృష్ణ బాబు మాట్లాడుతూ ఆదివాసీ ఉపాధ్యాయుడినైన నన్ను జిల్లా స్థాయి టాస్, ఉల్లాస్ కోఆర్డినేటర్ గా ఎంపిక చేసినందుకు చాలా సంతోషంగా ఉందని, ఆదివాసి ఉపాధ్యాయ సంఘాలు నా ఎదుగుదలను గుర్తించి సన్మానించడం చాలా ఆనందాన్ని ఇచ్చిందని, ఆదివాసి ఉపాధ్యాయుడిగా నాకు చాలా సంతోషం కలిగిందని చెప్పడం జరిగింది. అలాగే ఈ పదవి స్వీకరించినందుకు నాకు బాధ్యత పెరిగిందని, నా సాయశక్తుల కష్టపడి సాధ్యమైనంత వరకు ఏజెన్సీ ప్రాంత వయోజన విద్యను బలోపేతం చేయడానికి కృషి చేస్తానని సభాముఖంగా తెలియజేయడం జరిగింది. ఏ టి ఎఫ్, ఏటిప రాష్ట్ర, జిల్లా, మండల సభ్యులు బొగ్గుల లక్ష్మయ్య, బోదెబోయిన పరమేశ్వరరావు, చిరంజీవి, జజ్జరి నాగేశ్వరరావు, ఇందిరా దేవి, నాగమణి, శిల్ప, భుజంగరావు, రాంబాబు, రామ్మూర్తి, శాంత కుమార్, నాగరాజు, విజయలక్ష్మి, టి. విజయలక్ష్మి, సుధాకర్, సర్వేష్ , గణేష్ , మోనిక , నరసింహారావు, శైలజ పాల్గొన్నారు.

## నేటి నుంచి,పసర ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేక వైద్య శిబిరాలు

**గ్రామస్తులు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి**

**పసర డాక్టర్ మధు**

గోవిందరావుపేట ప్రభాతవార్త



పసరప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో, ప్రభుత్వ వైద్య నిపుణులచే వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు డాక్టర్ మధు గురువారం నాడు తెలిపారు. శుక్రవారం దంత వైద్యులు దంత సమస్యలను చూస్తారని, 22వ తేదీ సోమవారం నాడు ఎం.డి.జనరల్ ఫిజీషియన్ వైద్యులు ఆరోగ్య కేంద్రంలో పలు ఆరోగ్య సమస్యలపై చూస్తారని, అలాగే 23వ తేదీ మంగళవారం గైనకాలజిస్ట్ స్త్రీల వైద్య నిపుణులు స్త్రీల సంబంధిత సమస్యలపై చూడడం జరుగుతుందన్నారు. 29వ తేదీన సోమవారం పిల్లల వైద్య నిపుణుచే సంబంధించిన సమస్యలపై వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు డాక్టర్ మధు తెలిపారు. కావున పసర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న, ఏ.ఎన్.ఎం.లు ఉప కేంద్రాలు, సబ్ సెంటర్ రెండవ ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు మీ పరిధిలో ఉన్న అందరికీ పైన ఉన్న తేదీలలో అనారోగస్తులను ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పంపించాలని,పసర గ్రామస్తులు ఈ వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ మధు కోరారు.

# కస్తూర్బా బియ్యంపై జిసిడిఓ విచారణ

## పంచనామా నిర్వహించిన సిఎస్ డిటి విద్యార్థి సంఘాల ఆందోళన

*గూడూరు, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త*

మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న కస్తూర్బా బాలికల గురుకులంకు చెందిన బియ్యం అక్రమంగా బయటకు తరలించిన సంఘటనపై జిసిడిఓ విజయకుమారి గురువారం విచారణ జరిపారు. అదేవిధంగా సివిల్ సప్లయ్స్ డిటి సత్యనారాయణ కూడా ప్రభుత్వ బియ్యం నిల్వ ఉంచిన ఇంటి యజమాని, గురుకులం ఎస్ఓల వాంగ్మూలాలు తీసుకున్నారు. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కస్తూర్బా గురుకులాన్ని సందర్శించిన జిసిడిఓ బియ్యం తరలింపు సంఘటనపై ఎస్ఓను, వర్కర్లను, బియ్యం తీసుకువెళ్లిన వ్యక్తిని వేరువేరుగా విచారించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ వీరందరి నుండి సేకరించిన వాంగ్మూలాల ప్రకారం జిల్లా విద్యాధికారికి తన నివేదికను అందజేయడం జరుగుతుందని, బియ్యం అక్రమ తరలింపుకు భాధ్యులైన వారిపై శాఖాపరమైన చర్యలు తప్పవని అన్నారు. ఈనెల 17న కొత్తగూడ ఎంఎల్ఎస్ పాయింట్ నుండి కస్తూర్బా గురకులానికి 72 బస్తాల సన్నబియ్యం రాగా ట్రాక్టర్‌లో వాటిని తరలించిన వ్యక్తి అందులో నుండి 10 బస్తాలను ఇప్పలతండాలోని తన ఇంటికి తరలించిన వ్యవహారం కొద్ది గంటల్లోనే బయటపడిన విశయం తెలిసిందే. ట్రాక్టర్ కిరాయి కింద ఈ బియ్యం తనకు ఇచ్చారంటూ ఆరోజు స్పష్టం చేసిన సదరు ఇంటి యజమాని ఇస్లావత్ వీరన్న గురువారం విచారణ సందర్భంగా కూడా అదే వాంగ్మూలాన్ని ఇచ్చాడు. అయితే ఆ సమయంలో తాను లేనని, కార్యాలయ పనిమీద జిల్లా కేంద్రానికి వెళ్లానని ఎస్ఓ సునిత విచారణ సమయంలో చెప్పగా అందులో పనిచేసే వర్కర్లు మాత్రం ట్రాక్టర్ నుండి బియ్యం డంప్ చేసి ట్రాక్టర్ బయటకు వెళ్లిపోయే వరకు ఎస్ఓ గురుకులంలోనే ఉన్నారని చెప్పడం గమనార్హం! విచారణ సమయంలో ఎవరికి వారు ఈ సంఘటన నుండి తప్పించుకునే విధంగా వ్యవహరించిన తీరు ఆశ్చర్యానికి గురిచేసింది. ఎస్ఓ, వర్కర్లు, వాచ్‌మన్ గురుకులంలో ఉండగానే గురుకులానికి వచ్చిన బియ్యంలో పది బస్తాలు వారికి తెలియకుండా అదే ట్రాక్టర్‌లో బయటికి తరలించడం ఎలా సాధ్యమైందన్నది ప్రశ్నార్థకంగా మారింది. ఎంఎల్ఎస్ పాయింట్‌కి వెళ్లి బియ్యం ట్రాక్టర్‌లో గురుకులానికి తరలించింది కూడా ఒక వర్కర్ కావడం విశేషం. అయితే బియ్యంకు సంబంధించి ఆర్ఓ, ట్రక్‌షీట్ ఎస్ఓకు అప్పగించి తన పనికి తాను వెళ్లానని బియ్యం అన్‌లోడ్ అయేంతవరకు లేనని, ఎస్ఓ ఉన్నారని సదరు వర్కర్ కవిత విలేకరులకు తెలిపింది. మరోవైపు ఈ వ్యవహారమంతా తమపై రుద్దే ప్రయత్నం చేస్తున్నారని విచారణాధికారుల ముందే వర్కర్‌లు ఆరోపించారు. ఇదిలా ఉండగా ఇప్పల్‌తండాలో స్వాధీనం చేసుకొని అదే సాయంత్రం ఏపూరు డీలరు వద్దకు తరలించి భద్రపరచిన బియ్యాన్ని శుక్రవారం తిరిగి కొత్తగూడ ఎంఎల్ఎస్ పాయింట్‌కు తరలించడం జరుగుతుందని, తమ విచారణ నివేదికను జిల్లా సివిల్ సప్లయ్స్ అధికారికి అందజేస్తామని డిటి సత్యనారాయణ విలేకరులకు తెలిపారు. ఈ విచారణలో ఎంపిడిఓ సత్యనారాయణ, ఎమ్మీఓ రవికుమార్, డిటి సత్యనారాయణ, ఆర్ఐ భరత్ పాల్గొన్నారు. అదేవిధంగా గురుకులంలో విచారణ సమయంలో కొంతమంది పేరెంట్స్ తో పాటు పలువురు స్థానిక యువకులు ఉన్నారు. బియ్యం అక్రమ తరలింపుకు బాధ్యులపై వెంటనే చర్యలు తీసుకోవాలని వారు జిసిడిఓను కోరారు. ఎస్ఓ సమక్షంలోనే వర్కర్లను, బియ్యం తరలించిన వ్యక్తిని విచారించడం పట్ల వారు అభ్యంతరం వ్యక్తం చేసారు. కాగా విద్యార్థి సంఘాలకు సంబంధించి డిఎస్ఎఫ్ఐ ప్రతినిధి దేవేందర్ కూడా ఇదే డిమాండ్ చేయగా ఆ తర్వాత ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గురుకులం గేటు ముందు ధర్నా నిర్వహించారు. భాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.



## అప్పరాజుపల్లిలో మహిళా వైద్యశిబిరం

*గూడూరు, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త*

మండలంలోని అప్పరాజుపల్లి సబ్‌సెంటర్‌లో స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గురువారం అయోధ్యాపురం పిహెచ్‌సి ఆధ్వర్యంలో మహిళల కొరకు ప్రత్యేక వైద్యశిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో గ్రామానికి చెందిన పలువురు మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణి చేసారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ యమున మాట్లాడుతూ వైద్య శిబిరంలో మహిళలకు 12 రకాల వైద్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. మహిళలకు వచ్చే వ్యాధులు, వ్యక్తిగత రుగ్మతలతో పాటు సీజనల్ వ్యాధులకు సంబంధించి కూడా పరీక్షలు నిర్వహించి మందులు అందజేసినట్లు తెలిపారు. ప్రతి మహిళ వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల శుభ్రతను పాటించాలని వారికి అవగాహన కలిగించినట్లు తెలిపారు. ఈ వైద్యశిబిరంలో వైద్యులు నవత, షిరాజ్, ప్రతిభ, ఎంసిహెచ్‌పిఓ సారంగం, హెచ్ఇఓ లోక్యా, గణేష్, సర్దార్‌బాబు పాల్గొన్నారు.



## ఎస్‌జిఎఫ్ క్రీడలకు బ్రేక్

*గూడూరు, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త*

ఎస్‌జిఎఫ్ క్రీడలకు నిర్వహిస్తున్న మండలస్థాయి క్రీడాకారుల ఎంపిక ప్రక్రియకు గురువారం బ్రేక్ పడింది. గూడూరులోని బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఈ మండలస్థాయి క్రీడాకారుల ఎంపికను రెండు రోజుల పాటు నిర్వహించేందుకు ఈనెల 17న ప్రారంభించారు. కాగా వర్షం కారణంగా మైదానం బురదగా మారడంతో రెండవరోజు గురువారం నిర్వహించాల్సి న క్రీడాకారుల ఎంపిక ప్రక్రియను వాయిదా వేసినట్లు ఎమ్మీఓ రవికుమార్ తెలిపారు. మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థిక్రీడాకారుల నుండి అండర్-17, అండర్-14 విభాగాల్లో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ క్రీడలకు మండల స్థాయిలో ఎంపిక చేసేందుకు ఈ క్రీడలు నిర్వహిస్తున్నారు.

## శివాల మర్రి చెట్టు పున ప్రతిష్టాపన

### భారీ క్రేన్లు,జెసిపిల సహాయం తో మర్రి చెట్టు పునర్జీవం

### ఇచ్చిన మాట నిలబెట్టుకున్న మాజీ ఎంపీటీసీ మధు గౌడ్

*ఐనవోలు,ప్రభాతవార్త*

ఇటీవల అకాల వర్షాల కార ణంగా నేలకొరిగిన ఐనవోలు శివాల మర్రి చెట్టును ఎట్టకేలకు గురువారం పున ప్రతిష్టాపన చేశారు.ఐలోని శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ సమీపంలో గ ల శివాల మర్రిచెట్టు వర్షాల కా రణంగా నేలకొరిగి వేర్లు బయ టపడగా భక్తుల విశ్వాసానికి, ఆధ్యాత్మిక చిహ్నంగా ఉన్నటు వంటి మర్రిని ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు,టెస్కాబ్ చైర్మన్ మా ర్నేని రవీందర్ రావు పరిశీలిం చిన విషయం విధితమే.శివాల మర్రి చెట్టును పున ప్రతిష్టాపన చేస్తానని ఎమ్మెల్యే సమక్షంలో మాజీ ఎంపీటీసీ బొల్లపల్లి మ ధు గౌడ్ ఇచ్చిన మాట ప్రకారం దాదాపు రెండు లక్షల వ్యయం తో మూడు రోజుల పాటు శ్ర మించి భారీ క్రేన్లు,జెసిపిల సహా యం తో తిరిగి శివాల మర్రి చె ట్టును నిలబెట్టి పునర్జీవనం పో శారు.కాగా గతంలో కూడా శి వాల మర్రి దగ్గరికి భక్తులు వె ళ్లేందుకు గాను సిసి రోడ్డు వే యించిన ఆయన మళ్లీ ఇప్పు డు ఇచ్చిన మాటకు కట్టుబడి శివాల మర్రి చెట్టును పున ప్రతి ష్టాపన చేయడం పట్ల గ్రామస్తు లు ఆయనను అభినం దించా రు.ఈ సందర్భంగా శివాల మర్రి పున ప్రతిష్టాపన మహోత్తర కా ర్యక్రమాన్ని తనకు అప్పగించి నందుకు గాను ఎమ్మెల్యే నాగ రాజుకు,సహాయ సహకారాలు అందించిన టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావుకు,స హకరించిన ఆలయ చైర్మన్,అ ధికారులు,గ్రామస్తులకు ఆయ న కృతజ్ఞతలు తెలిపారు.



## గూడూరు వార్త

గూడూరు, కొత్తగూడ, గంగారం, కేసముద్రం

## స్త్రీలు ఆరోగ్యంగా ఉంటే ఇల్లు ఆరోగ్యంగా ఉంటుంది

*గంగారం సెప్టెంబర్ 18 ప్రభాతవా*

గ్తంగారం పి హెచ్ సి వైద్యాధికారి డాక్టర్ ప్రత్యూష ఆధ్వర్యంలో స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ అనే ప్రత్యేక వైద్య శిబిరం గురువారం



నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో గైనకలజిస్ట్ స్త్రీలకు వచ్చే వ్యాధుల కు ,వాళ్లు ఎదుర్కొనే వ్యక్తిగత రోగాలకు ,తదితర రోగాలు ఈ వర్షాకాలంలో కాలానుగుణంగా వస్తున్న వ్యాధులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీచేశారు.ఈ వైద్య శిబిరం లో 12 రకాల వైద్యపరీక్షలు నిర్వహించారు అనంతరం వైద్యాధికారులు సునీత, ప్రత్యూష మాట్లాడుతూ ప్రతి ఒక్క స్త్రీ వ్యక్తిగత పరిశుభ్రత తో ఆరోగ్యంగా ఉండాలని ఇంట్లో స్త్రీలు ఆరోగ్యంగా ఉంటే ఆ ఇల్లు కూడా ఆరోగ్యంగా ఉంటుంది అని సూచనలు ఇచ్చారు. ఈ వైద్య శిబిరం లో జిల్లా ఎంసీడీ పోగ్రామ్ అధికారి నాగేశ్వర్ రావు, స్టాఫ్ నర్సు లక్షి ్మ,, ఫార్మసిస్టు వనజ, సూపర్‌వైజర్ రాణి,మోహన్, ఏఎన్ఎం లు రమాదేవి, నిర్మల ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి సాయం

*కొత్తగూడ సెప్టెంబర్ 18 ప్రభాత వా*

మ్తండలంలోని తాటివారివేంపల్లి శివారు మాసంపల్లి తండాలో అంగోత్ దాల్లి అనారోగ్యంతో మృతి చెందగా అదే తండాకు చెందిన మాజీ ఉప సర్పంచ్ గుగులోత్ సురేష్ నాయక్ బిఆర్ఎస్ పార్టీ తరపున మృతురాలి కుటుంబానికి 4వేల ఆర్థిక సహాయం అందజేశారు.



# ఇందిరమ్మ మోడల్ హౌస్ లను వెంటనే పూర్తి చేయాలి

**వరంగల్ జిల్లా కలెక్టర్ డా, సత్య శారద**

వరంగల్ బ్యూరో,18 సెప్టెంబర్, ప్రభాత వార్త



ఇందిరమ్మ మోడల్ హౌస్ ను నిబంధనల మేరకు నాణ్యతతో త్వరితంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు.గురువారం వరంగల్ జిల్లా దుగ్గొండి ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో నిర్మిస్తున్న ఇందిరమ్మ మోడల్ హౌస్ ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ మోడల్ హౌస్ ఎంత విస్తీర్ణంలో నిర్మిస్తున్నారు, సెట్ బ్యాక్ ఎంత పెట్టారు, ఉపయోగించే మెటీరియల్, క్యూరింగ్ వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందించే నిధులతో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు ఏ విధంగా ఉంటుందో మోడల్ హౌస్ ఉండేలా నిర్మాణం పూర్తి చేయాలన్నారు. జిల్లాలోని ఎనిమిది మండల కేంద్రాల్లో నిర్మిస్తున్న ఇందిరమ్మ మాడల్ హౌస్ పురోగ దశలో ఉన్నాయని, వాటిని వేగవంతంగా పూర్తి చేయాలన్నారు.తహసిల్, ఎంపిడిఓ కార్యాలయాల తనిఖీచేసిన కలెక్టర్..దుగ్గొండి మండలంలోని తహసిల్, ఎంపీడీవో కార్యాలయాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయాల్లో సిబ్బంది హాజరు, ఇతర రిజిస్టర్ లను పరిశీలించారు. ఉద్యోగుల హాజరు బయోమెట్రిక్ ప్రకారం తప్పకుండా జరగాలన్నారు. బయోమెట్రిక్ హాజరు ప్రకారం విధులకు ఆలస్యంగా హాజరైన డిప్యూటీ తహసీల్దార్, ఆపరేటర్లకు షో కాజ్ నోటీసులు జారీ చేయాలని తహసిల్దారును ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ భూభారతి రెవెన్యూ సదస్సులలో స్వీకరించిన ఆర్జీల పరిష్కరణ పురోగతిపై సమీక్షి ంచి, రెవెన్యూ సదస్సులో స్వీకరించిన ఆర్జీలను రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి భూ సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా తహసిల్దార్ కార్యాలయంలో ఉన్న రైతులతో కలెక్టర్ నేరుగా సంభాషించి ఏమైనా సమస్యలు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమాల్లో గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ అధికారి గణపతి, తహసిల్దార్ రాజేశ్వరరావు, ఎంపీడీవో అరుంధతి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## ఖాళీ స్థలాల్లో చెత్త వేయకుండా చర్యలు చేపట్టాలి

**బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్**

**31 వ డివిజన్ న్యూ శాయంపేటలో క్షేత్ర స్థాయిలో శానిటేషన్ నీటి సరఫరా పరిశీలనలు**

వరంగల్ బ్యూరో, 18 సెప్టెంబర్ , ప్రభాత వార్త



నగరంలో ఖాళీ స్థలాల్లో చెత్త వేయకుండా చర్యలు చేపట్టాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు. బల్దియా పరిధి లోని 31 డివిజన్ న్యూ శాయంపేటలో గురువారం కమిషనర్ క్షేత్ర స్థాయి లో శానిటేషన్ నీటి సరఫరా పరిశీలనలలు చేపట్టారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ డివిజన్ లలో చెత్త వాహనాలు వారికి కేటాయించిన ప్రాంతంలో గృహాల నుండి చెత్తను సేకరించాలని ఖాళీ ప్రాంతాలలో చేత్త వేయకుండా నివారించాలని సమయపాలన పాటిస్తూ చెత్త సేకరణ జరపాలని చెత్త సేకరణ క్రమం లో సంబంధిత యాజమాన్యాల సంతకాలు తీసుకోవాలని ఆదేశించిన కమిషనర్ శానిటేషన్ సిబ్బంది రోజు చెత్త సేకరణ చేస్తున్నారా? అని స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం లో ఈ ఈ రవి కుమార్ ఏ ఈ సౌజన్య సానిటరీ ఇన్స్పెక్టర్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## సమాచార నమోదుపై సిబ్బందికి శిక్షణ ఇవ్వండి

**బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్**

**ఐసిసిసి కేంద్రం పనితీరు పై సమీక్షా సమావేశం**

వరంగల్ బ్యూరో, 18 సెప్టెంబర్, ప్రభాత వార్త



ఆప్ లో సమాచార నమోదు పై శానిటేషన్ సిబ్బందికి శిక్షణ ఇవ్వాలని ఐసిసిసి కేంద్ర నిర్వాహకులను బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ ఆదేశించారు. గురువారం బల్దియా ప్రధాన కార్యాలయం లోగల ఐసిసిసి కేంద్రం లో సిబ్బంది నిర్వాహకులతో ఏర్పాటు చేసిన సమావేశం లో కమిషనర్ పాల్గొని సమర్థవంతం గా చేపట్టుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ (ఎస్ డబ్ల్యూ ఎం) జి ఏ ఎస్ ఈ ఇంటిగ్రేషన్ మొబైల్ అప్లికేషన్ (ఆప్) సంబంధిత అంశాల పై కమిషనర్ మాట్లాడుతూ రూపొందించిన రెండు అప్లికేషన్లను కమిషనర్ కు నివేదించగా సంతృప్తి వ్యక్తం చేసిన కమిషనర్ మాట్లాడుతూ బల్లియ పరిధిలో 26, 29 వార్డులను పైలట్ ప్రతిపాదికనే ఎంపిక చేసుకొని ఆయా వార్డుల్లో విధులు నిర్వహించే సానిటరీ ఇన్స్పెక్టర్లు జవాన్లకు అప్ పై సమగ్ర అవగాహన కలిగించి శిక్షణ అందజేయాలని నిర్వాహకులకు కమిషనర్ సూచించారు. అనంతరం ఇంటిగ్రేటెడ్ కమాన్ కంట్రోల్ సెంటర్ నిర్వహణ తీరును నిర్వాహకులను కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం లో ఐసిసిసి ఇంచార్జి తేజస్వి ఐసిసిసి సిబ్బంది నరసింహా నరేష్ రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సమస్యలపై పి ఆర్ ఏ కార్యక్రమం

భీమదేవరపల్లి సెప్టెంబర్ 18 ప్రభాతవార్త:



గట్ల నర్సింగాపూర్ గ్రామంలో ప్రైవేట్ వ్యవసాయ యూనివర్సిటీ విద్యార్థులు గ్రామ సమస్యలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. గురువారం రోజున వ్యవసాయ కళాశాల డి భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో భీమదేవరపల్లి మండలం గట్ల నర్సింగాపూర్ గ్రామంలోని గ్రామ భౌగోళిక స్థితిగతులు, వనరులు, వ్యవసాయ స్థితిగతులు సామాజిక అంశాలు, పశుసంవర్ధక రంగం , రైతుల భూ సమస్యలపై గ్రామ సమస్యలపై సేకరించి చిత్రపటాల రూపంలో ప్రదర్శించారు. పిఆర్ఏ (గ్రామీణ అవగాహన అనుభవాత్మక ) కార్యక్రమం ద్వారా గత మూడు నెలలుగా గ్రామంలో ఉండి రైతులతో అనుసంధానంతో నేర్చుకుంటూ నేర్పిస్తూ విశ్లేషణ పద్ధతుల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి డాక్టర్ శ్రీకర్ రెడ్డి, ఆగ్రోణం ప్రొఫెసర్ శ్రవ్య గ్రామ సమన్వయకర్త కార్తీక్ తో పాటు విద్యార్థులు బి శివాని నవ్య చైతన్య సౌజన్య సుజంజలి సంజన పూజ తదితరులు పాల్గొన్నారు



## జెఎస్ఆర్ పరామర్శ

భీమదేవరపల్లి సెప్టెంబర్ 18 ప్రభాతవార్త :

కొత్త పల్లిలో మృతుడి కుటుంబాన్ని రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు జెఎస్ఆర్ పరామర్శించారు. బుధవారం రోజున ఇటీవల కొత్తపల్లి గ్రామంలో బిజెపి నాయకులు అయిన లక్కిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి హఠాత్ మరణం చెందగా మృతుడి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మృతుడి కుటుంబాన్ని పరామర్శించి కారణాలు తెలుసుకొని అండగా ఉండాలని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి మాచర్ల కుమార్ గౌడ్ రాజు రామచంద్రారెడ్డి ఐలయ్య భద్రయ్య మండల మహేందర్ వంశీ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

## కొత్త ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాలి

**- విద్యతోనే ఉత్తమ భవిష్యత్**

**- ఇన్చార్జి కలెక్టర్ పింకేష్‌కుమార్**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



విద్యతోనే విద్యార్థులకు ఉత్తమ భవిష్యత్ ఉంటుందని, ఈసందర్భంగా కొత్త ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాలని ఇన్చార్జి కలెక్టర్ పింకేష్‌కుమార్ సూచించారు. గురువారం లింగాలఘణపూర్‌లోని మాడల్ స్కూల్‌ను ఇంచార్జ్ కలెక్టర్, డీఈవో పింకేష్ కుమార్ సందర్శించి పరిశీలించారు.ఈసందర్భంగా ఇంచార్జి కలెక్టర్ లైబ్రరీని సందర్శించి బుక్స్‌ను పరిశీలించారు. ఏ విధమైన పుస్తకాలు ఇష్టం అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. లైబ్రరీలోని పుస్తకాలు సెలవుల్లో పిల్లలకు ఇచ్చి, సెలవుల తరువాత బుక్ రివ్యూ చేయించాలని సూచించారు.అటల్ టింకరింగ్ ల్యాబ్‌ను సందర్శించి ఇన్నోవాటివ్ ఆక్టివేటీస్‌ని పరిశీలించి, 8ఉత్తమ ఇన్నోవేషన్స్ వీడియోలను తయారుచేసి పంపవలసిందిగా ఆదేశించారు.ఇంటర్మీడియట్ కెమిస్ట్రీ ప్రాక్టీకల్స్ జరిగే విధానాన్ని పరిశీలించారు.ఉపాధ్యాయులు ఎస్ఎస్‌సీ, ఇంటర్ విద్యార్థులను దత్తత తీసుకుని వందశాతం రిజల్ట్స్ వచ్చేలా చర్యలు తీసుకోవాలని సూచించారు ఏడీ సత్యమూర్తి, ఏఎంఓ శ్రీనివాస్, జీసీడీఓ గౌసియాబేగం, మాడల్ స్కూల్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## 49 వ ఆవిర్భావ దినోత్సవం విజయవంతం చేద్దాం: తెలంగాణ అంబేద్కర్ సంఘం

భీమదేవరపల్లి సెప్టెంబర్ 18 ప్రభాతవార్త:

తెలంగాణ అంబేద్కర్ సంఘం 49 వ ఆవిర్భావ దినోత్సవం విజయవంతం చేయాలని సంఘ నాయకులు కోరారు. గురువారం రోజున ముల్కనూర్అంబేద్కర్ చౌరస్తా వద్ద తెలంగాణ అంబేద్కర్ సంఘం నాయకులు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్ ముఖ్యఅతిథిగా హాజరై ఆవిర్భావ దినోత్సవ కరపత్రాన్ని ఆవిష్కరించిన అనంతరం వారు మాట్లాడుతూ భారత దేశ ప్రజలతో పాటు ప్రపంచ దేశాల కు జ్ఞానాన్ని పరిచయం చేసిన అంబేద్కర్ ఆలోచన విధానాన్ని సంఘం పునాదిగా చేసుకుని భవిష్యత్తు తరాలకు ఆదర్శంగా ఉండాలని పిలుపునిచ్చారు. తెలంగాణ అంబేద్కర్ సంఘం ఏర్పడి 49 సంవత్సరాలు కావస్తున్న సందర్భంగా ఈనెల 21న వరంగల్ లో ఏర్పాటు చేసిన ర్యాలీ ర్యాలీలో పాల్గొని అంబేద్కర్ సంఘ నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మాదుగుల కొమురయ్య మాదుగుల అశోక్ మండల అంబేద్కర్ సంఘం కన్వీనర్ ఎల్తూరి ప్రేమ్ రాజ్ లక్ష్మణ్ సాతుర్ చంద్రమోళి అంబాల చక్రపాణి కొమ్ముల రవి మేక స్వామి వేముల జగదీష్ తదితరులు పాల్గొన్నారు



## ప్రైవేట్ స్కూల్‌లోనే ఆధార్‌లేని విద్యార్థులు..!

### - ప్రధానోపాధ్యాయులు చర్యలు తీసుకోవాలి

### - ఇన్‌చార్జి కలెక్టర్ పింకేష్‌కుమార్

*జనగామ టౌన్, సెప్టెంబరు 18 ప్రభాతవార్త :*

ఆధార్‌లేని విద్యార్థులు ఎక్కువగా ప్రైవేట్ స్కూళ్లలోనే ఉన్నారని, ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ పింకేష్‌కుమార్ ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ నుండి మండల విద్యాశాఖ అధికారులతో జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ పింకేష్ కుమార్ గూగుల్ మీట్ ద్వారా పాఠశాలల ప్రగతిని సంబంధిత విద్యాశాఖ అధికారులతో




సమీక్షించారు. జిల్లా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూ 10వ తరగతి ఫలితాల్లో జిల్లా ప్రథమస్థానంలో నిలుపాలన్నారు. ఆధార్‌లేని విద్యార్థులు ఎక్కువగా ప్రైవేట్ స్కూల్‌లోనే ఉన్నారని, ప్రధానోపాధ్యులు చర్యలు తీసుకోవాలన్నారు. సెలవురోజుల్లో విద్యార్దులను తీసుకెళ్లేందుకు వారి తల్లిదండ్రులు వస్తారని, ఆధార్ పూర్తి చేయించిన తర్వాతనే అనుమతించాలన్నారు. దిక్సూచి ప్రోగ్రాంలోని ప్రతీఅంశంపై విద్యార్థులకు అవగాహన కలిగే విధంగా కృష్టి చేయాలన్నారు. సెలవురోజుల్లో విద్యార్థుల సమయం వృధా కాకుండా పాఠశాలవారిగా ప్రత్యేక ప్రణాళిక రూపొందించుకోవలన్నారు. డిజిటల్ బుక్ పంపిణీ పూర్తి చేయాలని, ఉల్లాస్ కార్యకలాపాలు ప్రారంభించేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. దసరా సెలవుల్లో విద్యార్తులకు పాఠశాల గ్రంథాలయ పుస్తకాలను పంపిణీచేసి వారు సెలవుల్లో చదివే విధంగా ప్రోత్సహించాలన్నారు. అక్టోబర్ మాసం నుండి మధ్యహన్న భోజన పథకం ఆన్‌లైన్ కానున్నదని అందుకు సిద్ధంగా ఉండాలన్నారు. ఐఎఫ్‌పీ బోర్డులను ఉపయోగంలోకి తెస్తామని చెప్పారు. ఈ గూగుల్ మీట్‌లో విద్యాశాఖ ఏ.డి.మూర్తి, ఏ.ఎం.ఓ. శ్రీనివాస్, జిల్లా బాలికల పరిరక్షణ అధికారిణి గౌసియా బేగమ్, నాగరాజు, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## రైతులకు ఇబ్బందిపడకుండా యూరియా నిల్వలు

### - ఇన్‌చార్జి కలెక్టర్ పింకేష్‌కుమార్

*బచ్చన్నపేట, సెప్టెంబరు 18 ప్రభాతవార్త :*

రైతులు ఎవరూ ఇబ్బందిపడకుండా సరిపడే యూరియా నిల్వలను ఉన్నాయని ఇంచార్జ్ కలెక్టర్ పింకేష్ కుమార్ అన్నారు. గురువారం బచ్చన్నపేట మండలకేంద్రంలోని ప్రాథమిక సహకార సంఘాన్ని ఇంచార్జ్ కలెక్టర్ పింకేష్‌కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. భౌతిక నిల్వలతోపాటు స్టాక్ రిజిస్టర్, రైతువారి సేల్ రిజిస్టర్ను ఇంచార్జ్ కలెక్టర్ పరిశీలించారు. క్రౌడ్ కాకుండా రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా సక్రమంగా యూరియా పంపిణీ చేయాలన్నారు. ఇప్పటివరకు బచ్చన్నపేట మండలంలోని తొమ్మిది కేంద్రాల ద్వారా, సబ్ సెంటర్ల ద్వారా రైతులందరికీ యూరియా సరఫరా చేయడం జరుగుతుందన్నారు. బచ్చన్నపేట మండలానికి ఇప్పటివరకు వివిధ డీలర్ల ద్వారా 848 మెట్రిక్ టన్నుల యూరియా రైతులకు సరఫరా జరిగిందన్నారు. ఈ సెప్టెంబర్ మాసానికి గాను బచ్చన్నపేట మండలానికి 270మెట్రిక్ టన్నుల యూరియా అవసరానికి గాను ఇప్పటివరకు 198 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా అయ్యిందన్నారు. అనంతరం ఎంపీడీఓ కార్యాలయాన్ని ఇంచార్జ్ కలెక్టర్ పింకేష్ కుమార్ సందర్శించి ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీన్, ఇందిరమ్మ ఇళ్ల గురించి సంబంధిత అధికారులతో సమీక్షించి వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీపీవో స్వరూప, తహసీల్దారు రామనుజచారి, మండల వ్యవసాయ అధికారి విధ్యాకర్ రెడ్డి, పిఏసిఎస్ సిఈవో బాలస్వామి, ఏఈఓలు పాల్గొన్నారు.



## దుర్గమ్మ గుడి ఆలయం స్థలం ఆక్రమిస్తే ఊరుకోం..

### - తహసిల్దార్‌ను కలిసిన గ్రామస్తులు

*బచ్చన్నపేట, సెప్టెంబరు 18 ప్రభాతవార్త :*

బచ్చన్నపేట మండలకేంద్రంలోని బచ్చన్నపేట ప్రధాన రహదారి పోలీస్టేషన్ ఎదుట ఉన్న దుర్గమ్మ ఆలయంకు సంబందించిన భూమిని ఎవ్వరూ ఆక్రమించాలని చూసినా ఊరుకోమని బచ్చన్నపేట గ్రామ ప్రజలు, మాజీ ప్రజాప్రతినిధులు, అన్ని పార్టీల నాయకులు గురువారం తహసిల్దార్ రామానుజాచారీని కలిసి స్పష్టం చేశారు. దుర్గమ్మ ఆలయంకు సంబందించిన భూమికి పట్టాదారు పాసుపుస్తకం ఉందని, గతంలో కొందరు



ఆ భూమిని కొట్టేయాలని చూస్తే అన్ని పార్టీలు, పాత్రికేయుల ఆధ్వర్యంలో పోరాటం చేశామని, తిరిగి ప్రయత్నిస్తున్నట్లు తెలిసిందని వారు వెల్లడించారు. అధికారులు ఏమైనాతప్పు చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. ఈ విషయమై తహసిల్దార్ రామానుజాచారీని వివరణ కోరగా గ్రామానికి చెందిన ముస్లీంలు తమకు ఆ భూమిలో ఎకరం వస్తుందని ధరఖాస్తు పెట్టుకున్నారని, గ్రామప్రజలను ఆడిగితే మూడెకరాల భూమి దుర్గమ్మ ఆలయంకు చెందిందే అని చెప్పారని, రెండు వర్గాలతో వివరాలను సేకరించామని ఆయన వెల్లడించారు. అందుకే గ్రామంలోని అన్నిపార్టీల నేతలను గ్రామ పంచాయతీ కార్యదర్శి ద్వార పిలిపించామని తెలిపారు. ఈ విషయం ఉన్నత అధికారులకు తెలియజేస్తామని ఆయన అన్నారు. సమావేశంలో ఆర్ఐలు వంశీకృష్ణ, మునావర్, సిబ్బంది యాకన్న, కాంగ్రేస్, బీఆర్ఎస్, బీజేపీ, సీపీఎం పార్టీల నేతలు నల్లగోని బాలకిషనౌడ్, ఆల్వాల ఎల్లయ్య, వడ్డేపల్లి మల్లారెడ్డి, కొండి వెంకట్ రెడ్డి, దొంతుల చంద్రమోళి తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛతయే మన నినాదం.. ఆరోగ్యమే అన్నింటికన్నా ప్రధానం

### - ఇన్‌చార్జి కలెక్టర్ పింకేష్‌కుమార్

*బచ్చన్నపేట, సెప్టెంబరు 18 ప్రభాతవార్త :*

ఈనెల 17నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు నిర్వహిస్తున్న స్వచ్ఛతా హీ సేవ-2025 పక్షోత్సవాలలో భాగంగా బచ్చన్నపేట మండలకేంద్రంలో నిర్వహించిన స్వచ్ఛతాహీ సేవ కార్యక్రమాల్లో ముఖ్యఅతిథిగా ఇంచార్జ్ కలెక్టర్ పింకేష్‌కుమార్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఇంచార్జి కలెక్టర్ పింకేష్‌కుమార్ బచ్చన్నపేట ప్రధానకూడలిలో విద్యార్థులు, మహిళా సంఘ సభ్యుల, గ్రామ ప్రజలచేత మానవహారం, ర్యాలీ, స్వచ్ఛ ప్రతిజ్ఞ నిర్వహించి తదనంతరం జిల్లా పరిషత్ హైస్కూల్లో సుమారు 600మందితో శ్రమదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ కలెక్టర్ పింకేష్‌కుమార్ మాట్లాడుతూ స్వచ్ఛతయే మన నినాదం.. ఆరోగ్యమే అన్నింటికన్నా ప్రధానం అన్నారు. అందుకు ప్రతీ ఒక్కరూ స్వచ్ఛత పాటించాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని పిలుపునిచ్చారు. పాఠశాలలో స్వచ్ఛతపై నిర్వహించిన రంగోళి, చిత్రలేఖనం పోటీలను తిలకించి విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. కార్యక్రమంలో డీపీవో స్వరూప, తహసీల్దారు రామనుజాచారి, డిసి ఎస్‌బి ఎం.కర్ణాకర్, ఎంపీడీఓ మమతబాయ్, ఎంపీవో మల్లిఖార్జున్, ఎపిఎం రవి, ఎపివో కృష్ణ, ఆర్ఐ వంశీ, సిసిలు విజయలక్ష్మి, నర్సింహులు, తిరుమల, సదానందం, మహిళ సంఘాలు తదితరులు పాల్గొన్నారు.



# జనగామ వార్త

## కర్రె నరేష్ ను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

*బచ్చన్నపేట, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త :*

కాంగ్రెస్ నాయకుడు కర్రె నరేష్ ను కాంగ్రెస్ పార్టీ నాయకులు



పరామర్శించారు. బచ్చన్నపేటకు చెందిన కాంగ్రెస్ నాయకుడు కర్రె నరేష్ గుండె ఆపరేషన్‌తో పాటు వెన్నుపూస ఆపరేషన్ చేయించుకుని అనారోగ్యంతో బాధపడుతున్న సందర్భంగా అతని ఇంటికి వెళ్లి పరామర్శించిన అతని ఆప్తులు బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అల్వాల ఎల్లయ్య, కొడవటూర్ దేవస్థాన డైరెక్టర్ మొద్దు భాస్కర్, బచ్చన్నపేట మండల యువ నాయకులు కళ్లెం రమేష్, బొట్టు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవోను కలిసిన మాజీ ఎంపీటీసీల ఫోరం..

*బచ్చన్నపేట, సెప్టెంబరు 18 ప్రభాతవార్త :*

నూతన ఎంపిడివో బాధ్యతలు చేపట్టిన మమత బాయిని మాజీ



ఎంపిటిసిల ఫోరం సభ్యులు మరియా మర్యాదపూర్వకంగా కలిసి శాలువాకప్పి సన్మానించారు. మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు దూడల కనకయ్య గౌడ్, మాజీ ఎంపీపీ నాగజ్యోతి కృష్ణంరాజు, మాజీ ఎంపిటిసి సభ్యులు, నాయకులు వేణు, గూడెపు లతశ్రీ, తిరుపతి, గుర్రాల లలిత, నర్సిరెడ్డి, మామిడి అరుణ, ఐలయ్య, సిద్దిరాములు, మాజీ కోఆప్షన్ సభ్యుడు షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

## 20న ఉచిత మెగా వైద్య శిభిరం

*తరిగొప్పుల, సెప్టెంబరు 18 ప్రభాతవార్త :*

తరిగొప్పుల మండలకేంద్రంలోని స్థానిక రైతువేదిక భవనంలో 20వ తేదీ శనివారం రోజున భారత ప్రధాని నరేంద్రమోడీ జన్మదిన సేవా పక్షోత్సవాల్లో భాగంగా భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహించబడుతుందని బిజెపి మండలఅధ్యక్షుడు ఆవుల శ్రీనివాస్ గురువారం ప్రకటనలో తెలిపారు. ముఖ్యంగా కంటి సమస్యలు ఉన్నవారికి పరీక్ష చేసి కళ్లద్దాలు ఇవ్వబడునని, గుండె సంబంధిత వ్యాధులకు ఈసీజీ పరీక్షలు నిర్వహించి రక్తపరీక్షలు, బీపీ షుగర్, పరీక్షలు చేయబడునని, కావున తరిగొప్పుల మండలంలోని ప్రజలందరూ ఈ యొక్క సదవకాశాన్ని సద్వినియోగపర్చుకోవాలని కోరారు.

# ఇందిరమ్మ గృహాలు నాణ్యత ప్రమాణాలతో నిర్మాణం చేపట్టాలి

**-కలెక్టర్ సత్యశారద**

దుగ్గొండి, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త

ఇందిరమ్మ గృహాలు నాణ్యత ప్రమాణాలతో నిర్మాణం చేపట్టాలని జిల్లా కలెక్టర్ సత్యశారద అన్నారు. మండల కేంద్రం స్థానిక తహసీల్దార్ కార్యాలయాన్ని గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ఇందిరమ్మ మోడల్ హౌజ్‌ను నిబంధనల మేరకు నాణ్యత ప్రమాణాలతో త్వరగా పూర్తి చేయాలన్నారు. మోడల్ హౌజ్‌ను ఎంత విస్తీర్ణంలో నిర్మిస్తున్నారు. కొలతల వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిర్మాణానికి వాడే మెటీరియల్ క్యూరింగ్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందించే నిధులతో



లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు పూర్తి చేయాలన్నారు. రెవిన్యూ సిబ్బంది వివరాలను హాజరు రిజిస్టర్లను పరిశీలించారు. ఉద్యోగుల హాజరు, బయో మెట్రిక్ హాజరు ప్రకారం విధులకు తప్పకుండా హాజరు కవాలన్నారు. భూభారతి రెవిన్యూ సదస్సులో స్వీకరించిన రైతుల సమస్యలు త్వరగా పూర్తి చేయాలన్నారు. భారీ వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందేలా చేయాలని రైతులు కలెక్టర్‌తో విన్నవించు కున్నారు. రైతులకు యూరియా ఎరువులు అధికంగా అందేలా చేయాలని రైతులు కలెక్టర్‌ను అడిగారు. ఈ కార్యక్రమంలో హౌజింగ్ పీడీ గణపతి, ఎంపిడివో డా.లెక్కల అరుదంతి, ఎంఆర్వో రాజేశ్వర్‌రావు, డిప్యూటి తహసీల్దార్ ఉమారాణి తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## లంబాడి జేఏసీ మహిళ అధ్యక్షురాలుగా బానోతు మంజులబాయి

నర్సంపేట, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త



లంబాడి జేఏసీ కన్వీనర్ డాక్టర్ ఉదయ్ సింగ్ నాయక్ ఆదేశానుసారంగా నియోజకవర్గ కమిటీ లంబాడి జేఏసీ మహిళ అధ్యక్షురాలు బానోతు మంజుల బాయి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. లంబాడి జాక్ డివిజన్ కో కన్వీనర్ వాసు నాయక్,అంగోత్ భద్రయ్య నాయక్,జాటోత్ భీమ్లా నాయక్, భూక్యా జగన్ నాయక్, గుగులోతు కిషన్ నాయక్,సురేష్ నాయక్, దారావత్ సుభాష్ నాయక్,తేజావత్ యాకుబ్ నాయక్,బానోతు రమేష్ నాయక్,భూక్యా రాజేందర్ నాయక్, బానోతు లక్ష్మణ్ నాయక్,జాటోత్ బందారం నాయక్,బానోతు కిషన్ నాయక్, రాము నాయక్,సంతోష్ నాయక్, జాటోత్ చందర్ నాయక్ మరియు విద్యార్థులు మహిళలు పెద్ద ఎత్తున్న పాల్గొన్నారు.

## వచ్చే ఎన్నికల్లో గెలుపు బిఆర్ఎస్‌దే

**-మండల అధ్యక్షుడు బాల్నె**

చెన్నారావుపేట, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త



రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు బిఆర్ఎస్‌దే అని ఆ పార్టీ మండల అధ్యక్షుడు బాల్నె వెంకన్న అన్నారు. మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని లింగగిరి గ్రామంలో గురువారం స్థానిక ఎన్నికల సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల అధ్యక్షుడు మాట్లాడుతూ ప్రజలు ఇప్పటికి బిఆర్ఎస్ వెంటే ఉన్నారన్నారు. అభివృద్ధి, సంక్షేమం, బిఆర్ఎస్‌తోనే సాధ్యం అవుతుందన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చని కాంగ్రెస్‌ను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. గ్రామాల్లో యూరియా కోసం రైతులు పడుతున్న ఇబ్బందులు ప్రభుత్వానికి పట్టడం లేదన్నారు. కాగా కార్యకర్తలు ఐక్యంగా ఉండి గెలుపు కోసం కృషి చేయాలన్నారు.

**గ్రామ కమిటి అధ్యక్షుడిగా కుమార్**

లింగగిరి బిఆర్ఎస్ నూతన గ్రామ కమిటిని ఏకగ్రీవంగా ఏర్పాటు చేశారు. అధ్యక్షులుగా మెడబోయిన కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గట్టు విష్ణు, ప్రధాన కార్యదర్శిగా అనుముల అశోక్, ఉపాధ్యక్షులుగా రాకం వేణు, అధికార ప్రతినిధిగా పరకాల రాజన్న కార్యదర్శిగా జంగిలి శ్రీకాంత్, ప్రచార కార్యదర్శిగా కనుకుల అనిల్, సహాయ కార్యదర్శిగా సప్పిడి శ్యామ్, కోశాధికారిగా నాంపెల్లి శ్రీనివాస్‌లు ఎన్నికయ్యారు. అలాగే యూత్ అధ్యక్షులుగా ఎడంపాక నవీన్‌లు నియమితులయ్యారు. మాజీ ఎంపిపి జక్క అశోక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కొండవీటి ప్రదీప్‌కుమార్, జున్నుతుల మహేందర్‌రెడ్డి, విజయరామరాజు, మండల ప్రధాన కార్యదర్శి మాదారపు శ్రీనివాస్, సాంబయ్య, బోడ మురళినాయక్, రాంపటేల్ తదితరులు పాల్గొన్నారు.

## నిజాయితిని చాటుకున్న కండక్టర్

**-అభినందించిన నర్సంపేట డీఎం ప్రసూనలక్ష్మీ**

నర్సంపేట, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త

తన బస్సులో మర్చిపోయిన ఓ ప్రయాణికురాలి రూ.23 వేల విలువైన స్మార్ట్ ఫోన్ ను తిరిగి అట్టి ప్రయాణికురాలికి అందజేసి నిజాయితీ చాటుకుని అందరికీ ఆదర్శంగా నిలిచాడు. నర్సంపేట డిపోకు చెందిన కండక్టర్ గొలనకొండ వేణు. పూర్తి వివరాల్లోకి వెళితే ఆర్టీసీ నర్సంపేట డిపోకు చెందిన టీఎస్24జడ్‌టీ5473 నెంబర్ గల ఎక్స్ ప్రెస్ అద్దె బస్సు గురువారం ఉదయం నిజామాబాద్ వెళ్లింది. తిరిగి నర్సంపేటకు వస్తున్న క్రమంలో బస్సులో విధులు నిర్వహిస్తున్న కండక్టర్, నర్సంపేట మండలం గురిజాల గ్రామానికి చెందిన గొలనకొండ వేణు, ఈ 213900 తన బస్సులో ఒక ప్రయాణికురాలు సీట్లోనే మెట్ పల్లి నుండి కోరుట్ల బస్టాండ్ వరకు ప్రయాణం చేసి బస్టాండ్ లో దిగుతూ తన విలువైన 23 వేల రూపాయల స్మార్ట్ ఫోన్ ను సీట్లోనే మరిచి పోయింది. ఇటి విషయాన్ని విధులు నిర్వహిస్తున్న కండక్టర్ వేణు డిఎం ప్రసన్నలక్ష్మి కి సమాచారం అందించారు. అంతలోనే సెల్ఫోన్ మర్చిపోయిన ప్రయాణికురాలు కాల్ చేయగా నేను మాట్లాడి బస్సులు పక్క కాపాడు. కరీంనగర్ జిల్లా మెట్పల్లి మండలం వెల్లుల్ల గ్రామానికి చెందిన రామగిరి రమ్య టికెటు ఆధార్ కార్డు ఆధారంగా గుర్తించి డిపో మేనేజర్ ప్రసూనలక్ష్మి ఆదేశాల మేరకు అట్టి ప్రయాణికురాలికి డ్రైవర్ స్వామితో సహా అందించి తన నిజాయితీని చాటుకున్నాడు. ఈ సందర్భంగా డిఎం ప్రసూన లక్ష్మి వేణును అభినందించారు.




## మినీ స్టేడియంలో 69వ స్కూల్ గేమ్స్

**-పీసీసీ సభ్యులు పెండెం రామానంద్**

నర్సంపేట, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త



పట్టణంలోని మినీ స్టేడియంలో 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జోనల్ లెవల్ సెలక్షన్స్‌కు ముఖ్య అతిథిగా టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్ పాల్గొని క్రీడలను ప్రారంభించారు. అనంతరం క్రీడలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షురాలు బత్తిని రాజేందర్, మాజీ కౌన్సిలర్ ఎలకంటి విజయ్‌కుమార్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ కార్యదర్శి చిప్ప నాగ, బీరం భరత్‌రెడ్డి, మంచినీళ్ల నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో దివ్యాంగుల వాహారయాత్ర

నర్సంపేట, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త



ఆర్టీసీ నర్సంపేట డిపో ఆధ్వర్యంలో గురువారం దివ్యాంగుల విహార యాత్ర చేశారు. ఆర్టీసీ నర్సంపేట డిపో టూర్ ప్యాకేజీ లో భాగంగా నర్సంపేట డివిజన్ దివ్యాంగులు వారి కుటుంబ సభ్యులు మల్లూరు హేమాచల లక్ష్మీ నర్సింహా స్వామి దర్శనం, వాజేడు బొగత జలపాతం, మేడారం సమ్మక్క, సారాలమ్మ దర్శనం, లక్నవరం చూసి రాత్రి నర్సంపేటకి చేరుకుంటుంది. ఇంత మంచి సదావకాశం కల్పించి, భోజన సౌకర్యం కూడా కల్పించిన డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మి కి కృతజ్ఞతలు తెలియజేసారు.

## సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కు అందజేత

నర్సంపేట, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త



నర్సంపేట నియోజకవర్గం స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి సహాయ సహకార మేరకు మిడిదొడ్డి మహాలక్ష్మి అనే మహిళకు అనారోగ్యం కారణంగా రూ.52000 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మున్సిపాలిటీ 1వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి లక్కర్స్ రమేష్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొల్లపెల్లి కిష్టయ్య, శ్రీరామ్ శెట్టి రాజు, పట్టణ ప్రచార కార్యదర్శి బిట్ల మనోహర్, మేక వెంకన్న, ఎరుకల రమేష్, బత్తుల శివకృష్ణ, బోళ్ల చిన్న, సోమ వెంకన్న, ఉస్మాన్ రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

# నాటు సార స్థావరాలపై ఆకస్మిక దాడులు

**-ఆరుగురు వ్యక్తులపై కేసు నమోదు**

నల్లబెల్లి, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త

అక్రమంగా నాటుసార తయారు చేయడంతో పాటు విక్రయిస్తున్న పావరాలపై ఎన్ఫోర్స్మెంట్, ఎక్సైజ్ శాఖ, స్థానిక పోలీస్ శాఖ అధికారులు దాడి చేసి ఆరుగురు పై కేసు నమోదు చేసిన సంఘటన వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం నందిగామ రేలకుంట జంట గ్రామాలలో గురువారం చోటుచేసుకుంది. సంబంధిత శాఖ అధికారుల కథనం ప్రకారం. మండలంలోని రేలకుంట నందిగామ జంట గ్రామాలలో అక్రమంగా నాటు సారా తయారు చేయడం తో పాటు విక్రయిస్తున్న విషయాన్ని విశ్వాసనీయ సమాచారంతో గురువారం ఉదయం గ్రామాల్లో ఉమ్మడి వరంగల్ డిప్యూటీ కమిషనర్ అంజన్నరావు ఆదేశానుసారము ప్రత్యేక దాడులు



నిర్వహించడం జరిగిందని వరంగల్ జిల్లా అసిస్టెంట్ ఎక్సైజ్ సూపర్ మెంట్ మురళీధర్, జిల్లా ఎన్ఫోర్స్మెంట్ అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిండెంట్ శ్రీనివాస్ రెడ్డి లు పేర్కొన్నారు. సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని ఈ జంట గ్రామాలలో తరచూ నాటు సారా తయారు చేయడంతో పాటు విక్రయిస్తున్నారని పలుమార్లు దాడులు నిర్వహించిన వీరిలో మార్పు రాకపోవడం బాధాకరమన్నారు. దాడులు నిర్వహించిన అనంతరం 45 లీటర్ల నాటుసార స్వాధీనం చేసుకొని 1900 లీటర్ల చక్కెర పానకాన్ని ధ్వంసం చేయడం జరిగిందన్నారు. ఈ నాటు సారా తయారీ తోపాటు విక్రయాలకు పాల్పడిన ఆరుగురు వ్యక్తులపై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. మరోమారు ఇలాంటి సంఘటనలకు పాల్పడితే ఎంతటి వారి పై అయినా ఉన్నదానికారుల ఆదేశానుసారము పీడీ యాక్ట్ నమోదు చేసి కఠినంగ వ్యవహరించడం జరుగుతుందన్నారు. ఈ దాడులలో నర్సంపేట ఎక్సైజ్ సీఐ నరేష్ రెడ్డి వరంగల్ రూరల్ టాస్కోర్స్ సిఐ రమేష్ చందర్. ఎన్ఫోర్స్మెంట్ సీఐ నాగయ్య. స్థానిక నల్లబెల్లి ఎస్ఐ వి గోవర్ధన్ ఎక్సైజ్ ఎస్సై రమ, శిరీష, ఆయా శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# లంబాడీల సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక తీజ్ పండుగ

**తీజ్ వేడుకల్లో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర**

**భూపాలపల్లి, సెప్టెంబర్18, ప్రభాతవార్త**



లంబాడీల సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక తీజ్ పండుగ అని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఈరోజు గురువారం ఉదయం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని పెద్దకుంటపల్లి(11వ వార్డు)లో జరిగిన లంబాడీల తీజ్ వేడుకల్లో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు గ్రామస్తులు, పెళ్లికాని యువతులు సాంప్రదాయ నృత్యాలతో స్వాగతం పలికారు. అనంతరం డీజే పాటలకు యువతులతో కలిసి ఎమ్మెల్యే స్టెప్పులేసి సందడి చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ...ఈ తీజ్ పండుగలో పెళ్లికాని యువతులు ఆట పాటలతో ఆనందంగా పాల్గొనడం మన ఆచారాలు, విలువలను భావితరాలకు తీసుకువెళ్తుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం లంబాడీ కులస్తుల అభివృద్ధి కోసం పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని, లంబాడీలకు అన్ని రంగాల్లో ప్రాధాన్యం కల్పించేందుకు కృషి చేస్తుందని తెలిపారు. తీజ్ వంటి పండుగలు సామాజిక ఐక్యతకు, సాంస్కృతిక పరిరక్షణకు దోహదం చేస్తాయని ఎమ్మెల్యే హర్షం వ్యక్తం చేశారు.

## ప్రభుత్వ కనుసన్నల్లో లాభాలు తగ్గించే కుట్ర

**లాభాలు 35 శాతం ఇవ్వకుంటే**

**సింగరేణిని స్థంబింపచేస్తాం**

**బీఎంఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ అప్పాని శ్రీనివాస్**

**భూపాలపల్లి, సెప్టెంబర్18, ప్రభాతవార్త**



సింగరేణి సంస్థ ఆర్జించిన లాభాలను రాష్ట్ర ప్రభుత్వం తక్కువగా చూపేందుకు కుట్ర చేస్తుందని, కార్మికులకు లాభాల విషయంలో అవకతవకలకు పూనుకుంటే సింగరేణి సంస్థను స్థంబింపచేస్తామని సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ (బీఎంఎస్) వర్కింగ్ ప్రసిడెంట్ అప్పాని శ్రీనివాస్ హెచ్చరించారు. భూపాలపల్లి పట్టణంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సింగరేణి సంస్థ గత ఆర్థిక సంవత్సరంలో రూ.4701 కోట్ల లాభాలు ఆర్జించగా యాజమాన్యం కేవలం రు. 2412 కోట్లు మాత్రమే చూపించి కార్మికులకు అన్యాయం చేయాలని చూస్తుందని అరోపించారు. ఈనెల 20 లోపు 35 శాతం లాభాల వాటా చెల్లించని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని ప్రకటించారు. ఈ సమావేశంలో బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ వెలబోయిన సుజేందర్, నాయకులు రేణుకుంట్ల మల్లేష్, రాసకట్ల నర్సింగరావు, ఈర్ల సదానందం, అల్లం శ్రీనివాస్, రఘుపతిరెడ్డి, రాసకట్ల సాగర్, తాండ్ర మొగిలి, సార శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, ఒరం లక్ష్మణ్, రాంచందర్, రాజు, పునిత్‌రావ్, అడప రాజు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## దారి మళ్లిన నిధులు...
## కుంటు పడిన పట్టణ అభివృద్ధి

**నిరసన చేపట్టిన మాజీ ఎంఎల్ఏ**

**భూపాలపల్లి, సెప్టెంబర్18, ప్రభాతవార్త**



భూపాల పల్లి పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ నుండి ఓపెన్‌కాస్టు వరకు నిధులను కేటాయించగా ప్రస్తుత ఎంఎల్ఏ అట్టి నిధులను దారి మళ్లించటం వలన పనులు ఆర్థాంతరంగా నిలిచి పోయాయని ఆరోపిస్తూ మాజీ ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి గురువారం నిరసన కార్యక్రమంను చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ సెంటర్ నుండి ఓపెన్‌కాస్టు వరకు టియుఎఫ్ఐడిసి నిధుల నుడి ఆరు కోట్లు, సిఎస్ఆర్ నిధుల నుండి 4 కోట్లు మంజూరు కాగా అట్టి నిధులతో రోడ్డు విస్తరణ పనులు, సెంట్రల్ లైటింగ్ పనులు బిఆర్ఎస్ ప్రభుత్వం మంజూరు చేసి పనులు ప్రారంభించిందని అన్నారు. నేడు అధికారంలో ఉన్న కాంగ్రేస్ పార్టీ ఎంఎల్ఏ సిఎస్ఆర్ నిధులు 4 కోట్లను ఇతర మండలాలకు తరలించి అట్టి పనులను నిలిపివేయటం జరిగిందని ఆరోపించారు. పట్టణ అభివృద్ధి కోసం బిఆర్ఎస్ ప్రభుత్వం నిధులను విధుల చేయగా అట్టి నిధులను దారి మళ్లించటం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. బిఆర్ఎస్ నాయకులు సెగ్గెం సిద్దూ, మాడ హరీష్‌రెడ్డి, వెన్నంపల్లి కృష్ణమూర్తి, బాషనపల్లి కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## నిర్మాణ పనులకు నిధులు కేటాయించాలి

**భూపాలపల్లి, సెప్టెంబర్18, ప్రభాతవార్త**



భూపాలపల్లి పట్టణంలోని సుభాస్‌కాలనీలో నిర్మిస్తున్న అర్బన్ హెల్త్ సెంటర్‌కు నిధులను కేటాయించాలని 16వ వార్డు మాజీ కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్ జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మను కోరారు. గురువారం నిర్మాణ పనులను పరిశీలనకు వచ్చిన కలెక్టర్‌కు మరిన్ని నిధులను కేటాయించాలని కోరారు. పట్టణంలోని సుభాస్‌కాలనీలో భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణరావు ఆదేశాల మేరకు నూతనంగా ఉపకేంద్రంకు భవనం నిర్మాణ పనులు జరుగుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషినల్ కలెక్టర్ విజయలక్ష్మి, కమీషనర్ బిర్రు శ్రీనివాస్, ఏఈ మానస తదితరులు పాల్గొన్నారు.

## తీజ్ ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ ఎంఎల్ఏ

**భూపాలపల్లి, సెప్టెంబర్18, ప్రభాతవార్త**



భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలోని పెద్దకుంటపల్లి తండాలో గురువారం నిర్వహించిన తీజ్ ఉత్సవాల్లో మాజీ ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి పాల్గొన్నారు. లంబాడీ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక తీజ్ ఉత్సవాలు అని ఈ సందర్భంగా వారితో కలసి ఉత్సాహంగా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అద్యక్షులు కటకం జనార్ధన్, మాజీ చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణి, వైస్ ప్రసిడెంట్ గండ్ర హరీష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలో టిఆర్‌పి ఆవిర్భావ వేడుకలు

**భూపాలపల్లి, సెప్టెంబర్18, ప్రభాతవార్త**



తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆవిర్భావ వేడుకలు పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో గురువారం రవిపటేల్ ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బహుజనుల ఆశాజ్యోతి తీన్మార్ మల్లన్న ఆద్వర్యంలో ఏర్పాటైన తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆవిష్కరించినందున జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో వేడుకలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. పేద బడుగు బలహీన వర్గాలు ఎదురుచూస్తున్న ఈ తరుణంలో పార్టీని జిల్లాలో విస్తరించటం జరుగుతుందని, జండా ఎజండాను ప్రజల్లోకి తీసుకుపోతామన్నారు. తీన్మార్ మల్లన్నను ముఖ్యమంత్రిని చేయటం అణగారిన వర్గాలకు న్యాయం చేయటం కోసం అవతరించిన పార్టీని ప్రజలు ఆశీర్వదించాలని కోరారు.




## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**భూపాలపల్లి, సెప్టెంబర్18, ప్రభాతవార్త**

భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలో శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని అసిస్టెంట్ ఇంజనీర్ విశ్వాస్ రెడ్డి తెలిపారు. జంగేడు సబ్స్టేషన్ పరిధిలో కొత్తగా వేస్తున్న 33 కెవి ఇంటర్ లింకింగ్ లైన్ పనులు చేపడుతున్నందున ఉదయం 8 గంటల నుండి 10:30 గంటల వరకు జంగేడు, ఆకుదారి వాడా, పకీరు గడ్డ, కాకతీయ కాలనీ, వేషాలపల్లి ,భాస్కర్ గడ్డ ,డబుల్ బెడ్ రూమ్, సెగ్గంపల్లి, పెద్దకుంటపల్లి, గడ్డి గాని పల్లి ,కాసింపల్లి, చల్లూరిపల్లి ,బిడ్డల పల్లి గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందన్నారు. కావున విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

## ఇంచార్జ్ ఏపీఎంగా రాజేందర్

**చిట్యాల, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త :**



ఇందిరా క్రాంతి పతం మండల ఇంచార్జి ఏపీఎంగా చిట్యాల కు చెందిన గుర్రపు రాజేందర్ ను జిల్లా అధికారులు నియమించారు. గతంలో ఇక్కడ పనిచేసిన ఏపీఎం మంజుల టేకుమట్ల మండలానికి బదిలీ అయ్యారు. టేకుమట్లలో సీసీగా పనిచేసిన రాజేందర్ ను ఇన్చార్జి ఏపిఎంగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు..ఈ మేరకు రాజేందర్ ఇన్చార్జి ఏటీఎంగా గురువారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా రాజేందర్ కు పలువురు సీసీలు, వివో లు, అభినందనలు తెలిపారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

**చిట్యాల, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త:**



మండల కేంద్రానికి చెందిన పెరుమాండ్ల కృష్ణ(36) ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. గ్రామానికి చెందిన కృష్ణ ద్విచక్ర వాహనంపై ఇంటికి వెళుతున్న క్రమంలో మంగళవారం బైకు అదుపు త ప్పి కింద పడినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. చికిత్స నిమిత్తం హనుమకొండలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ కృష్ణ మరణించినట్లు తెలిపారు. మృతుడికి భార్య పావని , కుమారుడు, కుమార్తె ఉన్నారు. కృష్ణ మృతితో మండల కేంద్రంలో విషాద ఛాయలు అమ్ముకున్నాయి.

## నిర్ధేశిత లక్ష్యాలను సాధించుటకు కృషి చేయాలి

**భూపాలపల్లి, సెప్టెంబర్18, ప్రభాతవార్త**



భూపాలపల్లి ఏరియాలో 2025=26 ఆర్థిక సంవత్సరంలో నిర్ధేశించిన ఉత్పత్తి ఉత్పాదకత లక్ష్యాలను సాధించుటకు కృషి చేయాలని జీఎం సీపీపీ ఏ మనోహర్, జీఎం (యూజీ మైన్స్) రఘురామిరెడ్డి, జీఎం (ఐఅండ్‌పీఎం) మిర్యాల శ్రీహరి అన్నారు. భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్‌రెడ్డి అద్యక్షతన గురువారం వివిధ విభాగాలకు చెందిన అధికారులతో కాన్ఫరెన్స్ హాల్‌లో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరంలో ఆయా గనులు, ఓపెన్‌కాస్టు గనులకు కావల్సిన ఎలక్ట్రికల్ మెషినరీ, సర్వీస్ కెపాసిటర్స్ ప్లాంట్, మిషనరీ పనిముట్లు కావాలసిన సదూపాయాల గుర్తించి పలు సూచనలు, సలహాలు చేశారు. బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలకు అనుగుణంగా పనిచేసి లక్ష్యాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. కలసికట్టుగా పనిచేసి రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి చేసి సంస్థ పురోభివృద్ధికి సహకరించాలన్నారు. ఈ సమీక్షలో ఏజీఎం సిహెచ్ వెంకటయ్య, డిజిఎం చంద్రశేఖర్, ఈఈఅండ్ ఎం నటరాజన్, ఎస్ఓటుజీఎం కవీంద్ర, గ్రూప్ ఆఫ్ ఏజంట్ మాటూరి రవీందర్, ప్రాజెక్టు ఆఫీసర్‌లు శ్యాంసుందర్, బుచ్చయ్య, ఏజీఎం జోతి, సివిల్ ఏజిఎం రవికుమార్, ఈఅండ్ఎం ఏజీఎం ఎర్రన్న, డాక్టర్ పద్మజ ఆయా గనుల మేనేజర్‌లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## బయ్యారం సొసైటిలో జరిగిన అక్రమాలను వెలికితీయాలి

**-మాజీ జెడ్పిటిసి ఆంగోతు బిందు**

బయ్యారం,సెప్టెంబర్18,ప్రభాతవార్త:



బయ్యారం సొసైటిలో జరిగిన అక్రమాలను వెలికితీయాలని మాజీ జెడ్పిటిసి ఆంగోతు బిందు డిమాండ్ చేశారు. గురువారం బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు బానోత్ మురళికృష్ణ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆమె హాజరై మాట్లాడుతూ బయ్యారం సొసైటిని అడ్డాగా చేసుకొని మూల మధుకర్‌రెడ్డి చేయని దందా, చేయని అవినీతి అక్రమాలు లేవని ఆరోపించారు. సొసైటిలో అక్రమంగా ఖాతాలు తెరిపించి లక్షల్లో కాజేశారని అన్నారు. 2021లో 89లక్షల అక్రమాలకు పాల్పడుతున్న విషయాన్ని గమనించి అప్పటి జిల్లా డీసివోకు పిర్యాదు చేసిన అధికారులు పట్టించుకోలేదన్నారు. సొసైటిలో జరిగిన అక్రమాలపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకొని ప్రత్యేక అధికారిని నియమించాలని కోరారు. వెంటనే సొసైటి రికార్డులను స్వాదీనం చేసుకోవాలని ఆలస్యమైతే రికార్డులను తారుమారు చేసే అవకాశం ఉందన్నారు. అక్రమ సొత్తును రికవరి చేయాలని లేనియెడల దశల వారిగా ఉద్యమాలు చేపడుతామన్నారు. ఈ సమావేశంలో గంగుల సత్యనారాయణ, ఏనుగుల ఐలయ్య, లక్ష్మణ్‌నాయక్, జగన్, శ్రీను, జర్పుల శ్రీను పాల్గొన్నారు.

## 23న హమాలీ యూనియన్ మహాసభను జయప్రదం చేయాలి

బయ్యారం,సెప్టెంబర్18,ప్రభాతవార్త:



హమాలీ కార్మికుల సమస్యల పరిష్కారానికై కృషిచేస్తున్న ఆల్ హమాలీ వర్కర్స్ యూనియన్ సిఐటియు అనుబంధం జిల్లా మహాసభ ఈ నెల 23న మహబూబాబాద్‌లో జరుగుతున్నందున హమాలీ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సీఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్, హమాలీ యూనియన్ జిల్లా కార్యదర్శి కుమ్మరికుంట్ల నాగన్నలు గురువారం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా హమాలీ యూనియన్ మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షునిగా వెన్ను మోహన్, ఉపాధ్యక్షులుగా వేముల సోమిరెడ్డి, శ్రీను, ప్రధాన కార్యదర్శిగా పతంగి పురుషోత్తం, సహాయ కార్యదర్శులుగా అప్పయ్య, వీరన్నలు ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. ఈ సమావేశంలో నంబూరి మధు, వల్లాల వెంకన్న, రాము, రాంరెడ్డి, పెంటయ్య, వీరన్న, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## సీతారాంపురం పాఠశాల ప్రధానోపాధ్యాయులు పదవీ విరమణ

మరిపెడ,సెప్టెంబర్18,ప్రభాతవార్త:



సీతారాంపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మందంది రామచంద్రు గత 36సంవత్సరాలుగా సుదీర్ఘకాలం విదులు నిర్వహించి గురువారం పదవీవిరమణ పొందారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో ఉపాధ్యాయ బృందం వారు చేసిన సేవలను కొనియాడారు. భవిష్యత్తులో సమాజం కోసం పనిచేసే అదృష్టాన్ని కల్పించాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా శాలువాతో ఘనంగా సత్కరించారు. అబ్బూరి సునిల్, వెంకటేశ్వరరావు, కీసర రమేష్‌రెడ్డి, లింగాల మహేష్‌గౌడ్,, అర్జున్‌నాయక్, జానకీరామ్, మురళికృష్ణ, మంగిలాల్, కేదారి, రవి, హరి, జహిరుద్దిన్, పవన్, ప్రభాకర్, వెంకటేశ్వరరావు, సందీప్‌లు పాల్గొన్నారు.

## డైలీవేజ్ కార్మికుల సమ్మెకు సిపిఎం,సిపిఐ,బిఆర్ఎస్ మద్దతు

గార్ల,సెప్టెంబర్18,ప్రభాతవార్త:



గిరిజన ఆశ్రమ పాఠశాలలు, హాస్టల్స్‌లో పనిచేస్తున్న డైలీవేజ్, కాంటినింజెంట్ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్, సిపిఐ రాష్ట్ర నాయకులు కట్టెబోయిన శ్రీనివాస్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గంగావత్ లక్ష్మణ్‌నాయక్‌లు డిమాండ్ చేశారు. ఏడురోజులుగా డైలీవేస్ కార్మికులు చేస్తున్న సమ్మెకు గురువారం సంఘీభావం తెలిపారు. జిల్లా గెజిట్ ప్రకారం వేతనాలు పెంచాలని, అధనంగా కార్మికులను నియమించాలని, 10లక్షల వరకు ప్రమాధభీమా చెల్లించాలని, సమ్మెకాలపు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమ్మెలో వీరన్న, సత్యం, నర్సింహరావు, లక్ష్మి, పార్వతి, జానకమ్మ, వెంకటేశ్వర్లు, బాబురావులు పాల్గొనగా, విశ్రాంత ఉద్యోగి శ్రీనివాసరావు సంఘీభావం తెలిపారు.

## అసంపూర్తిగా డ్రైనేజి నిర్మాణం చేసిన కాంట్రాక్టర్

**-ఇబ్బందులు పడుతున్న ప్రజలు**

గార్ల,సెప్టెంబర్18,ప్రభాతవార్త:



మండలంలోని పెద్దకిష్టాపురం గ్రామ పంచాయతీలో 40లక్షలతో 700మీటర్ల పొడవు సైడ్ డ్రైనేజి నిర్మాణం చేపట్టిన కాంట్రాక్టర్ నాణ్యతా ప్రమాణాలు పాటించలేదని అతనిపై చర్యలు తీసుకోవాలని బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు జంపాల శ్రీను డిమాండ్ చేశారు. గురువారం ఆయన మాట్లాడుతూ అసంపూర్తిగా నిర్మించిన సైడ్‌డ్రైనేజితో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు వరద నీరు అవుట్‌ఫీల్డ్‌కు వెల్లకుండా సైడ్ కాలువలోనే నిల్వ ఉండి దోమలకు నిలయంగా మారుతుందని తద్వారా ప్రజలు రోగాలు బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మైబు, పంజా కోటయ్య, ఇసూబ్ తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ టీచర్ కావాలంటూ విద్యార్థుల ధర్నా

బయ్యారం,సెప్టెంబర్18,ప్రభాతవార్త:

బయ్యారం మండలకేంద్రంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో సోషల్ టీచర్ లేక పాఠాలు చెప్పడం లేదని విద్యార్థిని విద్యార్థులు గురువారం ఎంఈవో కార్యాలయం ఎదుట రోడ్డుపై బైటాయించి ధర్నా చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ తాము పదొవ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత సాదించాలంటే భయంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యాసంవత్సరం ప్రారంభం నుండి సోషల్ టీచర్ లేరని పాఠాలు చెప్పకుంటే ఎలా ఉత్తీర్ణత సాదిస్తామన్నారు. జిల్లా కలెక్టర్, డిఈవో స్పందించి సోషల్ టీచర్‌ను నియమించాలని కోరారు. ఈ ఆందోళనలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు

## 20న మినీ జాబ్‌మేళా

మహబూబాబాద్ టౌన్,సెప్టెంబర్18,ప్రభాతవార్త:

జిల్లాలోని నిరుద్యోగ యువతకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఈ నెల 20న జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల సహకారంతో మినీ జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి రజిత గురువారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉదయం 9.30గంటల నుండి జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని 10ప్రముఖ కంపెనీలు పాల్గొని 500ఖాళీలను నేరుగా ఇంటర్వ్యూ నిర్వహించి అభ్యర్థులను ఎన్నుకోవడం జరుగుతుందన్నారు. ఈ జాబ్ మేళాలో ఆక్సిస్‌బ్యాంక్, హిమాలయా వెల్నెస్, టెలిపర్ఫార్మెన్స్, కోటాక్ మహేంద్ర బ్యాంక్, ముత్తుట్ మైక్రోఫిన్, వరుణ్ మోటార్స్ తదితర కంపెనీలు పాల్గొంటాయని తెలిపారు. నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## నేషనల్ మీన్స్ మెరిట్ స్కాలర్‌షిప్‌కై ధరఖాస్తుల ఆహ్వానం

మహబూబాబాద్ టౌన్,సెప్టెంబర్18,ప్రభాతవార్త:

నేషనల్ మీన్స్ మెరిట్ స్కాలర్‌షిప్‌కై ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి దక్షణమూర్తి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 23న జరిగే ఈ స్కాలర్‌షిప్ టెస్ట్‌కు అర్హత కలిగిన పాఠశాలల నుండి ధరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. 2024-25లో ఏడవ తరగతిలో 55శాతం మార్కులు పొందిన వారు, ఎస్సీ,ఎస్టీలు 50శాతం మార్కులు పొందిన వారు అర్హులు అన్నారు. ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసి అక్టోబర్ 6వ తేదీ లోపు జిల్లా కార్యాలయంలో అందజేయాలన్నారు. పూర్తి వివరాలకు ఎసిజిఈ మందుల శ్రీరాములు సెల్:9849761012నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

## గేదెలను ఢీకొట్టిన ఆర్టీసీ బస్సు

**-వ్యక్తి మృతి**

మహబూబాబాద్ టౌన్,సెప్టెంబర్18,ప్రభాతవార్త:



మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలోని ఏటిగడ్డతండా సమీపంలో ఆర్టీసీ బస్సు ఢీకొని గుడిసెల వెంకన్న(50) మృతిచెందిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. పట్టణ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మహేందర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మున్సిపాలిటి పరిధిలోని సుందరయ్య నగర్‌కు చెందిన మృతుడు గుడిసెల వెంకన్న తన గేదెలతో జమాండ్లపల్లి వంతెన నుండి ఇంటికి వెళ్తున్న క్రమంలో గేదెలను నర్సంపేట డిపోకు చెందిన ఆర్టీసి బస్సు ఢీకొట్టగా గేదెలను మెపుతున్న వెంకన్నపై దూడ పడడంతో అక్కడికక్కడే మృత్యువాత పడ్డాడు. మృతున్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

## గౌడసంఘం అధ్యక్షులుగా తోడేటి శ్రీనివాస్

గార్ల,సెప్టెంబర్18,ప్రభాతవార్త:



గౌడసంఘం మండల అధ్యకునిగా తోడేటి శ్రీనివాస్‌ను సంఘం సభ్యులు గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన సంఘం సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. సంఘం అభివృద్ధి కొరకు తనవంతు కృషిచేస్తానన్నారు.

## బెస్ట్ ఎడ్యుకేషన్ ఎక్సలెన్స్ అవార్డు అందుకున్న వైబ్రేట్ అకాడమీ డైరెక్టర్ రాజేందర్ రెడ్డి

సెప్టెంబర్ 18, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ : కేంద్ర మంత్రి గౌరవనీయులైన జి. కిషన్ రెడ్డి గారిచే"బెస్ట్ ఎడ్యుకేషన్ ఎక్సలెన్స్ అవార్డు" అందుకున్న వైబ్రెంట్ అకాడమీ డైరెక్టర్ రాజేందర్ రెడ్డిని టెన్త్ క్లాస్ మిత్ర బృందం ఘనంగా సన్మానించింది. హనుమకొండ పట్టణంలో లెక్చరర్ గా రెండు దశాబ్దాల పాటు విద్యా బోధన చేసి



అనేకమంది విద్యార్థులకు బంగారు భవిష్యత్తును అందించి విద్యారంగంలో సుదీర్ఘ అనుభవం గల చిట్టెటి రాజేందర్ రెడ్డి, కార్పొరేట్ కాలేజీలకు దీటుగా హనుమకొండ పట్టణంలో రాజస్థాన్‌కోటా వారి వైబ్రెంట్ అకాడమీ సంస్థను స్థాపించడం జరిగింది. ఈ కాలేజీలోని విద్యార్థులకు నాణ్యమైన మంచి విద్యను అందించడంతోపాటు, రుచికరమైన, పౌష్టిక ఆహారాన్ని అందిస్తూ స్థాపించిన అనతి కాలంలోనే అనేక మంది విద్యార్థులతో దక్షిణ తెలంగాణాలోనే ప్రముఖ విద్యా సంస్థగా పేరుగాంచింది. విద్యారంగంలో విశేష కృషి చేసినందుకుగాను రాజ్ న్యూస్ వారు రాజేందర్ రెడ్డిని గుర్తించి ఈ విద్యా సంవత్సరంలో" బెస్ట్ ఎడ్యుకేషన్ ఎక్సలెన్స్ అవార్డు" ప్రధానం చేయడం జరిగింది. రాజేందర్ రెడ్డి కి అవార్డు రావడం పట్ల తన చిన్ననాటి మిత్రులైన పదవ తరగతి 1994 95 మిత్ర బృందం గురువారం ఘనంగా సన్మానిస్తూ అభినందించడం జరిగింది. సన్మానించిన వారిలో లావుడియా రాజు నాయక్, రాజేశ్వరరావు, రాజయ్య, రఘుపతి, సత్యనారాయణ , రాజేందర్, శ్రీనివాస్, రవీందర్ రెడ్డి, ప్రభాకర్, మల్లికార్జున్, రవి, రమేష్, తిరుపతి, సుధాకర్, సుల్తాన్, రమేష్, నాగరాజు , రవి , సునీత,సౌందర్య, సునీత తదితరులు పాల్గొన్నారు.

## ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న నగర కాంగ్రెస్ ఉప అధ్యక్షులు వస్కుల.శ్రీను

సెప్టెంబర్18 కాజీపేట్ మండల్(ప్రభాతవార్త) 46 డివిజన్ మడికొండ గ్రామంలో కీ॥శే॥ వస్కుల సంతోష ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలవేసి వారి కుటుంబానికి ఓదార్పు తెలిపిన నగర కాంగ్రెస్ ఉప అధ్యక్షులు వస్కుల శ్రీను ఈ కార్యక్రమంలో 46 వ డివిజన్ మడికొండ గ్రామ పెద్దలు జంభసంఘ అధ్యక్షులు వస్కుఅనంద్, అరురి.రాజు,గద్దం.కుమార్,రసమల్ల .రాజు,రామకృష్ణ ,బొజ్జ.శ్రీనివాస్, వస్కుల.రాజు, రసమల్ల.మల్లయ్య, బత్తుల.కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ జాగ్రత్తలు,ప్రమాధాలపై అవగాహాణ : ఏఈ సింధు

నెల్లికుదురు,సెప్టెంబర్ 18, ప్రభాతవార్త పాఠశాలల్లోని విద్యార్థులు విద్యుత్ పట్ల తీసుకోవల్సిన



జాగ్రత్తలు,నిర్లక్ష్యం వహిస్తే కలిగే ప్రమాధాల గురించి తెల్సుకోవల్సిన అవసరం ఎంతైనా ఉందని స్థానిక నెల్లికుదురు సబ్‌స్టేషన్ విద్యుత్ ఏఈ సింధు సూచించారు.గురువారం మండల కేంద్రంలోని మోడల్‌స్కూల్ విద్యార్థులకు విద్యుత్ జాగ్రత్తలపై అవగాహాణ కల్పించిన అనంతరం పాఠశాలలో మొక్కలను నాటారు.ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు,విద్యార్థులు, విద్యుత్ సిబ్బంది నెల్లికుదురు లైన్‌మెన్ మంగిలాల్,ఏఎల్ఎం ప్రవీణ్,ఏఎల్ఎం హరీష్,విడబ్లు మద్ది వెంకన్న,యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థులకు దుస్తుల పంపిణీ

మహబూబాబాద్ రూరల్ ప్రభాతవా మండలంలోని బ్రాహ్మణపల్లి ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు జిల్లా కేంద్రానికి చెందిన దాత సహకారంతో టి పి టి ఎఫ్ రాష్ట్ర పూర్వ ప్రధాన కార్యదర్శి మైస శ్రీనివాస్, జూలకంటి ప్రభాకర్ చేతుల మీదుగా



గురువారం రెడీమేడ్ దుస్తులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాల ఎహెచ్ఎం ధారావత్ భద్రు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో మైస శ్రీనివాస్, జూలకంటి ప్రభాకర్ లు మాట్లాడుతూ పట్టణానికి చెందిన దాత సహకారంతో మండలంలో కొన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు రెడీమేడ్ దుస్తులు పంపిణీ చేస్తున్నామని అందులో భాగంగానే ఈరోజు బ్రాహ్మణపల్లి పాఠశాలలో దుస్తులు పంపిణీ చేస్తున్నామని అన్నారు. ఈ పాఠశాల వాతావరణం, పిల్లల క్రమశిక్షణ, హాజరు శాతం చాలా బాగుందని అన్నారు. ఈ విధంగా ప్రభుత్వ పాఠశాలలు ఉంటే తప్పకుండా విద్యార్థుల సంఖ్య పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో కూడా ఈ పాఠశాలకు మా వంతు సహకారము అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మహబూబాబాద్ చెందిన దాతకు,పాఠశాలకు వచ్చి దుస్తులు పంపిణీ చేసిన మైస శ్రీనివాస్, జూలకంటి ప్రభాకర్ కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాలకుర్తి మోనిక, మాడిశెట్టి సూర్యప్రకాష్, గొట్టిముక్కల పవన్ రాజ్, రాచకొండ ఉపేందర్, కుప్పం సూర్యతేజ, బానోత్ శంకర్, గిద్దె శృతి, విద్యార్థులు పాల్గొన్నారు...

# తొర్రూరు వార్త

## దివ్యాంగులకు 5శాతం రిజర్వేషన్ అమలుచేయాలి

నెల్లికుదురు,సెప్టెంబర్ 18,ప్రభాత వా ద్రివ్యాంగులకు 5**శాతం** రిజర్వేషన్ అమలుచేయాలలని విహెచ్ పి ఎస్ నాయకులు పెరుమాండ్ల రాజ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్



చేశారు.గురువారం మండలంలోని బ్రాహ్మణ కొత్తపల్లి విహెచ్ పిఎస్ గ్రామ అధ్యక్షుడు మాదగని సుమన్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ....తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న వివిధ పథకాలలో కొరకు అందులో భాగంగా వివిధ పథకాలు రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ ఇండ్లు,కొత్త ఆసరా పింఛన్లు బ్యాక్లాగ్ పోస్టులు,రాజకీయ రిజర్వేషన్ గ్రామపంచాయతీలోనికి వెళ్లడానికి దివ్యాంగులకు ర్యాంపు సౌకర్యం కొరకు ఈరోజు మన గ్రామ పంచాయతీ కార్యదర్శి గారుకు వినతి పత్రం అంద చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో దివ్యాంగులు నల్ల మాస స్రవంతి, రుద్రారపు యాకన్న, రుద్రారపు మహేష్, బొల్లు శోభ,పిట్టల సాలయ్య, పిడుగు హైమా, బెజ్జం కృష్ణ, రాములు, శ్రీశైలం పాల్గొన్నారు.

## ఉద్యమకారులను ప్రభుత్వం ఆదుకోవాలి

నెల్లికుదురు,సెప్టెంబర్ 18, ప్రభాత వా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలకంగా వ్యవహరించిన తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ ఉద్యమకారుల మండల ఫోరమ్ అధ్యక్షులకు మ్మరికుంట్ల మోనేందర్ అన్నారు.గురువారం మండల కేంద్రంలోని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు ఉద్యమకారులు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధనే ధేయంగా నిధులు నీళ్ల నియామకాలు అనే సిద్ధాంతంతో అహర్నిశలు కష్టపడి అనేక రకాలుగా నష్టపోయి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకోవడం జరిగిందన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడి దశాబ్ద కాలం పూర్తయినప్పటికీ ఉద్యమకారులకు ప్రభుత్వాలు న్యాయం చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యమకారుల హక్కుల సాధన కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని రాష్ట్రవ్యాప్తంగా బస్సుయాత్ర నిర్వహించడం జరుగుతుంది. ఈ బస్సు యాత్రలో భాగంగా టియు ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ గారు ఈనెల 20వ తేదీన జనగాం జిల్లా నుండి ప్రారంభమైన బస్సు యాత్ర స్టేషన్ ఘన్పూర్, వర్ధన్నపేట, మీదుగా నెల్లికుదురు మండలానికి చేరుకుంటుంది కావున ఇట్టి బస్సు యాత్రను తెలంగాణ ఉద్యమకారుడు ప్రజా సంఘ నాయకులు మండల ప్రజలందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు గుండా వెంకన్న, పెరుమాళ్ళ పుల్లయ్య, దండెంపెల్లి సైదులు, దాసరి ప్రకాష్, మాదరి ప్రశాంత్, మద్ది వెంకన్న, కొమురయ్య, బీ అశోక్, అలకుంట్ల సాయిలు, ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.



## ఎకరాకు 2 బస్తాల యూరియా అందించాలి

ఇనుగుర్తి సెప్టెంబర్ 18 ప్రభాతవార్త కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి కేటాయించిన ఎనిమిది లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను సరఫరా చేయకుండా కేవలం కొద్ది మొత్తంలో యూరియా ను సరఫరా చేయడం వల్ల మండలం పరిధిలోని రైతులకు సరిపడినంత యూరియా అందకుండా పోతుందని మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి భైరు శ్రీనివాస్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు గురువారం విలేకరుల సమావేశం లో వారు మాట్లాడుతూ ధరణి పోర్టల్ లో ఎంట్రీ కాకుండా ఇప్పటికే రైతు భరోసా, రైతు బీమా, రైతు రుణాలు కోల్పోయారని వారు సాగు చేస్తున్న భూములకు యూరియా అందకుండా ఆందోళన చెందుతున్నారని పట్టా పాస్ బుక్ లేకుండా చాలా మంది రైతులు మండలం లో వున్నారని మండలంలో ప్రస్తుతం పట్టా పాస్ బుక్ సిరియల్ ప్రకారం



ఎకరాలతో సంబంధం లేకుండా ఒక బస్తా యూరియా పంపిణీ చేస్తున్నారని మరి పట్టాలేని వారి పరిస్థితి ఏమిటి అని వాపోయారు అలాగే రెండు మూడు ఐదు ఎకరాల రైతులకు ఒక బస్తా ఇస్తే ఎలా సరిపోతుంది అని వారు ప్రశ్నించారు కేంద్ర ప్రభుత్వం స్పందించి రైతులకు సరిపడా యూరియా అందించాలని ఎకరానికి రెండు బస్తాల చొప్పున యూరియా అందించాలని వారు కోరారు

# కాళోజీ కళాక్షేత్రం లో కాకతీయ నృత్య నాటకోత్సవాలు

*సెప్టెంబర్ 18, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

తెలంగాణ ప్రభుత్వ సంగీత నాటక అకాడమీ ఆధ్వర్యంలో ఈనెల 21 నుంచి రెండు రోజులపాటు కాళోజీ కళాక్షేత్రంలో కాకతీయ నృత్య నాటకోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ప్రముఖ నాట్య గురు, అకాడమీ అధ్యక్షురాలు ఆచార్య డాక్టర్ అలేఖ్య పుంజాల తెలిపారు. తెలంగాణ సాయుధ పోరాట యోధ్యురాలు చాకలి ఐలమ్మ కూచిపూడి నృత్య రూపకం, ఓరుగల్లు చరిత్ర కాకతీయ వైభవం గుర్తు చేస్తూ రాణి రుద్రమ చారిత్రక నాటకం, ప్రజా సాహిత్య కళారూపాలు ప్రదర్శనలు ఏర్పాటు చేసినట్లు గురువారం ఆమె ఒక ప్రకటనలో ఆయా విశేషాలు వివరించారు. 21వ తేదీ మధ్యాహ్నం మూడు గంటలకు డాక్టర్ అలేఖ్య పుంజాల నృత్య దర్శకత్వంలో 30 మంది కళాకారులు చాకలి ఐలమ్మ కూచిపూడి నృత్య రూపకం ప్రదర్శిస్తారు. చాకలి ఐలమ్మ జీవిత చరిత్ర ను కళ్ళ ముందుంచే ఈ నృత్య రూపకాన్ని డాక్టర్ వడ్డేపల్లి కృష్ణ రచించగా సంగీత దర్శకుడు వి.బి. ఎస్.మురళి సంగీతం సమకూర్చారు. 22వ తేదీ సాయంత్రం ఆరు గంటలకు తెలంగాణ డ్రమటిక్ అసోసియేషన్ సదానందం నిర్వహణలో రాణి రుద్రమ నాటకం, అనంతరం గద్దర్ ఫౌండేషన్ సూర్య ఆధ్వర్యంలో ప్రజా సాహిత్య కళా రూపాలు జీవన సంఘర్షణ ప్రదర్శనలు వుంటాయని డాక్టర్ అలేఖ్య పుంజాల వివరించారు. కాకతీయ నృత్య నాటకోత్సవాలను ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ముఖ్య అతిధిగా విచ్చేసి ప్రారంభిస్తారు. తెలంగాణ మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ధనసరి సీతక్క, కొండా సురేఖ పాల్గొంటారు. ఎంపి కడియం కావ్య, ఎమ్మెల్సీలు బండ ప్రకాష్, బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, మేయర్ గుండు సుధారాణి, కుడా ఛైర్మన్ ఇ. వెంకట రామిరెడ్డి తదితరులు హాజరవుతున్నారు. తెలంగాణ సంగీత నాటక అకాడమి తొలిసారి నిర్వహిస్తున్న కాకతీయ సాంస్కృతికోత్సవాలు ఉచిత ప్రవేశం అని కళాభిమానులు పెద్ద ఎత్తున విచ్చేసి దిగ్విజయం చేయాలని డాక్టర్ అలేఖ్య పుంజాల ఆహ్వానిస్తున్నారు.

## పెంగిలి కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల చే నో ప్లాస్టిక్ ర్యాలీ

*ధర్మసాగర్ సెప్టెంబర్ 18 (ప్రభాతవార్త)*

:పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాల (అటానమస్) హనుమకొండ ఎన్ఎస్ఎస్ యూనిట్ 1 ఆధ్వర్యంలో ధర్మసాగర్ మండలం ఉనికిచర్ల గ్రామంలో నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్ లో భాగంగా 6వ రోజు ఉదయం మహర్షి మహేష్ యోగి (ట్రాన్సెం డెంటల్ మెడిటేషన్) అద్భౌతిక లేదా ఆధ్యాత్మిక లేదా పరమాతీత ధ్యానం గూర్చి పి. రమేష్ గురూజీ వివరించి ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల చేత ధ్యానం చేయించారు. తదనంతరం ఉనికిచర్ల గ్రామంలో ఉన్న ప్లాస్టిక్ చెత్తను ఏరివేసి శ్రమదానం చేసి నో ప్లాస్టిక్ ర్యాలీ నిర్వహించి ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని పర్యావరణ కాలుష్యాన్ని నివారించాలని ప్రజలకు అవగాహన కలిగించారు. మధ్యాహ్నం వాలంటీర్లు సామాజిక రుగ్మతలపై నాటికలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ 1 ప్రోగ్రాం అధికారి ఇ. కవిత రామా




రత్నమాల డా వి మమత జీవన్ కుమార్ పి శ్రీదేవి ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.




## కాంగ్రెస్ సేవాదళ్ నియోజకవర్గ అధ్యక్షునిగా తాళ్లపల్లి రాజు

*సెప్టెంబర్ 18, ప్రభాతవార్త హన్మకొండ టౌన్*



:కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ పశ్చిమ నియోజకవర్గ అధ్యక్షునిగా హనువ ుకొండ నగరంలోని వడ్డేపల్లి ప్రాం తానికి చెందిన తాళ్లపల్లి రాజు ను హనుమకొండ జిల్లా సేవాదళ్ అధ్యక్షులు బొచ్చు చందర్ నియ ుమించారు. నియామక పత్రాన్ని పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ తన నియమకానికి సహకరించిన కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి , కాంగ్రెస్ సేవాదళ్ ఉమ్మడి జిల్లాల కార్యదర్శి సుంకరి శ్రీనివాస్ రెడ్డి , హనుమకొండ జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు బొచ్చు చందర్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్న అన్నారు. తను రాష్ట్ర, జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ తీసుకునే కార్యక్రమంలో పూర్తిస్థాయిలో పాల్గొని కాంగ్రెస్ పార్టీకి సేవ చేస్తానని ఆయన అన్నారు.

## నియోజకవర్గ సాధన కోసం కలెక్టర్ కు వినతి

*రామన్నపేట, సెప్టెంబర్ 18 ప్రభాత వార్త.*



నియోజకవర్గ సాధనే లక్ష ్యంగా ముందుకు సాగుతున్న నియోజకవర్గ సాధన సమితి కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ హనుమంతరావు కు 500 మంది తో సంతకాల సేకరణ చేసి మెమోరండం కలెక్టర్ కు గురువారం వినతి పత్రాన్ని అందించారు. కలెక్టర్ స్పందించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి, కేంద్ర ప్రభుత్వానికి, డిలిమిటేషన్ కమిటీకి సిఫారస్ చేస్తానని తెలియజేసినట్లు నియోజకవర్గ సాధన సమితి గౌరవాధ్యక్షులు పోతరాజు శంకరయ్య, అధ్యక్షులు బొడ్డుపల్లి లింగయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సాధన సమితి , ప్రధాన కార్యదర్శి ఎర్ర రమేష్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ వరికల్లు గోపాల్, బొడ్డు శంకరయ్య ,నల్ల నరేందర్ గంగాపురం యాదయ్య ,కూనూరు కృష్ణ, యం.డి ఫజల్, గడ్డం యాదగిరి, నరేందర్, నర్సింహ్మా చారి, యం.డి ఇమామ్, గంగపురం వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు..

# పరిష్కరించకపోతే సమ్మెలో కొనసాగుతాం

## మహిళల ఆరోగ్యానికి ఉచిత వైద్య శిబిరం

*గుండాల, సెప్టెంబర్ 18 ప్రభాత వార్త.*

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వస్థ నారీ – సశక్త్ కుటుంబం అభియానం లో భాగంగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు .ఈ కార్యక్రమాన్ని స్థానిక వైద్యాధికారి డా. ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. శిబిరంలో మహిళల ఆరోగ్య పరిరక్షణ, పోషకాహారం ప్రాముఖ్యత, సురక్షి త ప్రసవాలు, రక్తహీనత నివారణపై విస్తృత అవగాహన కల్పించారు. గర్భిణీ ల కు వైద్య పరీక్షలు చేసి, సరైన సూచనలు అందజేశారు. శిశువుల పోషణ, తల్లిపాల అవసరంపై కూడా వివరించారు. రక్తహీనత నివారణకు అవసరమైన జాగ్రత్తలు సూచించారు. గర్భిణీ ల కు సమగ్ర ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఆహారపు అలవాట్లలో పోషకాహారం అవసరాన్ని తెలియజేశారు. తల్లిపాల ప్రాధాన్యం, శిశు పోషణపై మహిళలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక వైద్య నిపుణులు డా. స్వప్న ,డా.



కౌశిక్ కుమార్ డా. ప్రీతి స్వరూప్ ,సముదాయ ఆరోగ్య అధికారి వెంకటేశం, ప్రజా ఆరోగ్య నర్సు వనజకుమారి, ఆరోగ్య సహాయకుడు రవి, గ్రామ ఆరోగ్య కార్యకర్తలు, ఔషధ నిపుణులు, అంగన్వాడి సేవకులు పాల్గొని శిబిరాన్ని విజయవంతం చేశారు.

## ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ యువజన సమాఖ్య నూతన కమిటీ ఎన్నిక

*భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త:*

పురపాలక కేంద్రంలో కెపీ రమాదేవి ఫంక్షన్ హాల్లో ఆచార్యకొండ లక్ష్మణ బాపూజీ యువజన సమాఖ్య 15వ వార్షిక సర్వసభ్య సమావేశ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మార్కండేయ స్వామి దేవాలయ ఛైర్మన్ సీత సత్యనారాయణ, మాజీ కౌన్సిలర్లు భోగభానుమతి విష్ణు, దేవరాయ కుమార్, తెలంగాణ పద్మ బ్రాహ్మణ పురోహిత సంఘం రాష్ట్ర అధ్యక్షులు రుద్ర పాండురంగ శాస్త్రి, మార్కండేయ స్వామి దేవాలయ మాజీ ఛైర్మన్ కర్నాటి పాండు, మాజీ అధ్యక్షులు రుద్ర శ్రీశైలం, జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయులు చిలువేరు అశోక్ హాజరయ్యారు ఈ సందర్భంగా నూతన కమిటీని కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కోడి బాలరాజ్, గౌరవ అధ్యక్షులుగా తుమ్మ అంబదాసు, ఉపాధ్యక్షులుగా చిట్టిమల్ల ఐలయ్య, కేమ విష్ణుమూర్తి, ప్రధాన కార్యదర్శి సకినాల నాగయ్య, సహాయ కార్యదర్శిగా పూన్న యాదగిరి, మేకం పాండు, కోశాధికారి ఆడపు భాస్కర్, కార్యవర్గ సభ్యులుగా భోగ సత్యనారాయణ, కురివి గోవర్ధన్, గుజ్జ శ్రీనివాస్ ,బడుగు లక్ష్మణ్, భోగ యాదగిరి, పూన్న నాగేశ్వరరావు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## బిజెపి స్వచ్ఛ భారత్ కార్యక్రమం

*బీబీనగర్, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త:*

భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా పార్టీ పిలుపు మేరకు సేవాపక్షం పేరుతో సేవా కార్యక్రమాలు భాగంగా గురువారం రైల్వే బ్రిడ్జిపై రోడ్డు ఇరువైపులా ఎన్నో రోజులుగా పేరుకుపోయిన చెత్తను స్వచ్ఛభారత్ కార్యక్రమం మండల పార్టీ అధ్యక్షులు భువనగిరి సదానందం గౌడ్ సారథ్యంలో మండల సేవాపక్షం కన్వీనర్ రామచందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు ఇంజమూరి ప్రభాకర్, కో కన్వీనర్లు గూడూరు శ్రీనివాసరెడ్డి, రాంపల్లి రేణుక, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కాసుల శ్రీకాంత్ గౌడ్, మండల ఉపాధ్యక్షులు బానోతు బాల్య నాయక్, కార్యదర్శి మహిపాల్, బిట్ల రవి, బ్రహ్మచారి, ఆకుల అఖిల్, పసులాది శ్రీకాంత్, పి. లింగం తదితరులు పాల్గొన్నారు.



## మహిళల ఆరోగ్యానికి ఉచిత వైద్య శిబిరం

*గుండాల, సెప్టెంబర్ 18 ప్రభాత వార్త.*

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వస్థ నారీ – సశక్త్ కుటుంబం అభియానం లో భాగంగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు .ఈ కార్యక్రమాన్ని స్థానిక వైద్యాధికారి డా. ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. శిబిరంలో మహిళల ఆరోగ్య పరిరక్షణ, పోషకాహారం ప్రాముఖ్యత, సురక్షి త ప్రసవాలు, రక్తహీనత నివారణపై విస్తృత అవగాహన కల్పించారు. గర్భిణీ ల కు వైద్య పరీక్షలు చేసి, సరైన సూచనలు అందజేశారు. శిశువుల పోషణ, తల్లిపాల అవసరంపై కూడా వివరించారు. రక్తహీనత నివారణకు అవసరమైన జాగ్రత్తలు సూచించారు. గర్భిణీ ల కు సమగ్ర ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఆహారపు అలవాట్లలో పోషకాహారం అవసరాన్ని తెలియజేశారు. తల్లిపాల ప్రాధాన్యం, శిశు పోషణపై మహిళలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక వైద్య నిపుణులు డా. స్వప్న ,డా. కౌశిక్ కుమార్ డా. ప్రీతి స్వరూప్ ,సముదాయ ఆరోగ్య అధికారి వెంకటేశం, ప్రజా ఆరోగ్య నర్సు వనజకుమారి, ఆరోగ్య సహాయకుడు రవి, గ్రామ ఆరోగ్య కార్యకర్తలు, ఔషధ నిపుణులు, అంగన్వాడి సేవకులు పాల్గొని శిబిరాన్ని విజయవంతం చేశారు.

# నెరవేరిన దశాబ్దాల కల...!

**ఓరుగల్లుకు సెంట్రల్ గవర్నమెంట్ హెల్త్ స్కీమ్ వెల్నెస్ సెంటర్ మంజూరు**

**ఆర్థిక శాఖ నుండి క్లియరెన్స్ ఇస్తు ఉత్తర్వులు**

**ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కి కేంద్ర మంత్రులు మంత్రి జేపీ నడ్డా, కిషన్ రెడ్డి మరియు బండి సంజయ్ కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపిన బిజెపి హనుమకొండ జిల్లా మాజీ అధ్యక్షురాలు రావు పద్మ రెడ్డి**

హన్మకొండ బ్యూరో.సెప్టెంబర్.18.

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు మరియు అవిశ్రాంత ఉద్యోగుల కృషితో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, విశ్రాంతి ఉద్యోగుల దశాబ్దాల కల నెరవేరింది. వరంగల్ మహానగరానికి సెంట్రల్ గవర్నమెంట్ హెల్త్ స్కీమ్ (సి జి హే చ్) వెల్నెస్ సెంటర్ మంజూరైంది. ఈ సెంటర్ ఏర్పాటు కొరకు బిజెపి హనుమకొండ జిల్లా మాజీ అధ్యక్షురాలు శ్రీమతి రావు పద్మ రెడ్డి ఉద్యోగాలతో కలిసి గతంలో కేంద్ర మంత్రివర్యులు శ్రీకిషన్ రెడ్డి కి మరియు బండి సంజయ్ కుమార్‌కి, బిఎల్ వర్మ కి పలుమార్లు వినతిపత్రం సమర్పించి దాని యొక్క అవశ్యకత వారికి వివరించడం జరిగింది. ఈ సందర్భంగా రావు పద్మ రెడ్డి ఒక ప్రకటన విడుదల చేశారు. గత పార్లమెంట్ ఎన్నికల ముందే వెల్నెస్ సెంటర్ ఏర్పాటు కొరకు ఏర్పాట్లు జరిగిన ఎన్నికల నియమావళి అమలులో వుండటంతో దాని యొక్క ఏర్పాటు ఆలస్యం అయ్యింది. ఇటీవల కేంద్ర ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన 22 కేంద్రాలలో వరంగల్ మహానగరానికి ఒకటి మంజూరు అవ్వడం సంతోషదాయకం అని నిన్న అనగా తేదీ : 17.09.2025 నాడు ఆర్థిక శాఖ నుండి కూడా వీటి యొక్క ఏర్పాటుకు మార్గం సుగమం చేస్తూ ఉత్తర్వులు విడుదల చేశారు అని అన్నారు.ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కి, మరియు బిజెపి జాతీయ అధ్యక్షులు, కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి శజేపీ నడ్డా కి, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి మరియు బండి సంజయ్ కుమార్ కు ఓరుగల్లు ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అని అన్నారు. ఇది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు, విశ్రాంత ఉద్యోగులకు ప్రధాని నరేంద్ర మోడీ 75వ జన్మదినం సందర్భంగా ఇచ్చిన బహుమతి అని రావు పద్మ తెలియజేశారు.

## ఇండ్ల నిర్మాణాలు వేగవంతంగా పూర్తిచేయాలి

**- జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ పింకేష్‌కుమార్**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు వేగవంతంగా పూర్తి చేయించాలని జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ పింకేష్‌కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల ప్రగతిని గూగుల్ మీట్ ద్వారా సంబంధిత అధికారులతో కలెక్టర్ పర్యవేక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు ప్రగతి సాధించాలన్నారు. జిల్లాలో 28,975 ఇందిరమ్మ ఇండ్లు చేపట్టడం జరిగిందన్నారు. ఇండ్ల నిర్మాణాలు వేగవంతం చేసేందుకు లబ్ధి దారులకు కావాల్సిన సామగ్రి ఇసుక, కంకర, సిమెంట్ ధరలను లబ్దిదారులకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. నిర్మాణంలో ఉన్న ఇండ్లను త్వరితగతిన పూర్తి చేయిస్తూ వందశాతం ప్రగతి సాధించాలని, ఈనెల 30వతేదీ లోపు పూర్తిచేయాలని, సంబంధిత అధికారులు ఇండ్ల నిర్మాణాలను వేగవంతంగా చేపట్టేందుకు అంకితభావంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.నిరుపేదలకు నీడ కల్పించాలని గొప్ప ఉద్దేశంతో, పారదర్శకతతో ప్రధానమంత్రి ఆవాస్‌యోజన పథకంకింద చేపట్టిన ఇళ్లను పూర్తి చేయించడంలో లబ్ధిదారుల వెంట ఉండి ప్రోత్సహిస్తూ గృహ నిర్మాణాలను వేగవంతం చేయించాలన్నారు.ఇండ్ల నిర్మాణాలలో జాప్యం తగదని సాంకేతిక సమస్యలుంటే తక్షణం పరిష్కరిస్తూ లబ్ధిదారులకు ఖర్చు తగ్గించే విధంగా కృషి చేయాలన్నారు.ఈ గూగుల్ మీట్ లో గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ మాతృనాయక్, మండల ప్రత్యేక అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు, పంచాయతీ సెక్రటరీలు పాల్గొన్నారు.



# భూపాలపల్లి పట్టణాన్ని పరిశుభ్ర పట్టణంగా తీర్చిదిద్దాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో




భూపాలపల్లి పట్టణాన్ని పరిశుభ్ర పట్టణంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.గురువారం మున్సిపల్ కార్యాలయంలో బతుకమ్మ, దసరా పండుగల ఏర్పాట్లు, పారిశుద్ధ్య కార్యక్రమాలు, ఇంటింటి నుండి వ్యర్థాలు సేకరణ, స్వచ్ఛ వాహనాలను జిపిఎస్ ట్రాక్టర్ ద్వారా పర్యవేక్షణ, సిబ్బంది సమయపాలన, ఖాళీ ఇంటి స్థలాలు పరిశుభ్రంగా ఉంచడం, వన మహోత్సవంలో ప్రతి ఇంటికి 6 మొక్కలు పంపిణీ, ప్రధాన రహదారి డివైడర్ లో మొక్కలు సంరక్షణ, వ్యర్థాలు నుండి వర్మీ తయారు, చిన్నారుల పార్కు తదితర అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..క్రమం తప్పక ప్రతి ఇంటి నుండి వ్యర్థాలు సేకరణ జరగాలని వార్డు అధికారులు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. పారిశుద్ధ్య కార్యక్రమాలపై ప్రత్యేక ఫోకస్ చేయాలని సూచించారు. వార్డు అధికారులు నిత్యం వార్డుల్లో పర్యటిస్తూ సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. రీ సైక్లింగ్ వస్తువులు విక్రయాలు, తడి చెత్తను వర్మీ తయారు చేసి మొక్కలకు వినియోగించడం, విక్రయాలు ద్వారా ఆదాయం సమకూరేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. డివైడర్ లో నాటిన మొక్కలు వంగిపోకుండా సపోర్ట్‌గా కర్రలు పెట్టాలని అన్నారు. వన మహోత్సవంలో ప్రతి ఇంటికి 6 మొక్కలు పంపిణీ చేయాలని, పంపిణీ వివరాలు రిజిస్టర్‌లో నమోదులు చేయాలని తెలిపారు. ఖాళీగానున్న ఇంటి స్థలాలు పరిశుభ్రం చేయాల్సిన బాధ్యత స్థల యజమానులదేనని అలాంటి స్థలాల యజమానులకు నోటీసులు జారీ చేయాలని, నిర్దేశించిన సమయంలో పరిశుభ్రం చేయకపోతే మున్సిపాలిటీ నుండి పరిశుభ్రం చేపించి జరిమానా విధించాలని స్పష్టం చేశారు. దుకాణాల ముందు వ్యర్థాలు వేయకుండా చర్యలు తీసుకోవాలని, వ్యర్థాలు వేస్తే జరిమానా విధించాలని తెలిపారు. మాంసాహార దుకాణాల నుండి వ్యర్థాలు ఆరుబయట వేయకుండా అవగాహన కల్పించాలని, రహదారుల వెంబడి, ఆరుబయట వేస్తే జరిమానా విధించాలని ఆదేశించారు. వ్యర్థాలు వేస్తున్న ప్రాంతాలను గుర్తించి వ్యర్థాలు వేయకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగించకుండా అవగహన కొరకు ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని అన్నారు. ఇంటి పన్నులు వసూళ్లు నూరు శాతం జరగాలని తెలిపారు. పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహణలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. మున్సిపల్ పరిధిలో చిన్నారుల కోసం పార్కు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.అనతరం నిర్మాణంలో ఉన్న ఇండోర్ స్టేడియం, ఆడిటోరియం, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. పట్టణ ఆరోగ్య కేంద్రం నిర్మాణం పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని, ప్రహరి నిర్మాణానికి ప్రతిపాదనలు ఇవ్వాలని ఆదేశించారు. బతుకమ్మ, దసరా ఉత్సవాలకు వార్డుల వారీగా సక్రమమైన ఏర్పాట్లు చేయాలని వార్డు అధికారులను ఆదేశించారు. ఈ నెల 21వ తేదీ నుండి ప్రారంభం కానున్న బతుకమ్మ సంబరాల్లో మహిళలు బతుకమ్మలు ఆడే ప్రాంతాలను గుర్తించి పారిశుద్ధ్య కార్యక్రమాలు, విద్యుత్ సౌకార్యం కల్పించాలని సూచించారు. బతుకమ్మ నిమజ్జనం సందర్భంగా ఘాట్ వద్ద ఏర్పాట్లు చేయాలని స్పష్టం చేశారు. 30వ తేదీన జరిగే సద్దుల బతుకమ్మ, 2వ తేదీన జరిగే దసరా వేడుకలకు పెద్ద ఎత్తున ప్రజలు వచ్చే అవకాశం ఉన్నందున పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి ్ర, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, ఏ ఈ మానస, డిపిఓ సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుడు రమేష్ సేవలు మరువ లేనివి

కాటారం, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త



కాటారం మండలంలోని ఎంపీపీఎస్ ప్రతాపగిరి పాఠశాలలో సుదీర్ఘకాలం పనిచేసి పదోన్నతిపై వేరే పాఠశాలకు బదిలీ అయిన ఉపాధ్యాయుడు హట్కర్ రమేష్‌ను గురువారం పాఠశాలలో విద్యార్థులు, గ్రామస్తులు, కార్యదర్శితో సహా సన్మానం చేయడం జరిగిందని తెలిపారు. ఉపాధ్యాయుడు రమేష్ పాఠశాలలో ఒక్కరు పిల్లలున్న, ఇద్దరు పిల్లలు ఉన్న ఓపికతో చదువు చెప్పి పిల్లల యొక్క సంఖ్యను పెంచడం జరిగిందని తెలిపారు. వారు ఎక్కడున్నా మంచి ఆరోగ్యాలతో ఉన్నత స్థితిని చెందాలని గ్రామస్తులు అందరూ కోరినట్లు తెలిపారు. గ్రామ కార్యదర్శి శంకర్, తిరుపతి, రమేష్, చంద్రయ్య, అంగన్వాడి ఉపాధ్యాయులు జ్యోతి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కరుణశ్రీ, మద్రిపల్లి ప్రధానోపాధ్యాయులు శశిరేఖ, దంతలపల్లి ప్రధానోపాధ్యాయులు నరివేద్ది సత్యనారాయణ, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సొంత ఖర్చులతో వీధి దీపాలకు చేయూత

**-మాజీ సర్పంచ్‌కి కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్థులు**

కాటారం, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త

కాటారం మండలంలోని గుమ్మల్లపల్లి గ్రామంలో వీధి దీపాలు లేకపోవడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఇందుకు గాను దసరా పండగ రావడంతో వీధి దీపాలు లేకపోవడంతో జిపి కార్యదర్శి మాజీ సర్పంచ్ (లతా-బక్కిరెడ్డి)ని సంప్రదించగా వారి సొంత ఖర్చులతో బల్బులు స్పాన్సర్ చేయడం జరిగింది. దీంతో మాజీ సర్పంచ్ కంకణాల లతా-బక్కిరెడ్డిలకు గ్రామస్థులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



# సౌకర్యాలు అందించడంలో అధికారులు బాధ్యతగా వ్యవహరించాలి

**-జయశంకర్ భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ**

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



అందరికీ విద్య, సౌకర్యాలు అందించడంలో అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు.గురువారం ఐడిఓసి కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడి కేంద్రాలలో మంచినీరు, విద్యుత్తు, మరుగుదొడ్లు, మరమ్మతులు వంటి మౌలిక సదుపాయాల ఏర్పాటుపై పంచాయతీరాజ్, విద్యా, మహిళా సంక్షేమ, డిఆర్డీఓ, గిరిజన, టిజి డబ్ల్యూఐడిసి ఇంజినీరింగ్ అధికారులతో సమీక్షి ంచారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇంజినీరింగ్ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి అంచనా నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. మౌలిక సదుపాయాల కల్పనకు అవసరమైన ప్రతిపాదనలు సమయానికి సమర్పిస్తే నిధులు మంజూరు సులభమవుతుందని తెలిపారు. అందరికీ విద్య అందాలంటే పాఠశాలల్లో మంచి సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. విద్యార్థులకు అనువైన వాతావరణం కల్పించడంలో అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. శిథిలావస్థలో ఉన్న భవనాలకు ప్రాధాన్యతనిస్తూ మరమ్మతులు చేపట్టాలని, అవసరమైన ప్రతిపాదనలు సమయానికి సమర్పించాలన్నారు. పాఠశాలలు, అంగన్ వాడి కేంద్రాల్లో నూరు శాతం విద్యుత్తు, మంచినీరు, మరుగుదొడ్డి సౌకర్యాలు ఉండాలని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి ్ర, డీఈఓ రాజేందర్, మహిళా సంక్షేమ అధికారి మల్లీశ్వరి, డిఆర్డీఓ బాలకృష్ణ, డిపిఓ శ్రీలత,గిరిజన సంక్షేమ శాఖ ఈఈ రామకృష్ణ, పీఆర్ డిఈలు సాయిలు, రవికుమార్, టిజిడబ్ల్యూ ఐడిఓసి డిఈ జీవన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు మృతి చెందిన రమేష్

### మృతదేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి

ములుగు, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త :



ములుగు మండలంలోని అన్నం పల్లి గ్రామానికి చెందిన వంచనగిరి మోడల్ స్కూల్ లో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న పోరిక రమేష్ బుధవారం హన్మకొండలో ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనంపై నుండి పడి మరణించగా అతని అంత్యక్రియలు నేడు తన స్వగ్రామమైన ములుగు సమీపంలోని అన్నంపల్లిలో జరుగుతున్న విషయాన్ని తెలుసుకొని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి హాజరై వారి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోడల్ స్కూల్ లలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు కారుణ్య నియామకాలు లేనందున చాలామంది మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల కుటుంబాలు అన్యాయానికి గురవుతున్నాయని ఈ విషయాన్ని స్థానిక మంత్రివర్యులు దన సరి అనసూయ సీతక్క సహకారంతో మరియు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు అనుముల రేవంత్ రెడ్డి కి తెలియజేసి అవసరమైతే నిబంధనలు సవరించే విధంగా కృషి చేసి అ వారికి కారుణ్య నియామకాల లో అవకాశం కల్పించే విధంగా కృషి చేస్తానని, అదేవిధంగా మోడల్ స్కూల్ లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు 010 పద్దు కింద వేతనాలు వచ్చే విధంగా, మరియు సి.పి.ఎస్ ను తొలగించి ఓ.పి.ఎస్ పునరుద్ధరించే విధంగా కృషి చేస్తానని వారు తెలియజేశారు. ఈ సందర్భంగా వారితోపాటు ములుగు జిల్లా అధ్యక్షులు శ్రీ వేం యాకూబ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కోకిల శ్రీరంగం, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి నకిరెడ్డి మహేందర్ రెడ్డి, హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పలిత శ్రీహరి, ములుగు మండల అధ్యక్షులు సాని కొమ్ము ముకుంద రెడ్డి, ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి శివప్రసాద్, వెంకటాపూర్ మండల అధ్యక్షులు అడిచెర్ల రాజయ్య, వాజేడు మండల అధ్యక్షులు పోరిక స్వరూప్ సింగ్, భూక్య సోమా నాయక్ మరియు అంగోతు రాజు, పి. ఆర్. టి .యు. సీనియర్ సభ్యులు సీనియర్ ఉపాధ్యాయులు పోరిక మోహన్ లాల్ , బి మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు నరసింహా చారి, రవి, కృష్ణ, అనురాధ, దేవకి ,తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తుమ్మలను కలిసిన పలువురు నాయకులు

దమ్మపేట, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును మండల పరిధిలోని గండుగులపల్లి మంత్రి ఇంటివద్ద ఉభయ జిల్లాలకు చెందిన పలువురు మర్యాదపూర్వకంగా కలుసుకోవడం జరిగింది. సత్తుపల్లి, కొత్తగూడెం పట్టణాలకు చెందిన నాయకులు తుమ్మ లను కలుసుకొని వారి సమస్యలపై వినతిపత్రాలను స్వీకరించి సమస్యలను తెలుసుకున్నారు. అదే విధంగా ములకలపల్లి నాయకులు తాండ్ర ప్రభాకరన, బత్తుల అంజిలు తుమ్మలను మర్యాదపూర్వకంగా కలుసు కోవడం జరిగింది. ఈ క్రమంలో మంత్రి తుమ్మల మాట్లాడుతూ మండలం లో పామాయిల్ సాగు పెంచాలని, ములగ వెదురు పంటల పట్ల రైతులం దరిని చైతన్య పరచాలని అన్నారు. స్థానిక సమస్యలు ఎమ్మెల్యే జారే ఆదినారాయణ దృష్టికి తీసుకు వెళ్లాలన్నారు. అవసరమైతే భవిష్యత్తులో ములకలపల్లిలో పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణానికి అయినా వెనకాడ బోమని ఆయన పేర్కొన్నారు. నియోజకవర్గంలో ములకలపల్లి మండలం ముందుండాలని కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. అనంతరం కార్యకర్తలు అందరితో ఫోటోలు దిగి ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో పలువురు సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, అనుబంధ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ములుగు జిల్లా కలెక్టర్ పై అనుచిత వ్యాఖ్యలు తగదు

### బిఆర్ఎస్ నాయకుడు వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన వాజేడు కాంగ్రెస్ పార్టీ

ప్రభాత వార్త వాజేడు



ములుగు జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ పై బిఆర్ఎస్ పార్టీ నాయకుడు సింజెంట కంపెనీ మొక్కజొన్న ఏజెంట్ అయిన గుడవర్తి నరసింహ మూర్తి అనే వ్యక్తి అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైన పద్ధతి కాదని దీనిని వాజేడు మండల కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్, కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకుడు దంతులూరి విశ్వనాథ ప్రసాదరాజు అన్నారు. మొక్కజొన్న ఏజెంట్ గా ఉండి ఏజెన్సీ ప్రాంత రైతులకు నకిలీ మొక్కజొన్న విత్తనాలు ఇచ్చి తీవ్రంగా నష్టానికి గురి చేసే రైతుల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, రాష్ట్ర మంత్రి సీతక్క, ములుగు జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర్ నిలబడి ఐదు మండలాలలోని 671 మందిరైతులకు సుమారు నాలుగు కోట్ల రూపాయలు నష్టపరిహారం ఇప్పించి న్యాయం చేసినందుకు కక్షగట్టి ములుగు జిల్లా కలెక్టర్ పై బిఆర్ఎస్ నాయకుడు అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైన పద్ధతి కాదని దీనిని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. ఇంత వరకు ఎవరు కూడా రైతుల పక్షాన నిలబడి రైతులకు న్యాయం జరిగేంత వరకు విశ్రమించకుండా పనిచేసిన ప్రభుత్వం గానీ, కలెక్టర్ గానీ, లేరని మొక్కజొన్న కంపెనీల ప్రతినిధులతో మాట్లాడి రైతులకు నష్టపరిహారం ఇప్పించిన ఏకైక ప్రభుత్వం,కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. దీనిలో ములుగు జిల్లా కలెక్టర్ విశ్రమించకుండా నష్ట పరిహారం వచ్చేలాగా కృషి చేసిన విషయం జిల్లా మొత్తం తెలుసనీ, అదే విధంగా ములుగు జిల్లాను అభివృద్ధి దిశగా నడిపిస్తున్న జిల్లా కలెక్టర్ దివాకర పై కక్షగట్టి అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైన పద్ధతి కాదని వారు అన్నారు. బిఆర్ఎస్ పార్టీ సమావేశంలో గుడవర్తి నరసింహామూర్తి మాట్లాడుతూ తనకున్న యావదు ఆస్తి అమ్ముకొనైన బిఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం పనిచేస్తాను బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ములుగు జిల్లా కలెక్టర్ పై కక్ష సాధింపు చర్యలు చేపట్టాలని ఆయన పేరును రెడ్ డైరీలో రాసుకోవాలని వ్యాఖ్యానించడం సరైన పద్ధతి కాదని తీవ్రంగా ఖండించారు. ఇప్పటికైనా నరసింహ మూర్తి బేషరతుగా కలెక్టర్ కి క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు.ఇకనైనా మొక్కజొన్న కంపెనీ ప్రతినిధులు ఇలాంటి ఏజెంట్లను పెట్టుకుని రైతులను మోసం చేయాలని చూస్తే సహించేది లేదని ఎంతటి పోరాటానికైనా సిద్ధంగా ఉన్నామన్నారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించి మొక్కజొన్న వ్యవసాయం కొనసాగించాలి తప్ప నకిలీ విత్తనాలు సరఫరా చేసి ఏజెంట్లకు వత్తాసు పలికితే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు దాట్ల సీతారామరాజు, సొసైటీ ఉపాధ్యక్షులు వత్సవాయి జగన్నాథరాజు, నాగారం మాజీ సర్పంచ్ తల్లడి ఆదినారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు అనుముల సంజీవ, చెన్నం ఎల్లయ్య,చెన్నం రామ్మూర్తి,కాకి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రూ.70లక్షలతో విద్యుత్ లైన్లు, ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు

### ప్రారంభించిన ఏడిఇ వెంకటరత్నం

అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త:

మండల పరిధిలోని వినాయకపురం సబ్ స్టేషన్ పరిధిలో గల గిరిజనులకు సంబంధించిన (ఆర్ఓఎఫ్ఆర్) భూముల్లో గురువారం విద్యుత్‌లైన్లు,ట్రాన్స్ ఫార్మర్లను ఏర్పాటు చేశారు. రూ.70లక్షల వ్యయంతో 39 మంది గిరిజనులకు సంబంధించిన భూముల్లో ఏర్పాటు చేసిన వీటిని అశ్వారావుపేట ఏడిఇ వెంకటరత్నం ప్రారంభించారు. ఇందులో భాగంగా 100కెవిఎ, రెండు 63కెవిఎ ట్రాన్స్ ఫార్మర్లను ప్రారంభించగా వీటి ద్వారా సుమారు 400ల ఎకరాలు సాగు చేయబ డుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఇ సంతోష్, లైన్ ఇన్‌స్పెక్టర్ తాటి ప్రసాద్, కాంట్రాక్టర్లు, రైతులు బాబూరావు, రమేష్ పాల్గొన్నారు.

## జీవో నెంబర్ 64 రద్దు చేయాలి

### జేఏసీ నాయకులు డిమాండ్

దమ్మపేట రూరల్ సెప్టెంబర్ 18 ప్రభాతవార్త :

ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న దినసరి కార్మికులకు పాత పద్ధతి లో వేతనలు చెల్లించాలని జీవో నెంబర్ 64 రద్దు చేయాలని జేఏసీ ఆధ్వర్యంలో డిమాండ్ చేశారు. గురువారం జేఏసీ ఆధ్వర్యంలో మల్లారం



సెంటర్ నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించి వినతి పత్రాన్ని తాసిల్దార్ కార్యాలయంలో అందించారు. సందర్భంగా జేఏసీ నాయకులు నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు, సిపిఎం మండల కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు, ప్రజా పందా నాయకులు రాము మాట్లాడుతూ ఆశ్రమ పాఠశాలలో దినసరి కార్మికుల వేతనాలు తగ్గించడం దుర్మార్గమని, కార్మికుల పొట్ట కొట్టే విధానాలు కాంగ్రెస్ మానుకోవాలని అన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చేముందు ఉద్యోగ భద్రత, వేతనాలు పెంచుతామని వాగ్దానం చేసిన కాంగ్రెస్ పార్టీ నేడు కార్మిక వ్యతిరేక విధానాన్ని అవలంబిస్తుందన్నారు. ఈ విధానాల వల్ల గత పాలకులకు పట్టిన గతే కాంగ్రెస్ పార్టీకి పడుతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు అర్జున్, బత్తుల శ్రీను, మురహరి రఘు, వెంకన్న, సుబ్బారావు, వెంకటేష్, ఆదిలక్ష్మి ్మ, నాగమణి, రామలక్ష్మి ్మ, వెంకటమ్మ, భాస్కర్, భద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కొరతను నివారించాలి

### పంటల ధ్వంసం చేయడాన్ని ఫారెస్ట్ అధికారులు ఆపాలి

దమ్మపేట రూరల్ సెప్టెంబర్ 18 ప్రభాత వార్త :

తెలంగాణ రాష్ట్రంలో యూరియా కొరత నివారించాలని, పోడు భూముల్లో ఫారెస్ట్ అధికారులు పంటల ధ్వంసం చేయటం ఆపాలని అ ఖిలభారత ఐక్య రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అమర్లపూడి రాము డిమాండ్ చేశారు. గురువారం అఖిల భారత ఐక్య సంఘం ఏయూకేఎస్ దమ్మపేట మండల కమిటీ ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా అమర్లపూడి రాము మాట్లాడుతూ రాష్ట్రంలో యూరియా కొరతను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగానికి తీర్చాలని, రైతు పంటలకు స్వామినాథన్ సిఫార్సు ప్రకారం వ్యవసాయ ఉత్పత్తులకు సమగ్ర ఖర్చుల ప్రతిపాదన కనీస మద్దతు ధరను అన్ని పంటలకు నిర్ణయించాలని వాటిని ప్రభుత్వం కొనుగోలు చేయాలన్నారు. ఎన్నో సంవత్సరాల నుంచి పోడు భూములు సాగు చేసుకుంటున్న రైతుల పంటలను అటవీ అధికారుల ధ్వంసం చేస్తున్నారని దీని మూలంగా గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వానికి పట్టిన గతే కాంగ్రెస్ ప్రభుత్వ పడుతుందని హెచ్చరించారు. పత్తిపై వేసిన 11 శాతం సుఖాన్ని పునరుద్ధరించాలని ప్రకృతి వైపరీత్యాలు, అతివృష్టి, వరదల వలన పంట నష్టపోయిన రైతులకు రూ : 50 వేలు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలన్నారు. కార్యక్రమంలో అఖిల భారత ఐక్య రైతు సంఘం పాల్వంచ డివిజన్ అధ్యక్షుడు పందురి వీరబాబు, డివిజన్ నాయకులు వగ్గెల ప్రసాద్, మండల అధ్యక్షులు కుంజ కాంతారావు, తామ రాముడు, కుంజ పాపారావు, బండి ఆదినారాయణ, చాప ముత్యాలరావు, కేసరి వెంకటేష్, గంగాధర నాగమణి, తెల్లం నగేష్ తదితరులు పాల్గొన్నారు.

